ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-12-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 331, పేజీలు : 12 వెల : 6.50

## హిజాబ్ ఆందోళనకారుల్లో 100మందికి మరణశిక్ష
9లో

## ఆంగ్‌శాన్‌సూకీకి మరో ఏడేళ్లు జైలు

## ప్రధాని మోడీకి మాతృ వియోగం

### నూరేళ్ల జీవితాన్ని ముగించిన హీరాబెన్

### గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో స్వయంగా అంత్యక్రియలు జరిపిన ప్రధాని





శుక్రవారం గాంధీనగర్‌లో తల్లి పాడె మోస్తున్న ప్రధాని మోడీ

**అహ్మదాబాద్, డిసెంబరు 30:** ప్రధాని నరేంద్రమోడీ మాతృమూర్తి హీరాబెన్ శుక్రవారం పరమపదించారు. వందోఏట ప్రవేశించిన మాతృమూర్తి అంటే ప్రధాని నరేంద్రమోడీకి ఎంతో ప్రేమ, గౌరవం. గుజరాత్‌పర్యటన ప్రతిసారి ఆయన తన తల్లిని కలిసి ఆశీస్సులు పొందడం క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. గురువారం ఆమె ఆరోగ్యం కుదుటపడుతోందని వైద్యులుతెలిపినా శుక్రవారం తెల్లవారు ఝూమున 3.30 గంటలకు ఆమె కన్నుమూసినట్లు యుఎన్ మెహతా హార్ట్ ఆసుపత్రి ప్రకటించింది. రెండురోజులక్రితం ఆమె అనారోగ్యానికి గురికావడంతో అహ్మదాబాద్ లోని యుఎన్ మెహతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ అండ్ రీసెర్చి సైఎంటర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్సపొందుతూ ఉన్న హీరాబెన్ ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఇటీవలే ఆమె వందవ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. మాతృమూర్తి మరణంతోప్రధానిమోడీ ఢిల్లీనుంచి అహ్మదాబాద్ బయలుదేరారు. తాను పాల్గొనాల్సిన కార్యక్రమాలన్నింటినీ ఆయన రద్దుచేసుకున్నారు. రెండురోజులక్రితమే తన తల్లిని ఆసుపత్రిలో కలిసి చికిత్స వివరాలను డాక్టర్లనుంచి కూడా ప్రధానిమోడీ వాకబుచేసారు. వైద్యులు ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలపడంతో ఆయన తిరిగి ఢిల్లీకి వెళ్లారు. హీరాబాగా ≫2

## వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ
9లో

## పెండింగ్ కేసులకు సత్వర పరిష్కారం

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్

### ఎపి జ్యుడీషియల్ అకాడెమీని ప్రారంభించిన సిజెఐ

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయవ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం వాడకం పెరిగిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడెమీని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రారంభించారు. సంబంధిత పైలాన్‌ను ఆవిష్కరించారు. హైకోర్టు రికార్డుల డిజిటలైజేషన్ ప్రాజెక్ట్‌తోపాటు అన్‌లైన్ సర్టిఫైడ్ కాపీల జారీకి సంబంధించిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్‌ను కుడా సీజెఐ ప్రారంభించారు. అనంతరం నాగార్జున విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ హైకోర్టు మొదటి వార్షిక నివేదికను ఆయన విడుదల చేసారు. మంగళగిరి మండలం ఖాజాలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. అనంతరం సీజెఐ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థను పరిరక్షించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలన్నారు. కేసుల సత్వరపరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగపడు ≫2



శుక్రవారం విజయవాడలో ఏపి జ్యుడీషియల్ అకాడెమిని ప్రారంభించిన సిజెఐ జస్టిస్ చంద్రచూడ్. చిత్రంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, పలువురు న్యాయమూర్తులు

# నర్సీపట్నానికి కొత్తరూపు

### రూ.986 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన సిఎం జగన్

### బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన సిఎం

**నర్సీపట్నం (మాకవరపాలెం) డిసెంబరు 30 ప్రభాతవార్త:** నర్సీపట్నం నియోజకవర్గం రూపురేకలు మార్చేందుకు రూ. 986 కోట్లతో వివిధ పను లకు శంకుస్థాపన చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్, జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం అనకాపల్లి జిల్లా నర్సీ పట్నంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా మాకవరపాలెం మండలం బీమ బోయినపాలెంలో రూ.500కోట్ల వ్యయంతో మంజూరై ప్రభుత్వం మెడికల్ కళాశాలకు, ఏలేరు-తాండవ కెనల్ లింక్ లైనింగ్ నిర్మాణానికి రూ,470 కోట్లు పనులకు సి.ఎం శంశుస్థాపన చేశారు. అదేవిధంగా నర్సీపట్నంలో ప్రధాన రహదారి విస్తరణ అధునీకరణకు రూ.16 కోట్లుకు ఈ క్రమంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అధ్యక్షత జరిగిన బహిరంగ సభలో ముందుకు అనకాపల్లి కలెక్టర్ రవి పటాన్‌శెట్టి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రసంగం అనంతరం బహి రంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగం ప్రారంభించగానే సభలో హర్షద్వానాలు మారుమోగాయి. కిక్కిరిసిన సభలో ముఖ్యమంత్రి దారాళంగా తన ప్రసం గాన్ని సుమారు 45 నిమిషాలు కొనసాగించారు. ప్రధానంగా నర్సీపట్నం నియోజవర్గానికి మెడికల్ కళాశాల ఏర్పాటుతో 150మంది మెడికల్ సీట్లు వస్తాయన్నారు. దీంతో పాటు నర్సింగ్ కళాశాల రావడం ఈ ప్రాంత వాసులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గత పాలకుల అలసత్వంతో వెనుకబడిన ప్రాంతంగా ఏజన్సీ ముఖద్వారమైన నర్సీపట్నం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత రైతులు కష్టాలు తీర్చేందుకు ఏలేరు-తాండవ కాలువ లింక్ లైనింగ్ ఏర్పాటుచేటు అదనంగా మరో 5600 ఎకరాలు భూములకు సాగునీరు అందుతుందన్నారు. మన ప్రభుత్వ రైతుల కళ్ళలో అనందం పెరిగి చిరునవ్వులు కురుస్తాయన్నారు. ఇచ్చిన మాట నిలుబెట్టుకుంటున్నానని మన కార్యకర్తలు కాలర్ ఎగురేసుకోవచ్చు నన్నారు. వచ్చే జనవరి నుంచి తాత అవ్వలకు నెలకు రూ. 2750 పింఛను అందజేస్తుంటే ప్రతి పక్షవాళ్లకు మింగుడు పడలేదని ఎద్దేవా చేశారు. 2018 వరకూ 39లక్షల మంది పింఛన్లు ఇచ్చేవారని ప్రస్తుత ప్రభుత్వంలో 62 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారని నాడు నెలకు రూ,4వందలకోట్లు పింఛన్లకు ఇస్తే నేడు రూ.17వందల కోట్లు తీసుకుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సీపట్నం ఏరియాలో ప్రభుత్వభూములు ఉన్నాయని నిరుద్యోగ యువతకు ఉపాధికల్పనకు అవసరమైన పరిశ్రమ మంజూరు చేయాలని మాకవరపాలెం అన్‌రాక్ ≫2



శుక్రవారం బీమబోయినపాలెంలో వివిధ పనులకు శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన రెడ్డి. చిత్రంలో మంత్రులు, తదితరులు

# పిల్లల ఆరోగ్యమే కీలకం



### వారిలో శారీరక వైకల్యం గుర్తించిన వెంటనే చికిత్స

### మూగవంటి లోపాలకు కంటి వెలుగు తరహాలో సర్జరీలు: సిఎం జగన్

**విజయవాడ.డిసెంబరు30పభాతవార్తప్రతినిధి:** బాలల ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వ అమలు చేస్తున్న కార్యక్రమాలకు తోడుగా ప్రజలు భాగస్వామ్యం వహించాలని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. చిరు ప్రాయంలో పిల్లల్లో ఆరోగ్య సమస్యలను గుర్తిస్తే. వారి మంచి భవిష్యత్తును ఇవ్వొచ్చునన్నారు. పిల్లల మానసిక ఆరోగ్య స్దితి పాటుగా. వారిలో వినికిడి శక్తి ఏలా ఉండి. వయస్సు తగిన రీతిలో మాటలు వస్తున్నాయో లేదో గమనించాలన్నారు. అదే విధంగా కంటి చూపు, ఇతరంశాలు. వారికి ముందుగానే 10 ప్రాణాంతక వ్యాధులను తట్టుకునే వ్యాక్సిన్ అందించాలన్నారు. ప్రజలకు విద్యా,వైద్య అందిస్తే వారి ప్రాథమిక అవసరాల్లో ఎదురవుతున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి జగన్ తరచు అభిప్రాయపడుతుంటారు. అందులో భాగంగానే రాష్ట్రంలోను ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తి స్దాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. అయితే వైద్య ఇంటికి సమీపంలోనే ఉంటే ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సమస్యల విషయంలో ఇబ్బందులు ఉండవనే దిశలో గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు అత్యంత అందుబాటులో ఉండే విధంగా ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో అందుబాటులో ఉండే విధంగా గ్రామీణ, అర్బన్ క్లినిక్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఈ సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఆ లక్ష్యాలను సార్దకం చేయాలంటే సమిష్టి కృషి అవసరమన్నారు. ఆరోగ్యానికి, వైద్యానికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.. పేదల సంక్షేమం, వారికి ఆరోగ్య భద్రత కల్పించే విషయంలో ప్రభుత్వం ఎంత మాత్రం రాజీపడబోదని స్పష్టం చేసారు. గ్రామీణ, పట్టణ, నగర శివారు ప్రాంతాల్లో వైద్యఆరోగ్య పరిస్ధితులను మెరుగుపర్చే దిశలోను ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టింది. ఇందుకు అనుగుణంగాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికార యంత్రాంగాన్ని కార్యనిర్దేశం చేసారు. వైద్యసేవా రంగంలో చెల్డ్‌హెల్త్ కేర్ కీలకం కావాలని సీఎం జగన్మోనరెడ్డి నిర్దేశించారు. పిల్లల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత కీలకం, చిన్నారులు బాగుంటే మంచి సమాజం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారురాష్ట్రాన్ని చెవిటి, మూగ, ఇతర వైకల్య రహిత ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించేందుకు ప్రభుత్వం కార్యచరణను వేగవంతం చేసింది. చెవిటి, మూగ. నేత్ర, రక్తహీనత ఇతర శారీరక వైకల్యాలు ఉండే చినా న్రులకు వైద్యుల సూచనలను అనుసరించి ఖర్చుకు వెనుకంజవేయకుండా శస్త్రచికిత్సలు చేస్తోంది. ఆరోగ్య వంతమైన రీతిలో బాలలు ఉండేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ దిశలో ఆయా అవసరతలగల పిల్లలను గుర్తించి శస్త్ర చికిత్సలు చేయిస్తోంది. కీలకంగా చెవిటి, మూగ పిల్లలు, నేత్ర సమస్యలు, రక్తహీనత, ఇతర సమస్యలు కారణంగా శారీరక ఎదుగుదల లేని పిల్లలకు అండా నిలుస్తోంది. ఆ దిశలో ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. డెఫ్‌ఫ్రీ ఆంధ్రప్రదేశ్‌ప్రాజెక్టు ద్వారా చర్యలు చెవుడు సమస్యలున్న పిల్లలకు కంటివెలుగు మాదిరిగా కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయాలని అధికారులకు సీఎం కీలకాదేశాలు జారీ చేసారు. చెవుడుతో సహా ఇతర సమస్యలున్న వారికి అవసరమైన వైద్యచర్యలు అందాలని సూచించారు. వినికిడిలోపాలను ముందుగా గుర్తించి వారికి వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయాలన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వినికిడి, మూగ సమస్యలున్న పలువురు చిన్నారులున్నారు, ఆర్థిక కారణాలు ఇతర సమస్యల కారణంగా వారికి శస్త్ర చికిత్సలు చేయించలేని స్దితిలో తల్లిదండ్రులున్నారన్నారు. శైశవదశలోనే పిల్లల్లో లోపాలను గుర్తించాల్సిన అవసరం ఉందనే సీఎం జగన్ అధికారులకు తెలిపారు. కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్‌ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ≫2



శుక్రవారం కావలిలో జరిగిన బిసి సదస్సులో మాట్లాడుతున్న చంద్రబాబు

## టిడిపి అధికారంలోకి రాగానే బిసిల అభివృద్ధిపై తొలిసంతకం

### మాజీ సిఎం చంద్రబాబు

**కావలి(నెల్లూరు), డిసెంబరు 30 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడుతుందని, బిసిల అభివృద్ధిపై తొలి సంతకం చేస్తానని హర్షధ్వానాల మధ్య తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో శుక్రవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుల ఆధ్వర్యంలో బిసిల సదస్సు జరిగింది. ఈ సదస్సులో 14 కులాలకు చెందిన నేతలు మాట్లాడారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడారు. 140 బడుగు, బలహీన వర్గాల కులాలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా వున్నాయన్నారు. రానున్న మన పాలనలో బడుగు, బలహీన వర్గాల్ని ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందేలా పాటుపడతానన్నారు. తెలుగుదేశం పార్టీ రాక ముందు భూస్వాముల పెత్తందార్ల ఆధీనంలో బిసిలందరూ వున్నారన్నారు. సాధికారత లేక వున్న పరిస్థితులలో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ప్రారంభించి వెనుబడిన తరగతుల ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేశారన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి పాలనలో బిసిలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 24 శాతం రిజర్వేషన్ కల్పించి లక్షలాది మందిని నాయకులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఎంతోమందిని మంత్రులు, ఎమ్మెల్యేలనుచేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. బిసిలకు ఉన్నతపదవులు కట్టబెట్టి గౌరవించిన ఏకైకపార్టీ తెలుగుదేశమన్నారు. ఎంతో ≫11

## రేపు అర్ధరాత్రి దాటాక తెరచుకోనున్న వైకుంఠ ద్వారాలు!

### జనవరి 2 తెల్లవారుజామున 2గం. నుంచే తిరుమలేశుని దర్శనభాగ్యం



**తిరుమల,డిసెంబర్ 30 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలోని వైకుంఠద్వారాలు 2023 జనవరి 1ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత తెరచుకోనున్నాయి. పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియల సందర్భంగా ఈ ద్వారాలను ఆగమోక్తంగా తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించడం పరిపాటి. ఇందులో భాగంగానే రానున్న జనవరి 2,3తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలు రావడం, ఆ తరువాత ఎనిమిదిరోజులు ఈ ద్వారాలను తెరచి ఉంచి భక్తులకు మోక్షం కల్పిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరి 2వతేదీ వేకువజామున వైఖానస ఆగమోక్తంగా మూలమూర్తికి విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు, పరిచారకులు, అధికారులు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరుస్తారు. అనంతరం తెల్లవారుజామున 2గంటల నుంచి తిరుమలకు చేరుకునే ప్రముఖులతోబాటు సామాన్యభక్తులకు దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేపట్టారు. తిరుమలలో స్వామివారి ఆలయంలో ముందుగా నిర్ణయించిన ప్రకారం హారతి లేని మహాలఘుదర్శనం కల్పించనున్నారు. నూతన సంవత్సరం ఆరంభమైన కొన్ని ≫2

## 'ఇదేం ఖర్మ'కు వెళ్తున్న 'దేశం' శ్రేణులపై వైఎస్సార్సీ దాడి

### 'దేశం' నాయకుల కార్లు ధ్వంసం

### ఇరు పార్టీల కార్యకర్తలకు గాయాలు

### నంజంపేటలో ఉద్రిక్తత

**చిత్తూరు, డిసెంబరు 30 ప్రభాతవార్త:** పుంగనూరు నియోజక వర్గం సోమల మండలం నంజంపేటలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమం నిర్వహించడానికి శుక్రవారం వెళ్ళిన పుంగనూరు నియో జకవర్గ దేశం' ఇన్‌ఛార్జీ చల్లా బాబు, దేశం నాయకులు, కార్యకర్తలపై అధికార వైకాపా నాయకులు, కార్యకర్తలు దాడికి దిగారు. ఈ దాడిలో తెలుగుదేశంపార్టీకి చెందిన వాహనాలు ధ్వంసం కాగా ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. సోమల, సదుం ఎస్ఐలు లక్ష్మీ కాంత్, మారుతిలు సిబ్బందితో సంఘటనా స్థలం చేరుకొన్న ఇరువర్గాలను చెల్లాచెదురు చేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. వివరాలిలా వున్నాయి. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ చల్లా బాబు శుక్రవారం నాయకులు, కార్యకర్తలతో పుంగనూరునుండి సోమల మండలం నంజంపేట గ్రామంలో ఇదేం ఖర్మ బాబు కార్యక్రమం నిర్వహించడానికి భారీ కార్లతో తరలి వెళ్ళారు. నంజంపేటకు ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొనడానికి పుంగనూరునుండి దేశం నాయకులు, కార్యకర్తలు వస్తున్నారని తెలిసి మండల స్థానిక వైకాపా నాయకులు నంజంపేట గ్రామ పొలిమేర్లలోనే దేశం నాయకుల కార్లను అడ్డగించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు గత ప్రభుత్వంలో ఇచ్చిన వాగ్దానాలు ఏవి అమలు చేయకుండా ఈ ప్రభుత్వంలో ఇదేం ఖర్మ బాబు కార్యక్రమం నిర్వహించడానికి మీకు అర్హత లేదని ఇక్కడి నుండి వెనక్కి వెళ్ళాలని గ్రామ పొలిమేర్లలోనే అడ్డుకొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటిసీ అమాస మోహన్, ఎంపిపి ఈశ్వరయ్య, సోమల మార్కెట్ కమిటీ ఛైర్మన్ అరుణ నాగేశ్వర్, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, జయరామ్, ఎంపిటిసీలు మహ్మద్ జిన్నా, నాగభూషణంరెడ్డిల అధ్వర్యంలో వైకాపా నాయకులు తెలుగుదేశం నాయకుల వాహనాలు గ్రామంలోకి వెళ్ళకుండా అడ్డుకొన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో రైతురుణ మాఫీ చేస్తామని చెప్పి రైతులను నట్టేట ముంచారని, అలాగే మహిళల డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని ఈ పరిస్థితుల్లో ఇప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చుతోందని దేశం నాయకులతో వైకాపానాయకులు వాగ్వివాదంకు దిగారు. తమ గ్రామంలో ఇదేం ఖర్మ బాబు కార్యక్రమం నిర్వహించడానికి వీలులేదని దేశం నాయకులను వైకాపా నాయకులు, కార్యకర్తలు అడ్డుకొని నిలదీశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఓ అర్ధగంటపాటు వాగ్వివాదం జరిగింది. ≫2

## ఏప్రిల్ 3 నుంచి టెన్త్ పరీక్షలు

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పదోతరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏడాది ఏప్రిల్3 నుంచి 18 వరకు పరీక్షలు జరగున్నాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ విద్యాశాఖ ప్రకటించి. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఏప్రిల్3వ తేదిన ఫస్ట్ ల్యాంగ్వేజ్‌గా తెలుగు ఏప్రిల్ 3న ,సెకండ్ లాంగ్వేజ్‌గా హింది ఏప్రిల్ 6న థాడ్ ల్యాంగేజీగా ఇంగ్లీషు ఏప్రిల్ 8న మ్యాథ్స్ పరీక్ష ఏప్రిల్10న ఏప్రిల్ 13న సైన్స్, సోషల్ స్టడీస్ ఏప్రిల్ 15న సోషల్ స్టడీస్, కాంపోజిట్ కోర్సు ఏప్రిల్17న. ఒకేషనల్ కోర్సు పరీక్షలు ఏప్రిల్ 18 జరుగుతాయి. ఈ పరీక్షల నిర్వహణ కోసం ఎగ్జామ్ సెంటర్లు ఎంపిక చేసుందుకు కార్యచరణ చేపట్టింది. గతం లో మాదిరిగాకాకుండా ఈ విద్యా సంవత్సరం ఆరు పేపర్లుగానే పరీక్షలు జరుగుతాయి. ఇందుకు సంబంధించి అసైన్డ్ దరఖాస్తుల కొరకు ప్రభుత్వపరీక్షల సంచాలకులకార్యాలయం గతంలో నోటిఫికేషన్ ఇవ్వడం జరి గింది. ఎటువంటి అపరాధరుసుము లేకుండా రూ.125 పరీక్షరుసుముతో 10వతరగతి పబ్లిక్ ≫11


వార్త

మూర్ఖులపట్ల కృతజ్ఞతగా ఉండాలి తప్ప,
వాళ్లతో పోటీ పడకూడదు.
-ఎసెన్‌బర్గ్

– మార్క్‌ట్వైన్


# కుంభకోణాల సుడిలో బ్యాంకులు!

ఒకసారి మోసపోతే దగా చేసినవాడి తప్పు. రెండోసారి కూడా మోసపోతే నీదే తప్పు అంటారు పెద్దలు. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి వందలవేల సార్లు పాలకులు మోసపోతూనే ఉన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా,కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈదోపిడీ యధేచ్ఛగా జరుగుతున్నది. ఎన్ని లక్షల కోట్లరూపాయలు అక్రమార్కులపాలయ్యాయో లెక్కలకు అందకపోవచ్చు. బ్యాంకుల్లో కొందరు ఇంటి దొంగలు, మరికొందరు బడా పారిశ్రా మికవేత్తలు చేస్తున్న మోసాలకు బ్యాంకులు ఆర్థికంగా కృంగిపోతున్నాయి. ఇప్పుడు తాజాగా ఐసిఐసిఐ బ్యాంకు నుంచి ఒక ప్రైవేట్ కంపెనీ మూడువేల రెండువందల కోట్లు రుణాలు ఇవ్వ డంతో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఆ బ్యాంకు మాజీ సిఇఒ చందాకొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్ ఆప్రైవేట్ సంస్థ చైర్మన్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ ఈ నెల 23న అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పలుమార్లు రిమాండ్ విధించిన సిబిఐ కోర్టు తాజాగా విచారణ నిమిత్తం గురువారం కస్టడీకి అనుమతించింది. ఇక ఈ విచారణ ఎన్ని యేళ్లు జరుగుతుందో, అక్రమంగా బ్యాంకు గడపదాటిపోయిన నిధులు తిరిగి ఎప్పటికి వస్తాయోచెప్పలేం. అంతకు ముందు వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ విదేశీ వాణిజ్యం పేరుతో పంజాబ్ నేషనల్ బ్యాంకును పదకొండువేల కోట్లకుపైగా మోసగించాడు. ఇంతపెద్దఎత్తున దగా చేసిన ఆయన, ఆయనతోపాటు ఆయన సన్నిహితులు దేశ సరి హద్దులు దాటిపోయిన తర్వాత పాలకవర్గం కళ్లు తెరి చింది. అంతకుపూర్వం కింగ్‌ఫిషర్ విమానాల యజమాని విజయ్‌మాల్యా తాను బాకిపడిన ఏడువేల కోట్ల రూపా యలు చెల్లించని తప్పనిపరిస్థితులు వచ్చేసరికి దేశసరి హద్దులు దాటి పలాయనమంత్రం పాటించారు. ఆయనను స్వదేశానికి రప్పించి చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు గత ఐదారేళ్లుగా చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటికీ ఫలించ డం లేదు. విజయ్‌మాల్యా బ్యాంకులకు ఎగనామం పెట్టి దశాబ్దం దాటిపోయినా ఆయనకు ఇచ్చిన అప్పు ఇప్పటికీ రాబట్టలేని పరిస్థితి. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 2014 మార్చి నాటికి రెండులక్షల పదహారువేల కోట్లు ఉంటే మొన్న 2019 నాటికి ఆ మొత్తం ఎనిమిది లక్షల కోట్లకుపైగా పెరిగింది. ప్రస్తుతం స్పష్టమైన లెక్కలు లేకపోయినా పన్నెండువేల కోట్లకు మించి ఉండవచ్చునని అంచనా. 2014-19 మధ్య కాలంలో దాదాపుఆరులక్షల అరవైవేల కోట్లమేర రుణా లను బ్యాంకులు రద్దుచేశాయి. ఇక బ్యాంకుల్లో జరుగు తున్న మోసాలు రోజురోజుకూ పెరుగుతుండడంఆందోళన కలిగిస్తున్నది. 2012-13లోబ్యాంకుల్లో నాలుగువేలమూడు వందల మోసాలు చోటుచేసుకుంటే 2018-19 నాటికి ఆరువేల ఎనిమిది వందలకు పెరిగింది. అదే కాలంలో ఈ మోసాలవల్ల బ్యాంకులకు వాటి నష్టాల విలువ పది వేలకోట్ల నుంచి డెబ్బైవేల కోట్లకు పెరిగింది. 2015లో రఘురామ్‌రాజన్ ఆర్‌బిఐ గవర్నర్‌గా ఉన్న సమయంలో పెద్దఎత్తున రుణాలు తీసుకొని ఎగవేసే అవకాశాలున్న అనుమానాస్పద పారిశ్రామికవేత్తల వివరాలను సీల్డ్ కవర్ లో ప్రధానమంత్రి కార్యాలయానికి అందచేశారు. కానీ అప్పటి ప్రభుత్వం వివరాలు వెల్లడించడానికి ఇష్టపడక పోయినా 2018ఆగస్టులో వివరాలన్నీ బయటకు వచ్చా యి. దాని ఆధారంగా సమాచార హక్కు చట్టం కింద కేసు దాఖలైంది. దీంతో ఆర్‌బిఐ నుంచి లేఖ రావడం వాస్తవమేనని అంగీకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పుకు తలొగ్గి యాభైవేల కోట్లరూపాయల బకాయిలను ఎగ్గొట్టిన ముప్పై మంది పారిశ్రామికసంస్థల వివరాలను కేంద్రం వెల్లడించిం ది. అయినా ఇప్పటికీ బ్యాంకుల్లో అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. 2019-20 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో జరిగిన నాలుగువేల నాలుగువందలమోసాల్లో లక్షా నలభైఎనిమిదివేల కోట్ల రూపాయలు అక్రమార్కుల పాలయ్యాయి. ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ముప్పైనాలుగు వేలకోట్లకు మూడువేలకుపైగా మోసాలుజరిగాయి. అయితే బ్యాంకుల్లో జరుగుతున్న మోసాలు వెంటనే వెలుగుచూడ కపోవడం దాదాపు రెండేళ్లతర్వాత బయట పడడంతో దగాచేసి సొమ్మును ఖాజేసిన వారుపదిలంగా భద్రపర్చు కునేందుకు సమయం దొరుకుతున్నది. బడా మోసగాళ్లు సరిహద్దులు దాటించి విదేశాల్లో దాచుకోవడంతోపాటు కేసులను బలహీనపరిచేందుకు కూడా ఉపయోగించుకుం టున్నారు. 2018 ప్రాంతంలో కేవలంరెండేళ్ల వ్యవధిలో ప్రభుత్వరంగ బ్యాంకులకు చెందిన ఐదువేల మందిపైగా ఉద్యోగులు రకరకాల మోసాలకు పాల్పడినట్లు ఆర్‌బిఐ అధికారికంగానే ధృవీకరించింది. సాధారణంగా వ్యాపారులు మూడునెలలు వాయిదాలు కట్టకపోతేఎన్‌పిఎ ప్రకటించి సెక్యూరిటైజేషన్ నోటీసుఇచ్చి ఆస్తులు స్వాధీనం చేసుకొని పత్రికాప్రకటనలు ఇచ్చికోర్టులో కేసులువేసి రకరకాలఇబ్బం దులకు గురిచేసే బ్యాంకు ఉన్నతాధికారులు ఇలా వేలాది కోట్లు ఎగవేస్తున్న బడామోసగాళ్ల విషయంలో ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతుంటారో ప్రత్యేకంగాచెప్పక్కర్లేదు. వెలుగుచూస్తున్న అక్రమాలు చెప్పకనేచెప్తాయి. దేశం ప్రస్తు తం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి కారణం రైతు రుణాలుకాదు. లక్షలాది చిన్నచిన్న పారిశ్రామికవేత్తలు తీసు కున్న అప్పులుకావు. కేవలం గుప్పెడుమంది బడా పారి శ్రామికవేత్తల వల్లనే ఈపరిస్థితి దాపురిస్తున్నది. ఆ కొద్ది మందిబ్యాంకులను పీల్చిపిప్పిచేసి వదిలిపెట్టడం వల్ల కలు గుతున్న అనర్థమిది. ఇప్పటికైనాపాలకులు ఈవిషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ఇన్నిఅనర్థాలకు కారకులైనవారిపై పటిష్టమైన చర్యలుతీసుకొని భవిష్యత్తులో మళ్లీమళ్లీ పున రావృతం కాకుండాచూడాల్సిన బాధ్యతపాలకులపై ఉంది.



మనిషి తన మాటల్ని దాచగలడే కాని, ముఖాన్ని అదుపులో ఉంచుకోలేడు. కనుక అతని మనోభావాలు పూర్తిగా తెలుసు కోవడానికి అతని ముఖంలోకి సూటిగా చూస్తూ మాట్లాడు.

చెస్టర్ ఫీల్డ్



తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.

ఏంగెల్స్

# అంతర్థానమవుతున్న వన్యప్రాణులు!

***స్వాతంత్య్రం వచ్చేసరికి నలభైవేలకుపైగా పులుల సంఖ్య ఉండగా 1972 నాటికి అవి మూడువేలకు తగ్గిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే పులుల జాతి ఆనవాళ్లు లేకుండా అంత రించిపోతుందని ఆందోళన చెందిన ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేకపథకాలు చేపట్టారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో టైగర్ ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలంవద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. ప్రభుత్వ నిధులతోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న విరాళాలు, దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్టులపై కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఇంతపెద్దఎత్తున వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడం లేదు.***

దామెర్ల సాయిబాబ

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, అన్నింటికంటే మించి రాజకీయ జోక్యంతో నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను, వన్యప్రాణులను స్మగ్లర్లకు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండడం కూడా కారణమవుతున్నది. దీంతో అధికారులోదిక్కు, అడవులోదిక్కు కావడంతో, కాకులు దూరని కీకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. యేడాదికేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతుండడం, వన్యప్రాణులకే కాదు పర్యావరణానికి కూడా తీవ్ర ముప్పువాటిల్లుతుందని పర్యావరణప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా బతుకుతున్న పెద్దపులులు, చిరుత పులులు, దుప్పులు, జింకలు, కణిజులు, అడవిపందులు ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నా యి. అడవులు మైదానాలుగా మారడంతో ఆహారందొరకక పులులు, ఎలుగుబంట్లు లాంటి వన్యప్రాణులు జనవాసాలపైపడి దాడి చేస్తున్నాయి. ఇటీవలకాలంలో ఇలా వన్యప్రాణుల దాడులు పెరిగి పోయాయి. మొన్న తిరుపతిలోని ఒక యూనివర్సిటీలోకి ఒక చిరుతపులి ప్రవేశించింది. ఒక పెంపుడు కుక్కను చంపినట్లు వార్తలు అందాయి. దీంతో ఆ విద్యాలయంలో చదివే విద్యార్థులు భయాందోళనకు గురై తమకు రక్షణ కల్పించాలని ధర్నాలకు దిగారు. ఎట్టకేలకు అటవీశాఖ అధికారుల బోనులో ఆచిరుత చిక్కుకోవడంతో అంతా ఊపిరిపీల్చుకొన్నారు. ఇక అంతకుముందు రోజు హైదరాబాద్‌లో ఒక లేబరేటరీలోకి చిరుతపులి ప్రవేశించి గందరగోళం చేసింది. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో దానిని మత్తు తూటాలతో బంధించారు. అక్కడే కాదు ఆదిలాబాద్ జిల్లాలోనూ, ఇటు శ్రీశైలం అడవుల్లోనూ పులులు జనవాసాల్లోకి ప్రవేశిస్తున్నాయి. మరోకపక్క వేటగాళ్ల ఉధృతికూడా పెరిగిపోయింది. అధికారుల రాకపోకలపై ముందు గానే నిఘాపెట్టిన స్మగ్లర్లు ఒకవ్యూహం ప్రకారం వేటకు దిగుతు న్నారు. పట్టుబడినా రాజకీయఅండ, చట్టాల్లో ఉన్న లొసుగులతో తప్పించుకోగలమనే ధీమాతోనే వారు అడవుల్లోకి ప్రవేశిస్తున్నారు. ఇటీవలకాలంలో ఉచ్చులద్వారానో, విద్యుత్ షాక్‌తోనో లేక మేకలో, గొర్రెల్లాంటి జంతువులను ఎరగావేసి వాటికి ప్లాస్టిక్ సంచుల్లో నింపిన క్రిమిసంహారక మందులను కట్టి మట్టుబెడు తున్నారు. అంతర్జాతీయంగా పులుల శరీరభాగాలకు గిరాకీ పెరగడంతో దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే పులులు ఎక్కువగా ఉండే దక్షిణాదిరాష్ట్రాల్లో వీటి వధ ఎక్కువగా పెరిగిపోతున్నది. చర్మం, గోళ్లు, రక్తం, కనుగుడ్లు, ఎముకలు, తదితర 15 శరీర భాగాలకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. పులిచర్మం, గోళ్లు ఎక్కువగా నేపాల్, బర్మా మీదుగా చైనాకు తరలిస్తున్నట్లు చెప్తు న్నారు. అంతర్జాతీయ మార్కెట్లో పెద్దపులిచర్మానికి యాభై లక్షలకు పైగా ధర పలుకుతున్నట్లు సమాచారం. చిరుతపులి చర్మానికి పది, పదిహేను లక్షల వరకు ఉన్నట్లు తెలుస్తున్నది. పులి ఎముకలను కూడా కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. చైనాలో ఔషధాల తయారీలో వీటిని ఉపయోగిస్తున్నట్లు సమాచారం. అలాగే ఎలుగుబంటి గోర్లకుకూడా విదేశాల్లో మార్కెట్ ఉండడంతో వీటిని కొందరు స్మగ్లర్లులక్ష్యంగా చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ముఠాలతోపాటు అటవీ ప్రాంతంలో ఉండేవారితో కలిసి ఈ జంతువులను వేటాడుతున్నారు. దేశవ్యాప్తంగా 2012-19 మధ్య ఎనిమిదేళ్లలో 750 పులులు మృతిచెందినట్లు జాతీయ సంరక్షణా సంస్థ ఎన్‌టిసిఎ గతంలో వెల్లడించింది. ప్రకృతి విపత్తులకారణంగా 369, అక్రమ వేటకు 168, అసహజ కారణాలతో 42 బలైనట్లు ఆ సంస్థ పేర్కొంది. అదేకాలంలో మధ్యప్రదేశ్‌లోనే అత్యధికంగా 173పులులు మృతి చెందగా మహారాష్ట్రలో 127, కర్ణాటకలో 111, ఆంధ్రప్రదేశ్‌లో ఏడు, తెలంగాణలో ఐదు వ్యాఘ్రాలుచనిపోయినట్లు ఎన్‌టిసిఎ తెలిపింది. తెలుగురాష్ట్రాల్లోనే కాకుండా మహారాష్ట్రలోని అభయారణ్యంలో కూడా పులుల వధ జరుగుతున్నట్లు సమాచా రం. మరోకపక్క పులులు తమ సహజపరిధులు దాటి జనవా సాల్లోకి ప్రవేశించి దాడులుచేస్తుండడం కూడా వధకు కారణమవు తున్నాయి. అడవులు తగ్గిపోవడం, అందులో నివసిస్తున్న జింకలు,

## ఒక్క మాట

కుందేళ్లు తదితర పులులకు ఆహారానికి అవసరమయ్యే జంతువుల సంఖ్య కూడా క్షీణించడంతో ఆహారంకోసం పులులు జనారణ్యం లోకి ప్రవేశిస్తున్నాయనేది అటవీశాఖ అధికారుల అభిప్రాయం. అడవులవిస్తీర్ణం తగ్గేకొద్దీ వన్యప్రాణులు మైదానాలవైపు అడుగులు వేయాల్సిన తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఫలితంగా వన్యప్రాణుల సంఖ్యమరింత తగ్గిపోతున్నది. ఒక్క తెలుగు రాష్ట్రా ల్లోనే కాదు దేశవ్యాప్తంగా అదేపరిస్థితి. కవ్వాల్ అభయారణ్యంలో గతంలో పాతిక, ముప్పై వరకు పెద్దపులులు ఉండేవి. ఇప్పుడు నాలుగోవంతు కూడా లేవని చెబుతున్నారు. గతంలో ఆసిఫాబాద్ జిల్లా కెరిమిలి ప్రాంతంలో ఒక పెద్దపులిని చంపి హైదరాబాద్‌కు తీసుకువచ్చి ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. మహారాష్ట్రలోని తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఈ పులిని చంపినట్లు వారు దర్యాప్తులో వెల్లడించారు. అలాగే నాలుగేళ్ల క్రితం వేటగాళ్లు పెట్టిన విద్యుత్ తీగలకు నీటికోసం వచ్చిన పెద్దపులిషాక్‌కు గురై ప్రాణాలు విడిచింది. ఇలా ఎన్నో చిరుతపులులు, పెద్దపులులు వేటగాళ్ల బారినపడుతున్నాయి. అందులో కొన్ని మాత్రమే అధికారుల దృష్టికి వస్తున్నాయి. ఎన్ని చట్టాలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా వేటను నిరోధించలేకపోతున్నారు. వేటకు ఒక సుదీర్ఘ చరిత్రఉంది. ఒకనాడు ఆహారం కోసం, ఆ తర్వాత సరదాగా ప్రారంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా మారిపోయింది. ఆదిమానవుడు జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతుంది. కేవలం ఆకలి తీర్చుకోవడానికి ఆనాటి ఆది మానవులు వేటాడేవారని చరిత్రఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుల కాలంలో వేటను సరదాగానో, తమ ప్రతిష్టకోసం కొనసాగించారు. పులులను వేటాడి చంపితే ఎంతో గౌరవ ప్రతిష్టలు లభించినట్లు భావించేవారు. విల్లంబులు, నాటుపద్ధతుల్లో పులిని వేటాడటం అంత సులభమైన విషయం కూడా కాదు. అందులో ఎంతో రిస్క్ ఉంది. అడవుల్లో మంచినీటి స్థావరాల వద్ద రోజుల తరబడిమాటు వేసి ఒక వ్యూహం ప్రకారం మట్టుపెట్టేవారు. ఇందులో ఏమాత్రం పొరపాటు జరిగినా ప్రాణాలు పోతాయి. ఇలా వేటలో ప్రాణాలు పోగొట్టుకున్నవారు ఎందరో ఉన్నారు. 1526 నుండి 1857 వరకు భారతదేశంలో వేట యధేచ్ఛగా జరిగినట్లు ఆధారాలు ఉన్నాయి. ఆ తర్వాత మనదేశానికి వచ్చిన బ్రిటిష్‌వారి కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సులభతరం అయింది. విచ్చలవిడిగా పెరిగిపోయింది. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. కొందరు సంస్థానాధీశులు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దారులు, పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్ని పులులను వేటాడింది గర్వంగా ప్రకటించుకునేవారు. వాటి తలలను వాకిళ్ల ముందు పెట్టుకునేవారు. చర్మాలతో సోఫాసెట్లు చేయించుకునే వారు. ఇప్పటికీ కొందరి పెద్దల ఇళ్లల్లో ఇవి దర్శనం ఇస్తాయి. ఈ షోకు పెరిగిపోవడంతో వాటికి డిమాండ్ పెరిగి అమ్మకాలు కూడా ఆరంభమయ్యాయి. స్వాతంత్య్రం వచ్చేసరికి నలభైవేలకు పైగా పులుల సంఖ్య ఉండగా 1972 నాటికి అవి మూడువేలకు తగ్గిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే పులుల జాతి ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన చెందిన ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధరాష్ట్రాల్లో టైగర్ ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలం వద్ద ఒక ప్రాజెక్టు ప్రారం భమైంది. ప్రభుత్వ నిధులతోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న విరా ళాలు, దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్టులపై కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఇంతపెద్దఎత్తున వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. ఇందుకు వేటతోపాటు అందుకు ఉపయోగపడుతున్న అడవులు నరికివేత కూడా పులు లకు ప్రాణసంకటంగా మారుతున్నది. ఒక పులికి వారానికి కాళ్లకు గిట్టలు ఉన్న ఒక జంతువు కావాలి. అంటే యేడాదికి అరవై, డెబ్బై జంతువులు తినడానికి అవసరం అవుతాయి. కనీసం ఆ ప్రాంతంలో ఐదారువందల జంతువులు ఉండాలి. ఆ జంతువులు తిని తిరగడానికి అడవులు అవసరం. అడవులు అంతరించిపోతుండడం పులికి ఆహారానికి అవసరమయ్యే జంతు వుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నది. ఆ ప్రభావం పులులపై చూపడంతో జనవాసాలపై దాడి చేస్తున్నాయి. అడవులు, వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్న వన్యప్రాణుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. ●

# వాయుకాలుష్య నియంత్రణకు ఇ-వాహనాలు

ఐ.ప్రసాదరావు

మొత్తం ఈ భూగోళం మీద సమస్త దేశాలు, మాన వులు, అనేక జంతుజాలం, పశుపక్ష్యాదులు వివిధ రకాల కాలుష్య కోరల్లో చిక్కుకుని, అనేక అనారోగ్యాలకు గుర వుతున్నారు. కొన్ని సందర్భాల్లో అకాల మరణాలతో ప్రాణాలు వీడుస్తూ అయినవారికి, కానివారిగా మిగులుతూ దుఃఖం కలుగుచేస్తూ విషాదఛాయలు పలు కుటుంబాల్లో మిగులుస్తు న్నారు. దీనికి అంతటికీ ప్రధాన కారణం వాయుకాలుష్యం అని తెలుస్తోంది. ఇక కొన్ని జాతులు ఈ కాలుష్యం వల్ల అంతరించే పరిస్థితి ఏర్పడింది. రోజురోజుకు జనాభా పెరుగు దల వలన, దానికి అనుగుణంగా ప్రయాణ సౌకర్యాలు సాధనాలు వాడకం పెరిగింది. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు, పెట్రోల్, డీజిల్ గ్యాస్ వంటి వాటితో నడుస్తుండడంతో సర్వత్రా వాయుకాలుష్యం పెరిగింది. ఊపిరితిత్తుల కేన్సర్, ఆస్మా, చర్మ వ్యాధులు బారినపడుతూ జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ఈ వాహన కాలుష్యం వలన మనదేశ రాజధాని న్యూఢిల్లీ ప్రజానీకం ఎంత ఇబ్బంది పడుతుందో తరచూ చూస్తూనే ఉన్నాం. గాలి నాణ్యత పెను ప్రమా దంలో ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఆఫీసులు, పాఠశాలలు, ఉపాధి కార్యక్రమాలపై సైతం మూసివేసే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ప్రయాణి కులను చేరవేసే వాహనాల వలన అత్యంత కాలుష్యం వెదజల్లుతుంది. అపరిశుభ్రమైన వాతా వరణం, రోడ్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇటువంటి పరిస్థి తుల్లో పర్యావరణ పరిరక్షణ కోసం, పరిశుభ్రమైన వాతా వరణం, రోడ్లు, మంచి ఆరోగ్యం అందరికీ అందించాలి అంటే యావత్ ప్రపంచ ప్రజానీకం శిలాజ ఇంధనాలు పెట్రోలు డీజిల్, గ్యాస్ వంటి వాటితో నడిచే వాహనాలకు స్వస్తి పలకాలి. ఎలక్ట్రానిక్ వెహికిల్స్ వాడకంవైపు మొగ్గు చూపాలి. ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ) నివేదిక ప్రకారం ప్రతీ సంవత్సరం ముప్పై లక్షల మంది వాయుకాలుష్యం వలన మరణి స్తున్నారు అని తెలిపారు. అంతేకాదు, అనేక మంది అనారోగ్యా లకు గురవుతున్నారు అని, ఎక్కువగా వైద్య ఖర్చుల నిమిత్తం అధికంగా ఖర్చులు చేస్తూ ఆర్థికంగా దివాలా తీస్తున్నారు అని



తెలిపారు. మానవులే కాదు, అనేక జంతువులు పక్షులు కూడా అకాల మరణం పొందుతున్నాయి. గ్లోబల్ వార్మింగ్, పెరుగు తున్న ఇంధన ధరలు, వాయు కాలుష్యం వంటి కారణాల వలన మనం అందరం ఎలక్ట్రానిక్ వెహికిల్స్ వాడటం మొదలు పెట్టాలి. ఇప్పటికే మనదేశంలో ఈ-బైక్, ఈ-రిక్షా, ఈ-కార్స్ వాడకం మొదలైంది. శుభపరిణామం. ఇంధన వాహనాలు వాడకం వల్ల ఉత్పన్నమయ్యే కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి కలుషిత వాయువులను నియంత్రణ చేయవచ్చు. 'వాల్వో' సంస్థ ఇప్పటికే రెండువేల ముప్పై నాటికి అతివేగంగా ప్రయాణించే ఈ-వాహనాలు అందించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. శిలాజ ఇంధనాలు పెట్రోలు, డీజిల్‌తో నడిచే వాహనాల ఉత్పత్తిని 2035 నాటికి పూర్తిగా నిలిపివేసే దిశగా 'జనరల్ మోటార్స్' సంస్థ నిర్ణయం తీసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ-వాహనాలు వాడకం పెంపొందించుట ద్వారా కార్బన్ డై ఆక్సైడ్ తగ్గించవచ్చు. పరిశుభ్రమైన వాతా వరణం, రోడ్లు ఏర్పాటు చేయవచ్చు. అనారోగ్యాలు తగ్గించి, ఆయుష్షు ప్రమాణం పెంచవచ్చు. ఈ వాహనాల ఉత్పత్తుల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచవచ్చు. అంతేకాకుండా చమురు దేశాలు (ఒపెక్ దేశాలు)పై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడవచ్చు. విదేశీ మారక ద్రవ్యంనిల్వలు పెంచుకోవచ్చు. ప్రజలకు చమురు ధరల భారాన్ని తగ్గించి, వారి ఆర్థిక అభివృద్ధికి అవకాశాలు మెరుగుపరచవచ్చు. మెట్రోరైళ్లు, వివిధ రకాల ఎలక్ట్రానిక్ వాహనాలు వాడటం ద్వారా ఆదాయం ఆదా చేయవచ్చు. వాతావరణంలో వాయుకాలుష్య శాతాన్ని తగ్గించ వచ్చు. అలాగే పరిసరాల పరిశుభ్రతకు అవకాశం ఉంటుంది. ప్రభుత్వాలు కూడా ఈ వాహనాల ఉత్పత్తి చేసే సంస్థలకు రాయితీలు ఇవ్వాలి. కొనుగోలు దారులకు సబ్సిడీలు, రుణాలు ఇవ్వాలి. అందరికి అందుబాటులో ఉండేవిధంగా ధరలను నిర్ణయించాలి. తాజాగా ఢిల్లీ ప్రభుత్వ 'స్వచ్ఛ ఢిల్లీ' కార్యక్రమం ద్వారా ఈ- వాహనాలను ప్రొమోట్ చేస్తుంది. ఒక ఈ-వాహనం ఒక సంవత్సరం వాడటం ద్వారా 1.5మిలియన్ల గ్రాముల కార్బన్ డై ఆక్సైడ్ తగ్గించవచ్చు అని నివేదికలు చెబుతున్నా యి. రాబోయే అవసరతలకు అనుగుణంగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి. భవిష్యత్తులో క్లైమేట్ ఛేంజ్, పర్యావరణం మార్పులు, భూతాపం తగ్గించా లన్నా మానవులతోపాటు జంతువులు, పక్షులు కూడా ఈ భూగోళంపై పదికాలాలపాటు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించా లంటే వాయుకాలుష్యం నివారించ డానికి ఎలక్ట్రానిక్ వెహికిల్స్ వాడటం అందరి కర్తవ్యం. అడవులను, జీవవైవిధ్యాన్ని కాపాడటం అందరి బాధ్యత. ●

# చైనా నోట శాంతి వచనాలు!

టి. సాంబశివరావు

మనదేశంతో సరిహద్దు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు చైనా ప్రక టించడం హర్షించదగ్గ పరిణామం. బహుశా యుద్ధం వల్ల సమస్యలు తీరవని భారీగా నష్టపోతున్న రష్యా, ఉక్రెయిన్ ఉదంతాలు కూడా కారణం కావచ్చు. ప్రపంచమే ఒక కుగ్రామంగా మారి అన్ని జాతుల వారు అన్ని దేశాల్లో కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న ఈ ఆధునిక యుగంలో సమస్యల పరిష్కారానికి దేశాల మధ్య యుద్ధాలకు తావులేదు. కత్తి యుద్ధాలకు కాలం చెల్లిన ఈ అణుయుగంలో విజేతలు, పరాజితులు ఉండరు. కేసు ఓడినోడు కోర్టులో ఏడిస్తే గెలిచిన వాడు ఇంటికి వచ్చి ఏడుస్తాడు అన్న సామెతలా, యుద్ధాల వల్ల సామాన్య ప్రజానీకం నష్టపో తుంటే ఆయుధ వ్యాపార సంస్థలు మాత్రం ప్రయోజనం పొందు తున్నాయి. నేటి ఉక్రెయిన్, రష్యా యుద్ధం గమనిస్తే సైనిక పరంగా ఉక్రెయిన్ కంటే ఎన్నో రెట్లు ఆధిక్యంలో ఉన్న రష్యా విజయం సాధించలేకపోవడానికి కారణం ఉక్రెయిన్ సైన్యపు దృఢసంకల్పం, ప్రజలతోడ్పాటు. ఏ దేశపు సైనికులైనా, ప్రజలైనా వారి దేశంపై దురాక్రమణలకు దిగితే వారికి జీవన్మరణ సమస్య గనుక తెగించి పోరాడుతారు. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ, రష్యాలో అటు పిమ్మట అమెరికా, వియత్నాంలో, రష్యా, ఆఫ్ఘనిస్థాన్‌లో ఓటమికి, ఇప్పుడు ఉక్రెయిన్‌లో విజయం సాధించలేక యుద్ధం సుదీర్ఘంగా కొనసాగడానికి కారణం అదే. ఇక మన ఇరు దేశాల విషయానికొస్తే బ్రిటిష్‌కాలం నుండి వివా దాస్పదంగా ఉన్న మెక్ మహన్ సరిహద్దు రేఖ వంటి విషయాల్లో పరస్పర అపోహలు, ఘర్షణలతో సియాచిన్ వంటి హిమప్రాంతా ల్లో ఎముకలు కొరికే చలిలో రేయింబవళ్లు విధులు నిర్వహిస్తున్న కారణంగా యుద్ధంలో కంటే హిమపాతం, ప్రకృతి విపత్తు లతోనే అధికంగా మన వీర జవాన్లకు మరణాలు, అంగవైకల్యాలు సంభవిస్తున్నా యట. ఎవరి వాదన వారికి సక్రమంగానే కనిపిస్తుంది. ఒడ్డున కూర్చొని చెప్పేవారి దేశభక్తి నినాదాలతో



సమస్య తీరదు. అమెరికా కూటమితో కలిసి తమకు వ్యతి రేకంగా జత కడుతున్నా మని కూడా చైనా అనుమానం కావచ్చు. నేడు భారత్ కూడా సైనికంగా బలమైన దేశమని చైనా గుర్తిం చింది. కనుక యుద్ధ ప్రస్థావనలు మానుకొని పరస్పర చర్చల ద్వారా అపోహలను తొలగించుకొని, పట్టు విడుపుల వైఖరితో ఎవరికి అనువైన కీలక స్థానాలకు వారి సైన్యాన్ని ఉపసంహరిం చుకుంటే ఇరు దేశాలకు భారీ నష్టాలు, సరిహద్దు ఉద్రిక్తతలు తగ్గుతాయి. పాకిస్థాన్ కూడా తీవ్రవాదాన్ని ప్రోత్సహించిన దుష్ఫలితాలను అనుభవిస్తున్నది. అందుకే తరచూ సంధి ప్రస్థావన తెస్తుంది. ఇరు దేశాల మధ్య ఉన్న కాశ్మీర్ విషయా కొనిస్తే ఆనాటి కేంద్ర ప్రభుత్వ ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు చేసి అంతర్జాతీయంగా చేసింది గాని ఐరాస కోరినట్లు అప్పుడే ప్రజా భిప్రాయం తీసుకుంటే అత్యధిక శాతం ప్రజాస్వామ్య భారత్‌వైపు మొగ్గుచూపేవారు. ఇప్పటికైనా వివాదం లేని జమ్మూ మినహా యించి ఆక్రమిత కాశ్మీర్, కాశ్మీరీలోయ వరకు మన ప్రభుత్వం కూడా ప్రజాభిప్రాయ సేకరణకి అంగీకరిస్తే మతోన్మాదుల దుష్ప్రభావంతో లోయలో కొంత వ్యతిరేకత ఉన్నా మొత్తానికి ప్రజాస్వామ్య భారత్‌వైపుగాని స్వతంత్ర కాశ్మీర్‌వైపు గాని మొగ్గ తారు. పతనమైన పాకిస్థాన్‌వైపు మొగ్గరు. ఫలితం ఎలావున్నా మనకు మంచిదే. ఎందుకంటే తీవ్రవాదంపై పోరుకు స్థానిక ప్రజల మద్దతుకావాలి. మనది అనిపించుకోవడానికి బూడిదలో పోసిన పన్నీరులా ప్రభుత్వాలు అక్కడ లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని గుమ్మరిస్తున్నాయి. ఎన్నో రాయితీలిచ్చాయి. తీవ్ర వాదం, ఉద్రిక్తతలు తగ్గితేనే ఇరుదేశాల భారీ సైనిక వ్యయాలు తగ్గుతాయి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి. వారు ఒకనాటి మన భారతీయులే. కనుక పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఇచ్చిపుచ్చుకునే ధోరణితో మొదట పాకిస్థాన్‌తో వివాదం పరిష్కరించుకుంటే మనకు శత్రువు తగ్గటమే కాక చైనా కూడా అదేబాటలో నడవక తప్పదు. ఇటు వంటి దేశ భద్రతకు సంబంధించిన ముఖ్య సమస్యపై పార్లమెంటులో కూడా అన్ని రాజకీయ పక్షాలతో రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా సమగ్ర చర్చలు జరపాలి. ●

# ప్రజావాక్కు



### రిమోట్ ఓటింగ్‌తో కొత్త శకం

ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ కలిగిన దేశం మనది. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం ఓటు హక్కు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడం శుభపరి ణామం. ఇవిఅందుబాటులోకివస్తే ప్రజాస్వామ్యవ్యవస్థ మరింత బలోపేతమవుతున్నది. విశాలమైన మనదేశంలో ఎంతోమంది వివిధ కారణాలతో కుటుంబాలతో వలస వెళ్లి జీవిస్తున్నారు. వారు ఎన్నికల సమయంలో ప్రయాణ ఖర్చులు భరించి సొంతూరికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. 2019లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 30 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోలేదు. వలసదారులంతా ఉన్న చోటు నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చేయాలన్నఉద్దేశంతో రిమోట్‌కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొం దించడాన్ని దేశ ప్రజలు స్వాగతిస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నాడు-నేడులో ట్యాబ్‌ల పంపిణీ

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ట్యాబ్‌అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. వారంలో ఐదులక్షల ట్యాబ్‌లను అందించ నున్నట్లు తెలిపారు. స్టడీమెటీరియల్ లోడ్ చేసిఉన్న ఈ ట్యాబ్ పంపిణీ విద్యార్థులకు ఎంతోఉపయోగకరం. ఇది గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒక ఉదంతాన్ని గుర్తుకు తెచ్చింది. లక్షల్లో ట్యాబ్‌లు విద్యార్థులకు అందించడం గొప్ప కార్యక్రమం. పైగా పని చేయకపోతే వెంటనే మార్చే అవకాశం కూడా ఇవ్వడం బాగుంది. డిజిటల్ విద్యా విధానం వైపు ప్రపంచం పరుగు పెడుతున్నప్పుడు మన విద్యార్థులు వెనుకబడకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడం అభినందనీయం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చైనాని వదలని కరోనా భూతం

కరోనా మహమ్మారి తాను మూడేళ్ల క్రితం తొలుత ఉనికి లోకి వచ్చిన దేశం చైనానిఇంకా వీడిపోవడం లేదు. ప్రపం చదేశాల్ని రెండేళ్లు పట్టిపీడించిన మహమ్మారి ప్రస్తుతానికి అన్ని చోట్లా అదుపులోనే ఉన్నా చైనాలో మాత్రం వేలకొద్దీ కేసులు ఇప్పటికీ నమోదవుతున్నాయి. నెలల తరబడి లక్ష లాది మంది ఇళ్లు దాటలేని స్థితిలోనే ఉండడం, ఆర్థికం గానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా చిక్కుల్ని తెస్తుంది. మిగతాదేశాలు భిన్నమైనవిధానం పాటించడంవల్ల ప్రజల్లో వైరస్ చెలామణి అయి తన ప్రభావాన్ని కోల్పోయింది.

-ఎన్.అంజనేయులు, నల్గొండ

### అంకుర వ్యవస్థను అభివృద్ధిపరచాలి

దేశంలోఅంకురవ్యవస్థను అభివృద్ధిపరిచేందుకు 2016 జనవరి లో స్టార్టప్ ఇండియా అనే పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే ఈఅంకురాలు అనుకున్నస్థాయిలో విజయవం తం కావడం లేదని ఇటీవలి కేంద్ర వాణిజ్యశాఖ వార్షిక నివేదిక స్పష్టం చేస్తోంది. ఔత్సాహికులు మంచి ఆవిష్కరణలను తీసుకు వస్తున్నా క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేం దుకు ప్రభుత్వ, వ్యాపారవేత్తలు కృషి చేయకపోవడం, మంచి ఆవిష్కరణలను విదేశీయ కంపెనీలు ఆకర్షణీయమైన ధరలు అందించి ఎగరేసుకుపోవడం, సాంకేతికతకు సంబంధించి పరి జ్ఞానాలను అభివృద్ధి చేయకపోవడం ఇత్యాదికారణాలు అంకుర పరిశ్రమల విజయవంతం అవకపోవడానికి ముఖ్య కారణాలు. అంకుర వ్యాపార నిర్వాహకులకు విస్తృతమైన వ్యాపార అవకా శాలు లభించడం లేదు. కేవలం ఆన్‌లైన్ పరిమిత మార్కెట్‌కు పరిమితమవుతున్నారు. అంకురసంస్థను తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఔత్సాహికులకు తమవంతు సహకారం అందించడం ఎంతో అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సభలకు సరైన ఏర్పాట్లు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లాలోని కందుకూరులో జరిగిన టి.డి.పిపార్టీ బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉండగా కిక్కిరిసిన జనాల తోపులాటలో ఎని మిదిమంది చనిపోవడం బాధాకరం. సరైన ఏర్పాట్లు లేకపోవ డం వల్ల ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. వారి కుటుంబ సభ్యులను టి.డి.పి పార్టీ అన్ని విధాల ఆదుకోవాలి. ఆ సభకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వెల్డింగ్ షాప్‌పైకి ఎక్కేందుకు ప్రయత్నించి రేకుల షెడ్డు కూలి తొక్కిసలాటలో మరణించడం విషాదకరం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయా రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలి. మరణాలకు ఆస్కారం లేకుండా ఏర్పాట్లు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నిప్రాథమిక, ఉన్నత ప్రాథమికోన్న త పాఠశాలలో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టు లను భర్తీచేయాలి. ఆరునెలలనుండి రాష్ట్రవ్యాప్తంగా బడులు ప్రారంభమయ్యాయి. పాఠశాలలో స్కావెంజర్‌లు లేక అనేక పాఠశాలలో ఉపాధ్యాయులే చీపుర్లు పట్టి ఊడ్చే పరిస్థితి దాపురించింది. గ్రామపంచయాతీ సిబ్బందిని పాఠశాలలు ఊడ్చడానికి వాడుకోవచ్చునని ఆదేశాలు ఉన్నా అరకొర సిబ్బంది పాఠశాలలు శుభ్రం చేయడానికి రావడం లేదు.

-జి.నాగేంద్ర, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**తెనాలి, డిసెంబర్ 30, ప్రభాత వార్త :** తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ ఛైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్లో జరిగిన సమావేశంలో ఏజెండాలోని 32 అంశాలపై కౌన్సిల్ సభ్యులు చర్చించారు. తొలుత ఇటీవల మృతి చెందిన మున్సిపల్ మాజీ ఛైర్మన్ యడ్ల గంగాధర్‌రావు, ప్రధాని మోదీ తల్లి మీరాబెన్, కందుకూరులో మృతి చెందిన ఎనిమిది మందికి కౌన్సిల్ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం ప్రారంభమైన సమావేశంలో 14వ ఆర్థిక సంఘ నిధులు కేటాయింపులు, పనులు గురించి సభ్యులు పలు శాఖల సిబ్బందిని వివరణ అడిగారు. అలాగే పురపాలక సంఘంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఒకే కాంట్రాక్టర్‌కు అధిక పనులు కేటాయింపు గురించి కొంతసేపు వాడివేడిగా చర్చ సాగింది. పట్టణాభివృద్ధిలో అధికారులు చేస్తున్న అలసత్వం వలన ప్రజలు అనేక ఇబ్బందులు గురి అవుతున్నారని పలువురు కౌన్సిల్ సభ్యులు తమ





అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ సాధారణ సమావేశంలో ఏజెండాలోని 32అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. సమావేశానికి 41మంది సభ్యులు హాజరైనట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు గుంటూరు కోటేశ్వరరావు, మాలేపాటి హరిప్రసాద్, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, అసిస్టెంట్ కమీషనర్ గోపాలరావు, మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నేత పసుపులేటి త్రిమూర్తి, ఎంఈకే నాగమల్లేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ కె.హెచ్ నిర్మల, పలువురు అధికార, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జగ్గడిగుంటపాలెంలో బిసి ర్యాలీ బలప్రదర్శన కరపత్రాలు పంపిణీ

**తెనాలి, డిసెంబర్ 30, ప్రభాత వార్త :** జనవరి 7న బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసి హక్కుల కోసం తలపెట్టిన బలప్రదర్శన చైతన్య ర్యాలీ కరపత్రాలను ప్రగడ కోటయ్య నగర్ గౌడ కాలనీలో పంపిణీ చేశారు. నియోజకవర్గ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిపి మండల సిఫార్సులను అమలు చేసే విధంగా రాజకీయ పార్టీలు ముందుకు రావాలని లేకుంటే బల ప్రదర్శనతో హక్కులు సాధించుకుంటామన్నారు. కార్యక్రమంలో పి.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించాలి

**కొల్లిపర, డిసెంబరు 30 ప్రభాతవార్త:**

ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అత్తోట, తూములూరు, కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డిఈఓ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలల్లో రికార్డులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. భోజనం గురించి విద్యార్థులను ఎలా ఉందని ఆరా తీసారు. ఎనిదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబ్‌ల వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విషయంలో ఉపాధ్యాయులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. 10 వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంపై పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. తనిఖీలో ప్రధానోపాధ్యాయులు గుదిబండి రజనీకాంత్‌రెడ్డి, ఎం.గణేష్, ఆర్.శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు రగ్గులు పంపిణీ

**-రూ.6వేల ఆర్థిక సహాయం**

**అమృతలూరు, డిసెంబరు 30, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా ఆడంబరాలు, వృధాఖర్చులు పెట్టే బదులు పేదవారికి సహాయం చేయటం వంటి కార్యక్రమాలుచేయాలని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా 100 సేవా కార్యక్రమాలలో భాగంగా యలవర్రు నుంచి అమృతలూరు వచ్చే మార్గంలోరోడ్డు వెంబడి పూరి గుడిసెల్లో నివశిస్తున్న 30 ఎస్‌టి కుటుంబాలకు రగ్గులు పంపిణీ చేశారు. కొమరగిరి కాళహస్తి అనే ఎస్‌టి మహిళకు తల్లిదండ్రులు చనిపోయారు. ఈ మహిళకి వివాహం అయిన నేపధ్యంలో ఎన్‌టిఆర్ సేవా సమితి తరపున గొట్టిపాటి భానుగంగాధర్ చేతులమీదుగా రూ.6వేల నగదును అందజేశారు. మాజీ సర్పంచ్ దేవరకొండ వీరయ్య, కొల్లి రమేష్ చౌదరి, క్రొత్తపల్లి భాస్కరరావుల చేతులమీదుగా 30 ఎస్‌టి కుటుంబాలకు ఒక్కోటి రూ.300ల విలువచేసే రగ్గులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ గోపాల్, చిలువోల్లంక రామచంద్రరావు, గ్రంధి సురేష్, మల్లిపెద్ది సర్విజ్జి, యలవర్రు మాజీ సర్పంచ్ ఇంటూరి విజయభాస్కర్, వీరగంధం శ్రీనివాసరావు, పరుచూరి శంకర్, చేకూరి నరేంద్ర, గున్నం రూబేను తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేందుకే యువగళం

**పొన్నూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకే టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టారని మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు చెప్పారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు వందల రోజులు, నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేసి, లోకేష్‌బాబుకు మద్దతు పలకాలని కోరారు. అనంతరం కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్ళి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన ఘటనలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. సంతాపం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి మాతృమూర్తి స్వర్గీయ హీరాబెన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అహ్మద్‌ఖాన్, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, ఆకుల సాంబశివరావు, టి.లక్ష్మీనారాయణచౌదరి, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఎద్దు సోంబాబు, ఆరె వరప్రసాద్, షేక్ బాజిసాహెబ్, చలమశెట్టి సీతారామయ్య, యరసాని శ్రీరామమూర్తి, అనిశెట్టి వీరబాబు, పిన్నమనేని కోటేశ్వరరావు, మండవ గౌతమ్, మున్నంగి సుబ్బారెడ్డి, గరిగంటి సాయిబాబు, చల్లా సుశీలరావు, మల్లంపాటి శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకట ధర్మారావు, బోడి సుబ్బారావు, చిలకా రవి పాల్గొన్నారు.



## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# 98.4శాతం హామీలు అమలు చేసిన ఘనత సీఎందే

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** ప్రజా సంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను 98.4శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు వైఎస్సార్ కళాప్రాంగణం లో ఏర్పాటు చేసిన గ్రామ/వార్డు సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధి నిరోధకులుగా వ్యవహరిస్తున్నారన్నారు. 14ఏళ్ళు ముఖ్యమంత్రి చేశాను. 44ఏళ్ళు రాజకీయ అనుభవం అని చెప్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు ఎందుకు శ్రద్ధ చూపలేదని ప్రశ్నించారు. మూడున్నరేళ్ళలోనే పేదరిక నిర్మూలనకు జగన్మోహనరెడ్డి ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేశారన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వల్ల వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు కోర్టులకు వెళ్ళి మోకాలడ్డుతున్నారన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అమలు చేస్తూ, ప్రతిపక్ష పార్టీల ఆరోపణలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొక్కిలిగడ్డ సాహితీ, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, జీడీసి ఎమ్మెస్ డైరెక్టర్ కుర్రా పాములు తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయాలు తనిఖీ చేసిన డియల్‌డిఓ

**పొన్నూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను అర్హులకు చేరువ చేసే విధంగా పనిచేయాలని డివిజనల్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్(డిఎల్‌డిఓ) కె.పద్మావతి ఆదేశించారు. మండల పరిధిలోని చింతలపూడి, ములుకుదురు, మాచవరం, పట్టణంలోని పలు సచివాలయాలను ఆకస్మింగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్, గృహనిర్మాణం, సచివాలయం ద్వారా అందిస్తున్న వివిధ సేవల పురోగతిని పరిశీలించారు. ఆయా సచివాయాల్లో ఉద్యోగుల హాజరు తదితరాలను పరిశీలించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు స్పందనకార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. సచివాలయాల ద్వారా నిత్యం ఎన్ని సేవలు అందిస్తున్నారు. తదితర అంశాలను పరిశీలించారు. క్యాష్‌బుక్, తదితర రిజిష్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్

**- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి**

**పొన్నూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11వ తేదీన ఏపి రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి తెలిపారు. స్థానిక కోర్టుల ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్, సివిల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు, ప్రీలిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులు వ్యయప్రయాసలకు లోనుకాకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో ప్రత్యక్షంగా హాజరు కావచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు వాట్సాప్ నెం:9492662537 సంప్రదించాలని జడ్జి కోరారు.



# యువత ఉపాధి రంగాల్లో రాణించాలి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**


**పొన్నూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** విద్యావంతులైన యువత ప్రభుత్వ కొలువుల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధిపై శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సూచించారు. గుంటూరు వెంకటరమణ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎస్ స్టూడియోస్‌ను శనివారం ఎమ్మెల్యే కిలారి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోశయ్య మాట్లాడుతూ యువత ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు ఇచ్చే విధంగా ఎదగాలన్నారు. యువత ఉపాధి అవకాశాలను సృష్టించి మరింతమందికి ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మిక్కిలి సత్య, జడ్పీటీసీ కర్లపూడి రమేష్, అంబటి వెంకటేశ్వరరావు, గూడవల్లి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



# సేవ-స్నేహం లయన్స్‌క్లబ్‌ల పరమావధి

**పొన్నూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

సేవ-స్నేహం పరమావధిగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ లయన్స్‌క్లబ్‌ల అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్టణంలో 50వ ఇసామి ఫోరం-2022 జరిగింది. ఈ సమావేశానికి పొన్నూరు-నిడుబ్రోలు లయన్స్‌క్లబ్‌ల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి విషయాలను ఎంజెఎఫ్ సభ్యుడు



సూరా రామారావు వివరించారు. ఇసామి ఫోరం-2022కు సుమారు 20దేశాల లయన్స్‌క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. ఈ సమావేశంలో లయన్స్‌క్లబ్‌లు చేస్తున్న సేవ, భవిష్యత్తులో చేపట్టాల్సిన వివిధ అంశాలపై చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన వివిధ రకాల సేవా కార్యక్రమాలపై చర్చించారు. అదేవిధంగా లయన్స్‌క్లబ్‌ల బలోపేతానికి, సభ్యత్వ నమోదు, క్లబ్ నిర్వహణ తదితర అంశాలపై వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు ఉపన్యాసం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నుంచి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు ఆకుల సాంబశివరావు, కేమా రమేష్, మేళం కృపానందం, కొల్లిపర సాంబశివరావు, ఎస్.ఆంజనేయులునాయుడు, కొత్తూరి సత్యనారాయణ, నన్నపనేని రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుకు సత్కారం

**తెనాలి, డిసెంబర్ 30, ప్రభాత వార్త :** స్థానిక పెమ్మసాని థియేటర్‌లో ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రంగస్థల కళాకారుడు ముతకని వెంకట్రావును టిడిపి నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టిఎన్ఎఫ్ నాయకులు యు.చంద్రశేఖర్, పి.గోపి, కె.సాయికృష్ణ, బి.బుజ్జిబాబు, ఎం.ఆంజనేయులు, హేమంత్‌కుమార్, పోతురాజు, భవాని, జగన్, రాఘవరావు, భాస్కర్, గుమ్మడి ప్రసాద్, శ్రావణ్, ఎన్.శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# 17వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించిన ఆలపాటి

**తెనాలి, డిసెంబర్ 30, ప్రభాత వార్త :** స్థానిక 17వ వార్డులో శుక్రవారం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇదేంఖర్మమన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. పెరిగిన నిత్యావసర ధరలు రాష్ట్రంలో ప్రజలను బాధిస్తున్న సమస్యలు ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులు స్థానికులు ఎకరువుపెట్టారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, తెనాలి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాలంటీర్లతో ఎమ్మెల్యే సమావేశం

**తెనాలి, డిసెంబర్ 30, ప్రభాత వార్త :** స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శుక్రవారం పట్టణంలోని అన్ని వార్డుల పార్టీ క్యాడర్‌తో పాటు వాలంటీర్లతో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సమావేశం నిర్వహించి వాలంటీర్లకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో ప్రజలతో మమేకమై వారికి ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను ఎప్పటికపుడు రివ్యూ చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వార్డుల వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపిని ఇంటికి పంపాలి

**మాజీ మంత్రి నక్కా ఆనందబాబు**

**తెనాలి, డిసెంబర్ 30, ప్రభాత వార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నెత్తిన పన్నుల భారం పెంచి అధిక ధరలతో కుంగదీస్తుందని దీనిని ప్రజలు గుర్తించాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం పెనుకుదురుపాడు, వేటపాలెం, కొత్తనారికెళ్ళపల్లి గ్రామాల్లో ఆయన ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు, ఆర్టీసి చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు ఊహించని విధంగా పెంచి ప్రజల జీవితాలతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చలగాటం ఆడుతున్నారని, రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని సమిష్టిగా ప్రజలందరూ ఇంటింటికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

**తాలుకా ఎస్ఐ వెంకటేశ్వర్లు**

**తెనాలి, డిసెంబర్ 30, ప్రభాత వార్త :** నూతన సంవత్సరం సందర్భంగా గ్రామాల్లో అల్లర్లకు పాల్పడటం, గొడవలు సృష్టించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని, మరి ముఖ్యంగా యువత మద్యం సేవించడం, వీరంగం సృష్టించడం వంటి దుశ్చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని మహిళలను ఇబ్బందులు పెట్టే ఎలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడ్డా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు.

# ధాన్యం సేకరణకు రైస్ మిల్లర్లు సహకరించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి**

**తెనాలి, డిసెంబర్ 30, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ధాన్యం సేకరణలకు రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక చెంచుపేటలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఖరీఫ్, కాలంకు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 500మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. గ్రేడ్ ఏ ధాన్యం 1545, కామన్ ధాన్యం 1530రూపాయలు మద్దతు ధర ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు ధాన్యమును అందించిన పది రోజుల్లోపు వారి ఖాతాలకు నగదు జమ అవుతుందని తెలిపారు. సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడకుండా, ప్రభుత్వం నిర్ధేశించిన ప్రమాణాల మేరకు బియ్యం అందజేయాలని ఆమె సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రాజకుమారిని రైస్‌మిల్లర్లు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్‌సప్లై మేనేజర్ జి.లక్ష్మీ, తహశీల్దార్ కె.రవిబాబు, రైస్‌మిల్లర్లు అసోసియేషన్ అధ్యక్షుడు బి.వెంకయ్య చౌదరి, ఏపీఎస్‌డబ్ల్యూఈ అధికారులు వీరయ్య, ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# చౌకడిపోను సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్

**తెనాలి, డిసెంబర్ 30, ప్రభాత వార్త :** స్థానిక చెంచుపేటలోని చౌకడిపో 23ను జిల్లా జాయింట్ కలెక్టర్ బి.రాజకుమారి సందర్శించి రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను గురించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా వ్యవహరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చౌక డిపోను సందర్శించినట్లు తెలిపారు. కార్డుదారులకు పండుగ సందర్భంగా బియ్యం, కందిపప్పు, పంచదార తదితర వస్తువులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.రవిబాబు, పలువురు సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.



# పెద్దేటమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**పొన్నూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పెద్దేటమ్మ తల్లి అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల ఈ అమ్మవారికి పున :ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నరేంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొవ్వా వెంకటకృష్ణ, మాదల వెంకటేశ్వరరావు, శలమశెట్టి సీతారామయ్య, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



## పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు విజ్ఞానాభివృద్ధి

**చిలకలూరిపేట, డిసెంబర్30, ప్రభాతవార్త:** పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకొని పలు పోటీ పరిక్షలతో పాటు సంబందిత జ్ఞానాన్ని సముపా ర్జించుకోవచ్చునని అన్నారు. శుక్రవారం పట్టణంలో రజక కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అంతరిక్ష విజ్ఞాన పితామహుడు విక్రమ్ సారాభాయి వర్ధంతి కార్యక్రమం



పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు జెవివి ఆధ్వర్యంలో ప్రచురితమైన బాలల సాహిత్య, తదితర విజ్ఞాన పుస్తకాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ పట్టణానికి చెందిన బాగ్యలక్ష్మీ టింబర్‌డిపో యజమాని పెరుమాళ్ల సత్యనారాయణగారి కుమారుడు సురేష్ సహకారంతో పుస్తకాలు పంపిణీ చేశామని విద్యార్థులు చక్కగా చదువుకొని విజ్ఞానాన్ని సముపార్జించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు, ఉపాధ్యాయులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గురువులు కష్టపడుతున్నామనే భావన వీడి ఇష్టంతో విద్యార్థులకు బోధన చేయాలి

**: పాఠశాల విద్యా కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్**

**యడ్లపాడు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** గురువులు కష్ట పడుతున్నామనే భావన వీడి ఇష్టంతో విద్యార్థులకు బోధన చేయాలని పాఠశాల విద్యా కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ చెప్పారు. మండల పరిధిలోని సొలస జెడ్పీ ఉన్నత పాఠశాలను అయన శుక్రవారం సందర్శించారు. అకస్మికంగా విచ్చేసిన ఈ తనిఖీల్లో పాఠశాలలోని అన్ని మౌళిక వసతులను స్వయంగా పరిశీలించారు. వాటర్‌ఫ్లాంట్ పనిచేయడం లేదన్న విషయాన్ని గమనించారు. హెచ్‌ఎమ్ ఎంఈవీ శ్రీనివాస్ గత 15రోజులుగా పనిచేయడం లేదని, అయిల్ లీక్ అవుతున్న కారణం గా పిల్లలకు బయట నుంచి తాగునీటిని తెప్పిస్తున్నట్లు తెలిపారు. 15రోజులు గా పనిచేయకుంటే ఉన్నతాధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదంటూ ప్రశ్నించారు. పాఠశాలలో అన్ని వసతులు విధిగా ఉండాలనే లక్ష్యంతోనే నాడు-నేడు పథకం ద్వారా నిధులు వెచ్చిస్తుందన్నారు. అలక్ష్యం నెరవేరాలంటే చిన్న సమస్య ఉన్న పై



అధికారులకు చెప్పి సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరుతెన్నులపై అరా తీశారు. జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం సిద్ధం చేస్తున్నారా లేదా ఎంతమంది విద్యార్థులు పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు కర్రీస్ బాగున్నాయా, కోడిగుడ్డు వడ్డిస్తున్నారా అంటూ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. కోడిగుడ్డును తింటున్నామని, రైస్‌ను ఇష్టపడటం లేదంటూ సమాధానం రావడంతో బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అరోగ్యం రీత్యా ప్రభుత్వం పోర్టిఫైడ్ రైస్‌ను అందిస్తుందని తప్పక ప్రతి విద్యార్థి గోరుముద్ద పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను అదేశించారు. పాఠశాలలోని అన్ని తరగతి గదుల్ని సందర్శించారు. విద్యార్థుల నుంచి మ్యాథ్స్ పుస్తకాన్ని తీసుకుని అందులోంచి ఓ లెక్కను ఇచ్చారు. 24మందిలో 12మంది విద్యార్థులు వెంటనే దానిని పరిష్కరించడంతో భేష్ అంటూ మెచ్చుకున్నారు. 8వ తరగతి విద్యార్థులందరికీ ట్యాబ్‌లు అందాయా అంటూ ప్రశ్నించారు. అట్యాబ్ ఖరీదు 15వేలు కాగా అందులో బైజూస్ కంటెంట్‌కు మరో 15వేలు అయిందని, భారతదేశంలోనే ఒక విద్యార్థి కోసం 30వేలు వెచ్చించిన ప్రభుత్వం ఒక్క అంధ్రప్రదేశ్ మాత్రమే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కొత్త ఏడాది జనవరి 11న సమ్మెటీవ్-1 పరీక్షలు రానున్నాయని, అయా పరీక్షలు ఇదే ట్యాబ్‌లలో రాయాల్సి ఉంటుందన్నారు. ట్యాబ్ అపరేటింగ్ అందులోని సబ్జెక్టుల కంటెంట్‌లపై విద్యార్థులు పూర్తిస్తాయిలో అవగాహన కల్పించుకోవాలన్నారు. అలాగే పరీక్షల్లో 80కి80మారు క్లు సాధించేలా ఇప్పటి నుంచే శిక్షణ పొందాలన్నారు. అయనతోపాటు స్థానిక ఎంఇవో అబ్బరాజు శ్రీనివాస్, సీఅర్‌పీలు షఫీ ఉన్నారు.

## ఇనాం భూముల సమస్యలు పరిష్కారం అయిన తరువాత పరిశీలించండి

**యడ్లపాడు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని రైతులు సాగుచేస్తున్న భూములలో ఎక్కువ శాతం ఇనాం భూములు ఉన్నాయని, వాటికి సంబంధించిన సమస్య ప్రస్తుతం న్యాయస్థానంలో ఉన్నందున సమస్య పరిష్కారం అయిన తరువాత భూసర్వే చేయించాలని గ్రామ రైతులు శుక్రవారం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ గ్రామంలో భూ సర్వే ప్రక్రియ



జరుగుతున్న సందర్భంగా స్థానిక అధికారులు గ్రామంలో గ్రామ సభలు నిర్వహించటం జరిగిందని, అయితే రైతుల సమస్యలపై న్యాయ స్థానంలో సమస్య పరిష్కారం అయ్యేవరకు అయా భూములలో సర్వే ప్రక్రియ నిలుపుదల చేయాలని కోరటం జరిగిందని గ్రామానికి చెందిన బశల శివరామకృష్ణ తెలిపారు.

## ప్రజల్ని నమ్మించి మోసం చేసిన సీఎం

**యడ్లపాడు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** ప్రజల్ని నమ్మించి మోసం చేసిన సీఎం కురీ ్చపై కూర్చున్న జగన్ మోహనరెడ్డి కుర్చీ ఖాళీ చేయవలసిన సమయం అసన్నమైందని యడ్లపాడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండవీడు గ్రామంలో గురువారం రాత్రి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి పార్టీ నేతలు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని పార్టీ ఇచ్చిన పాంప్లేట్ పై 65నమోదుచేసి పార్టీ



ఇచ్చిన నంబర్‌కు మిస్డ్ కాల్స్ కూడా ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మూడు ఇంచార్జ్ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, యూనిట్ ఇంచార్జ్ మద్దిబోయిన దుర్గారావు, క్లస్టర్ అర్‌టిఎస్ కో అర్డినేటర్ నాగళ్ళ బ్రహ్మయ్య, కొండవీడు గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలు షేక్ శిలార్, షఫీ, బిక్కు, మహమద్ హుస్సేన్, ఇమాల పెద్ద చిన్నోడు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పించన్లు తొలగిస్తే ఆమరణ నిరాహరదీక్ష చేపడతాం

**జనసేన పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారావు**

**దాచేపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** అర్హులైన వారికి పించన్లు తొలగిస్తే మున్సిపల్ కార్యాలయం ముందే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని దాచేపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు మందపాటి దుర్గారావు అన్నారు. దాచేపల్లి పట్టణంలో 300మందికిపైగా పింఛన్ దారులను తొలగించినట్లు జనసేన ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ క్రమంలో దాచేపల్లి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం ఇచ్చి వివరణ కోరగా అనర్హులైన వారికి పించన్లు తీసివేసే క్రమంలో కొంతమందికి ఇలా నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. నోటీసు ఇచ్చిన వారికి కూడా



ఈనెల పింఛన్ వస్తుందని, అర్హులైన వారందరికి పింఛన్ ఖచ్చితంగా వస్తుందని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతి అవ్వకు, తాతకు 3వేలరూపాయల పింఛన్ ఇస్తామని చెప్పి ఇంటి విస్తీర్ణం, కరెంటు రీడింగ్ ఎక్కవ చూపించి పింఛన్ తొలగించడం దారుణమన్నారు. జనవరి 1వతేది తరువాత అర్హులైన పింఛన్ దారులకు పింఛన్ అందకపోతే కమీషనర్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని మందపాటి దుర్గారావు హెచ్చరించారు.

## అరవింద్‌బాబునే టిడిపి ఇన్‌ఛార్జిగా కొనసాగించాలి

**నరసరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** నరసరావుపేట తెలుగుదేశంపార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును కొనసాగించాలని బిసి సంక్షేమ సంఘం నాయకులు బాదుగున్నల శ్రీను కోరారు. ఈ మేరకు చంద్రబాబునాయుడుకు వారు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. అరవింద్‌బాబుపై అనేక మంది అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారన్నారు. బిసిల ఆత్మగౌరవం దెబ్బతీస్తే ఊరుకోబోమన్నారు. ప్రముఖ వైద్యునిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు. 2019లో పార్టీలో ఉన్న కొంత మంది లీడర్లు పని చేయకపోవడం వలన అరవింద్‌బాబు ఓడిపోయారని ఈ సందర్భంగా బాదుగున్నల శ్రీను తదితరులు తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

## చదువే సిఎం జగన్ చిన్నారులకు ఇచ్చే పెద్ద ఆస్తి

**: ఎమ్మెల్యే గోపిరెడ్డి**

**నరసరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని చిన్నారులకు మేనమామగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాణ్యమైన చదువును అందిస్తున్నారని, ఆయన వారి ఇంటికి ఇస్తున్న పెద్ద ఆస్తి అదేనని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక శంకరభారతీపురం జెడ్పీ పాఠశాలలో శుక్రవారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జిల్లాలో ఏ పాఠశాలకు లేని విధంగా జెడ్పీ పాఠశాలకు ప్రభుత్వం



నిధులను నాడు - నేడు ద్వారా అందించిందన్నారు. నాలుగు ఎకరాల సువిశాల స్థలంలో పాఠశాల నిత్యం దినదినాభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఇంగ్లీష్ భాషలో బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, విద్యాకానుక, విద్యాదీవెన, నాడు - నేడు, జగనన్న గోరుముద్ద, ట్యాబ్‌లు అందిస్తూ విద్య కోసం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. చదువుతో ప్రపంచంలో ఎక్కడైనా జయించవచ్చని, అద్భుతమైన ఉద్యోగాలు విద్యార్థుల కోసం ఎదురు చూస్తున్నాయని ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బివిఎల్ వరప్రసాద్, పొన్నపాటి విజయ్, కామిరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## మంచి చేస్తే తెలుగుదేశంకు కడుపు మంట : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** ప్రజలకు మంచి జరిగినా, సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం వారికి మేలు చేసే కార్యక్రమాలు అమలు చేసినా తెలుగుదేశంపార్టీకి కడుపు మంట అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలపాడు గ్రామంలో పర్యటించిన ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. పబ్లిసిటీ పిచ్చి వలనే కందుకూరులో ఎనిమిది మందిని అన్యాయంగా టిడిపి బలి తీసుకుందన్నారు. గోదావరి పుష్కరాలలో బోయపాటి శ్రీను డైరెక్షన్‌లో షూటింగ్ చేసి కేవలం



తన పబ్లిసిటీ పిచ్చితోనే 29 మంది ప్రాణాలు కోల్పోయే విధంగా చేశారని, ప్రజలు వాటిని మరువలేదన్నారు. కందుకూరులో అన్ని పార్టీలు నిర్వహించే భారీ గ్రౌండ్ ఉండగా ఇరుకు సందులో ఒకే దారి మాత్రం ఉన్న చోట జనాలను చూపించేందుకు చంద్రబాబు మీటింగ్ పెట్టి అమాయకుల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. పాలపాడులో సంక్షేమ పథకాల ద్వారా రూ.7 కోట్ల 49 లక్షలు లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. 108 మందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చామన్నారు. రూ.2 కోట్ల 25 లక్షలతో శాశ్వితంగా మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్‌లో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్, అపోలో హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా గుండె వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అంజిరెడ్డి హాస్పటల్‌లో డాక్టర్ కె.ఎస్.గిరీష్ ఆధ్వర్యంలో వంద క్యాత్‌ల్యాబ్ ప్రొసీజర్స్ పూర్తి చేసిన సందర్భంగా



శిబిరం ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. డాక్టర్ గోపాలకృష్ణ గోకలే వైద్య బృందం ఉచిత సేవలు అందించడం సంతోషమని తెలియజేశారు. వైద్య శిబిరంలో 250 మందికి ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి తగు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, వారి వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## లింగంగుంట్లలో ఆధార్ అప్‌డేట్ కేంద్రం

**నరసరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** లింగంగుంట్ల గ్రామ సచివాలయంలో ప్రత్యేకంగా ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పంచాయితీ కార్యదర్శి కె.శివప్రసాద్ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటికే ఆధార్ అప్‌డేట్ కేంద్రంలో 30 మందికి ఆధార్‌ను మార్చడం జరిగిందన్నారు. ప్రతి ఒక ్కరి ఆధార్ పది సంవత్సరాలకు ముందుగా తీసుకున్నారా లేదా తీసుకున్నారా అని నిర్ధారించుకోవాలన్నారు. ఆధార్ చిరునామా అప్‌డేట్ కోసం వస్తే ఆ మార్పు చేయడం



జరుగుతుందన్నారు. రూ.50లు చెల్లించి చేసుకోవాలని శివప్రసాద్ తెలియజేశారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, శ్రీలక్ష్మి, కోటేశ్వరి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎన్ఇసిలో ఉద్యోగాలపై కార్యశాల

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో కొత్తతరం ఉద్యోగాలు అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖులు టి.శ్రీనివాస్, కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్, కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ పాల్గొని మాట్లాడారు. బేసిక్ నాలెడ్జ్ లేకపోవడంతో విద్యార్థులు ఉద్యోగాలను అంది పుచ్చుకోలేకపోతున్నారన్నారు. ప్రతి విద్యార్థి సిసిప్లస్‌ప్లస్, జావా, పైథాన్ లాంగ్వేజ్, నానో టెక్నాలజీ, ఐఓటి, ఆర్టిఫిషియల్ టూల్స్‌ను నేర్చుకొని సర్టిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి రూ.4 లక్షలు చేయూత

**రొంపిచర్ల, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ఆకస్మాత్తుగా మృతిచెందిన తెలుగుదేశం పార్టీ నాయకుని కుటుంబానికి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించారు. మండలానికి చెందిన కోనేటి శ్రీనివాసరావు ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు. డాక్టర్ అరవింద్‌బాబు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకువచ్చారు. వారి పిల్లలు చదువుకునే విధంగా సహాయం అందిస్తానని తెలియజేశారు. రూ.4 లక్షల నగదును ఆర్థిక సహాయంగా అందించారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి సంబంధించి ఏదైనా అవసరం వస్తే పార్టీ పరంగా అండగా నిలుస్తామని డాక్టర్ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలియజేశారు.



## "యువగళం" పాదయాత్రను జయప్రదం చేయండి

**చిలకలూరిపేట, డిసెంబర్30, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారాలోకేష్ చేపట్టే యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని టిడిపి నాయకులు కోరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో యువతకు



అన్యాయం జరిగిందని, యువతకు నిరుద్యోగ భృతి కూడారద్దుచేశారన్నారు. రాష్ట్రంలో పలు పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం జరిగిందని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా ప్రభుత్వం అసమర్ధ పాలన చేస్తుందని విమర్శించారు. యువతకు అండగా జనవరి 27వ తేదిన కుప్పం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. 400రోజులు, 4వేల కిలోమీటర్లుమేర చేపట్టే ఈ యువగళం కార్యక్రమం100 నియోజక వర్గాలలో సాగుతుందని, యువతకు అండగా ఉండాలని చేపట్టే ఈ యువగళం కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యువ కులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ హోదాలలోఉన్న నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పిర్యాదుచేసినా పట్టించుకోని ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**: మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు**

**నాదెండ్ల, డిసెంబర్30, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో పారిశుధ్యం సరిగాలేదని ఎన్నిసార్లు అధికారులకు పిర్యాదుచేసిన పట్టించుకోలేదని, దున్నపోతు మీద వాన కురిసిన చందాగా ప్రభుత్వ తీరు ఉందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్, గణపవరం టిడిపి నాయకుడు గంగా శ్రీనివాసరావు అన్నారు. గురువారం రాత్రి మండలం లోని గణపవరం గ్రామం 5వ వార్డులో 21వ బూత్‌లో "ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపినాయకులు



ఇంటింటికి తిరుగుతూ ఇదేంఖర్మ క్యాలెండర్‌ను పంచిపెట్టి, ప్రజా సమస్యలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై మరియు మంత్రి విడదల రజినిపై ప్రజా సమస్యలు పట్టించుకోవడంలేదని ఆగ్రహంగా ఉన్నారన్నారు. గెలిచిన నాటినుండి ఎమ్మెల్యే గాని, స్థానిక నాయకులు గాని వార్డు సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గణపవరం పార్టీ నాయకులు, కార్యకర్తలు 5వ వార్డు టిడిపి ఇన్‌చార్జి షేక్ హుస్సేన్, షేక్ జాన్‌సైదులు, నెల్లూరి బ్రహ్మయ్య, షేక్ శీను, షేక్ ఇమాంస, ఖాసింబీరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకోసం కష్టపడే నాయకుడు ప్రత్తిపాటి

**: టిడిపి నాయకులు**

**చిలకలూరిపేట, డిసెంబర్30, ప్రభాతవార్త:** ప్రజలకోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీఅని, నిరంతరం ప్రజలకోసం శ్రమించే నాయకుడు ప్రత్తిపాటి అని 9వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. గురువారం రాత్రి9వ వార్డులో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి ఆదేశాలమేరకు పార్టీ ఆధ్వర్యంలో "ఇదేంఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఇదేంఖర్మ క్యాలెండర్‌ను పంచిపెట్టి, ప్రజా



సమస్యలను అడిగి తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకలు మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి అసమర్ధ పరిపాలన నిర్వహిస్తు న్నాడని, ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితులలో కూడా రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ఇంటిపన్ను, చెత్తపన్నులే కాకుండా విద్యుత్, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచివేసి రాష్ట్ర ప్రజలను నిలువుదోపిడి చేస్తున్నారన్నారు. మద్యపాన నిషేదం అమలుచేస్తానని చెప్పి మద్యం ధరలు పెంచి సామాన్యులను దోచుకుంటున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అన్యాయ చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు మద్దిబోయిన శివ, యూనిట్ ఇన్‌చార్జి ఆళ్ల సీతారామిరెడ్డి, 9వ వార్డు టిడిపి కౌన్సిలర్ అభ్యర్ధి, పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి రాయి పద్మ, బిసిసెల్ పట్టణ కార్యదర్శి శివరాం, వార్డు అధ్యక్షుడు ఒంటిపులి వెంకటరావు, టిడిపిలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొనా న్నరు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్ వచ్చేలా చూడాలి

**- వార్డ్ అడ్మిన్‌లకు మున్సిపల్ ఛైర్మన్ ఆదేశం**

**చిలకలూరిపేట, డిసెంబర్30, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్‌లు వచ్చేలా చూడాలని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని వార్డు సచివాలయ అడ్మిన్‌లను ఆదేశిం చారు. శుక్రవారం పట్టణంలోని 10,19,20 వార్డులకు సంబందించిన సచివాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ సచివాలయ రికా ర్డులను పరిశీలించారు.



వార్డులలో ఆగిపోయిన ఫించన్లు వారికి ఇబ్బంది పడకుండా అర్ధమయ్యేలా వివరించి, పరిశీలించి ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చూడాలని, అదే విధంగా నిలిచిపోయిన పెన్షనర్స్‌కు వివరణ ఇచ్చి తెలియచేయవలసినదిగా ఆడ్మిన్‌లకు తెలిపారు.

## ఎండియు వాహనదారులు కార్డుదారులకు నిత్యావసరాలు సక్రమంగా పంపిణీ చేయాలి

**: తహసిల్దార్ బి సుజాత**

**చిలకలూరిపేట, డిసెంబర్30, ప్రభాతవార్త:** ఎండియు వాహనదారులు కార్డుదారులకు నిత్యావసరాలు సక్రమంగా పంపిణీచేయాలని తహసిల్దార్ బి సుజాత ఆదేశించారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో నెలవారి సమీక్ష సమావేశములలో భాగంగా చిలకలూరిపేట పట్టణం, మరియు రూరల్ ప్రాంతాలలో చౌకధరల దుకాణాదారులు, మరియు ఎండియు ఆపరేటర్లకు సమావేశం



నిర్వహించారు. చౌకదరల దుకాణాదారులు సకాలంలో డిడిలు చెల్లించాలని ప్రజలకు నిత్యావసరాలు సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపూ ్యటి తహసిల్దార్ సివిల్ సప్లయిస్, కారా ్యలయ సిబ్బంది, చౌక ధరల దుకాణాదారులు, ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు నాగబైరు శ్రీహరి భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్30, ప్రభాతవార్త:** సీనియర్ పాత్రికేయుడు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకుడు నాగబైరు శ్రీహరి గురువారం రాత్రి గుండెపోటుతోమృతిచెందారు. కాగా పట్టణంలో నందిపాడు ఉన్న నాగబైరు శ్రీహరి నివాసానికి శుక్రవారం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్, మునిర్‌హసన్ తదితర పార్టీ నాయకులు వెళ్లి శ్రీహరి భౌతికకాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా నవతరం పార్టీ



జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు నాగబైరు శ్రీహరి భౌతిక కాయానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. అదేవిధంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, రిపోర్టర్లు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, పోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు నాగబైరు శ్రీహరి భౌతికకాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలలో 147 మంది కృష్ణవేణి విద్యార్థులు ఎంపిక

**నరసరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** క్యాంపస్ ఇంటర్వ్యూలలో 147 మంది కృష్ణవేణి విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వివరాలను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. కళాశాలలో ఐఈసిఇ సంస్థ క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహించిందన్నారు. 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వారికి జిడి, హెచ్ఆర్ రౌండ్స్ నిర్వహించి ఎంపిక చేశారన్నారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.2.25 లక్షలు వార్షిక వేతనం లభిస్తుందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. అభినందన కార్యక్రమంలో అధ్యాపకులు పల్లె వెంకటేశ్వరరెడ్డి, బాల కోటేశ్వరరావు, సురేష్, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని రాష్ట్రం కోల్పోతుంది

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**రొంపిచర్ల, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** రాష్ట్రం అభివృద్ధిని కోల్పోతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. రొంపిచర్ల మండలంలోని మునమాక, విప్పర్లపల్లి గ్రామాలతో పాటు నరసరావుపేట మండలంలోని రావిపాడు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట కె.రవీంద్ర, కనపర్తి శ్రీను, పార్టీ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ప్రజలకు రోజు రోజుకి భారంగా మారుతున్నాయన్నారు. ప్రభుత్వ పాలన పట్ల ఏ వర్గం సంతోషంగా లేదన్నారు. అభివృద్ధి లేకపోగా సరుకుల ధరలు, పన్నుల భారంతో ప్రజలు కష్టాలపాలవుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రానికి సంక్షేమ ఫలాలు అందాలంటే, అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాలని, అప్పుడే తిరిగి ప్రజలందరికీ మంచి రోజులు వస్తాయని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



## పల్నాడు జిల్లాలో నేర నియంత్రణ : ఎస్పీ

**నరసరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో గణనీయంగా నేరాలను అదుపు చేయగలిగామని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిడ్నాప్ కేసులను వంద శాతం ఛేధించగలిగామన్నారు. మూడు హత్య కేసులు జరిగితే వాటిని ఛేధించామన్నారు. దొంగిలించబడిన ఆస్తి రూ.7.20 లక్షలు కాగా దానిలో రూ.7 లక్షల 14 వేలు రికవరీ చేశామన్నారు. 2022లో జరిగిన 35 కేసుల్లో 32 కేసులు ఛేధించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలు 11 శాతం తగ్గాయన్నారు. ఆస్తి నేరాలలో 74 పైగా కేసులను ఛేధించామన్నారు. లోక్ అదాలత్‌లో 2997 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. 4227 కేసుల్లో 759 మంది ముద్దాయిలకు శిక్ష విధించారని తెలిపారు. బెల్ట్‌షాపులపై 153 కేసులు, 15 మందిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బియ్యం అక్రమ రవాణాలోనూ 39 కేసులు నమోదు చేశామని, ఈ చలానాలో 78,096 కేసులు నమోదు చేసి రూ.కోటి 56 లక్షల 80వేలు జరిమానాగా విధించామని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి వివరించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు బిందుమాధవ్, రామచంద్రరాజు, సి.ఐ.లు ప్రభాకర్, డిఎస్పీ చిన్ని కృష్ణ, డిఎస్పీ విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




## ఇరు కుటుంబాల మధ్య ఘర్షణలో వ్యక్తికి తీవ్రగాయాలు

**మాచర్ల క్రైం, డిసెంబరు 30 ప్రభాతవార్త:** ఇరు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఆరుగురికి గాయాలు కాగా అందులో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మాచర్ల మండలం తాళ్లపల్లిలో జరిగింది. దుస్తులు ఉతికి ఆరవేసేటప్పుడు నీళ్లు పడుతున్నాయని వేముల గోవిందమ్మ, వేముల శ్రీనివాసరావు కుటుంబాల మధ్య శుక్రవారం ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో ఇరు కుటుంబాల వారు పంచాయతీకి నిర్ణయించుకున్నారు. పెద్ద మనిషిగా వచ్చిన దేరంగుల సాంబశివరావు సూచన మేరకు విజయపురిసౌత్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లేందుకు నిర్ణయించుకొని బయలుదేరారు. మార్గమధ్యంలో వీరి మధ్య మాటామాటా పెరిగి రాళ్లు రువ్వుకున్నారు. ఈ సంఘటనలో మొత్తం ఆరుగురికి గాయాలు కాగా దేరంగుల సాంబశివరావుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సాంబశివరావును మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దీనిపై విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## మున్సిపల్ సాధారణ సమావేశం

**మాచర్ల, డిసెంబరు 30 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. పట్టణంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి అజెండాలో 9 అంశాలను నమోదు చేయగా ఏకగ్రీవంగా ఆమోదించారు. కాగా గడియార స్తంభం వద్ద ఉన్న పురపాలక సంఘం దుకాణాలు డిపాజిట్ రూ. 2 లక్షల దాకా ఉండడంతో ఆ దుకాణాలను తీసుకునేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, రూ. 75 వేలకు తగ్గించాలని కౌన్సిలర్ సుబాని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, రామాంజిరెడ్డి, పోలా శ్రీనివాసరావు, షేక్ కరిముల్లా, కమిషనర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.



## మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యాన వస్త్ర, అన్నదానం

**వెల్దుర్తి, డిసెంబరు 30 ప్రభాతవార్త:** మండలంలోని శిరిగిరిపాడులో నరసమ్మ చర్చిలో హైవే రోడ్డు



వలస కార్మికులు సుమారు 30 మందికి మదర్ థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యాన వస్త్ర, అన్నదానం నిర్వహించారు. సేవా సమితి సభ్యులు రాయనూతల ఎల్లోరమ్మ, చాట్ల వెంకమ్మ, కొమ్ము కోటేశ్వరరావు సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంధుగుల చంద్రయ్య, జక్కిరెడ్డి మర్రెడ్డి, తుమ్మా మర్రెడ్డి, కొణతం ఈశ్వరరెడ్డి, బొబ్బా నాగిరెడ్డి, జక్కిరెడ్డి చిన్నపురెడ్డి, యరబోతుల ఏడుకొండలు, కుర్రి పున్నారెడ్డి, గాదె కిరీటిరెడ్డి, మోరా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మస్తఫా ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన వెంకటరామిరెడ్డి

**మాచర్ల, డిసెంబరు 30 ప్రభాతవార్త:** పట్టణంలోని బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ముస్తఫా ఫ్యామిలి రెస్టారెంట్‌ను వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల బాజి, ముస్తఫా, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, సుభాని, కరిముల్లా ు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు బాసటగా ప్రభుత్వ పథకాలు

**కారంపూడి, డిసెంబరు 30 ప్రభాతవార్త:** పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం బాసటలు వేసి వారి సంక్షేమం కోసం కృషి చేస్తోందని ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కారంపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం, పెదకొదమగుండ్లలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక విద్యనందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్నారన్నారు. విద్యార్థులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. నాడు-నేడు పనుల కింద పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలు వర్తింపజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ షఫి, సర్పంచ్ మేకపోతు శ్రీనివాసరెడ్డి, ఎంఈవో నాగయ్య, హెచ్ఎం ఎం శ్రీనివాసరావు, ఎంపీటీసీ వేముల పద్మ లింగయ్య, ప్రిన్సిపాల్ మణిపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అజయ్‌పాల్ పాల్గొన్నారు.



## హీరాబెన్‌మోడి మృతికి బిజెపి సంతాపం

**దుర్గి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** భారత ప్రధాని నరేంద్రమోడి మాతృమూర్తి హీరాబేన్ మోడి మృతి పట్ల దుర్గి బిజెపి నాయకులు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో హీరాబెన్ మోడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కా సీతారామయ్య, పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు వారణాసి నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా నాయకులు నాగెండ్ల మరియదాసు, యువమోర్చా అధ్యక్షులు ఆకుల పవన్, ఓబీసి మోర్చా నాయకులు తుపాకుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

**దుర్గి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** దుర్గి జెయంజె వృద్ధాశ్రమంలో వృద్దులకు శుక్రవారం పండ్లు, రొట్టెలు పంపిణీ జరిగింది. జాతీయ వినియోగదారుల సేవాహక్కుల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని ఆ సంఘం అధ్యక్షులు గందె ఏడుకొండలు అధ్యక్షతన ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఏ వస్తువు కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లులు పొందాలన్నారు. వినియోగదారులు మోసానికి గురైతే వినియోగదారుల సేవా సంఘం ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చన్నారు. వృద్ధాశ్రమంలోని వృద్దులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కటకం చిన్నవెంకటయ్య, గ్రామ సర్పంచ్ శాంత రమేష్, కటకం వెంకటప్పయ్య, ఎల్లెబోయిన గోపాల్, శ్రీరాం కాశీబాబు, వెంకటరెడ్డి, సైదారెడ్డి, యలమందారెడ్డి, సంఘ సభ్యులు బొల్లెదుల సుధాకర్, అరిగెల ఏడుకొండలు, పులిమెల వెంకయ్య, షేక్ వలిసాహెబ్, వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




## ఏళ్ళ తరబడి అధ్వాన్నంగా ఉన్న రోడ్డు మరమ్మత్తులు

**పెదకూరపాడు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని 5వ వార్డు సమీపంలో ఏళ్ళ తరబడి పిచ్చి మొక్కలు మొలచి రోడ్డు మొత్తం పూడుకుపోయి ఉన్న రోడ్డును ఎమ్మెల్యే సొంత జేసిబితో ఉచితంగా సైడ్ కాలువ తీసి రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు మెంబర్ మహమ్మద్ ఆలీ దగ్గరుండి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో మాట్లాడి సి.సి.రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కోట మాకు ఇంటి ఎదురు రోడ్డును సి.సి.రోడ్డుకు ఏర్పాటు చేయాలని ఆ వీధిలోని ప్రజలు కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని మహమ్మద్ ఆలీ తెలిపారు.



## తెలుగుదేశం పార్టీ సమావేశం

**క్రోసూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు షేక్.బాషా నాయకత్వంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుండి ప్రారంభం కానున్న లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని నిర్ణయించారు. క్రోసూరు మండలం నుండి పాదయాత్ర విజయవంతం చేసేందుకు సంఘీభావం తెలుపుతున్నట్లు ఏకగ్రీవంగా తెలియజేశారు. అదే విధంగా కందుకూరు పట్టణంలో ఎనిమిది మంది చంద్రబాబు సభలో మృతిచెందడం పట్ల వారు సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు యోహాను, కృష్ణారావు, బాషా, కాశీ, వెంకటరావు, సతీష్, రవికుమార్ పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పరామర్శ

**క్రోసూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శుక్రవారం పరామర్శించారు. క్రోసూరు గ్రామంలో బత్తుల గోవిందు భార్య బత్తుల సుబ్బరాజ్యలక్ష్మి (80) గుండెపోటుతో మరణించారు. వారికి నలుగురు మగ సంతానం, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న కొమ్మాలపాటి శ్రీధర్ హైదరాబాద్ నుండి ఫోన్‌లో పరామర్శించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ నాయకులు బాషా, సలాం, సాంబయ్య, సతీష్, యోహాను, సూరయ్య, వెంక ట్రావు, పాపారావు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి వై.వి.ఆంజనేయులు పరామర్శ

**రాజుపాలెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామ టిడిపి నాయకులు సులగా వెంకట అప్పారావు తండ్రి సులగా నాగేశ్వరరావు క్యాన్సర్‌తో గత కొంతకాలంగా బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు వారి స్వగృహానికి వెళ్ళి నాగేశ్వరరావును పరామర్శించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని క్యాన్సర్‌ను జయించి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఇనిమెట్ల గ్రామ మాజీ సర్పంచ్ నడింపల్లి పాపారావు స్వగృహానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని గ్రామంలో, మండలంలో పార్టీకి పూర్వ వైభవం కోసం కృషి చేయాలని వారికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, శనగపూల నరసింహారావు, నల్లమోతుల వాసు, కనడం వెంకట్రావు, సులగా అప్పారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు సులగా వెంకట్రావు, దుడ్డు అప్పారావు, కస్తాల దాసు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర కానుకగా అర్హులకు పింఛన్లు

**క్రోసూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** నూతన సంవత్సర కానుకగా అర్హులకు పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు ఎంపిడిఓ శివరామయ్య శుక్రవారం తెలియజేశారు. సామాజిక భద్రత భరోసా కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో పింఛన్లు ముఖ్యమైనవన్నారు. ప్రతి ఏడాది విడతల వారీగా పింఛన్ మొత్తాన్ని పెంచుతున్నారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.2750లు ప్రతి అవ్వ, తాత అందుకోబోతున్నారని తెలియజేశారు. ఇటీవల జరిపిన సర్వేలో కొంత మందిని అనర్హులుగా గుర్తించి వారికి తగిన సమయం ఇచ్చి సరైన ధృవపత్రాలు సమర్పించాలని కోరామన్నారు. సరైన ధృవపత్రాలు ఉంటే తిరిగి పింఛన్ ఇస్తామన్నారు. క్రోసూరు మండలంలో 273 నూతన పింఛన్లు మంజూరైనట్లు ఎంపిడిఓ శివరామయ్య తెలియజేశారు.



## ఏపి ఎన్జీవోస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి అంబటి

**సత్తెనపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** ఏపి ఎన్జీవోస్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం వైకాపా కార్యాలయంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షులు పెండెం మణిరావు, అంబేద్కర్, వెస్లీ, రవిచంద్ర, సత్యనారాయణ, నటరాజు, షరీఫ్, శ్రీనివాస్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## కృష్ణానదిపై బ్రిడ్జి, అమరావతి టూ బెల్లంకొండ రహదారికి ఎమ్మెల్యే కృషి

**క్రోసూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** కృష్ణానదిపై బ్రిడ్జి, అమరావతి టూ బెల్లంకొండ రహదారికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కృషి చేస్తున్నారని మోడల్ స్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ రాచమంటి హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలను కలుపుతూ సుమారు రూ.148.95 కోట్ల వ్యయంతో సింగిల్ లైన్ రహదారిని రెండు లైన్లుగా నంబూరు శంకరరావు నిర్మించనున్నట్లు తెలిపారు. మాదిపాడు వద్ద కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.70 కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు. త్వరలో టెండర్ల ప్రక్రియ ముగించి నిర్మాణ దిశగా అడుగులు వేస్తున్నామని హనుమంతరావు తెలియజేశారు.



## నేడు డయల్‌యువర్ డిఎం

**సత్తెనపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** నేటి మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు డయల్‌యువర్ డిఎం కార్యక్రమం జరుగుతుందని డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ శుక్రవారం తెలిపారు. సత్తెనపల్లి, పరిసర ప్రాంత ప్రయాణికులు తమ విలువైన సలహాలు, సూచనలు, సమస్యలు ఉంటే 9959225429కు తెలియజేయాలని కుమార్ తెలియజేశారు.

## క్రోసూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**క్రోసూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** క్రోసూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాటు పడుతున్నారని తెలిపారు. 1వ సచివాలయ పరిధిలో గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో మూడేళ్ళలో అందిన సంక్షేమాన్ని, గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించామని తెలియజేశారు. సంక్షేమ వివరాలతో కూడిన కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో తాము మూడేళ్ళలో నిర్వహించిన అభివృద్ధిలో, సంక్షేమంలో కనీసం పది శాతం కూడా చేయలేదన్నారు. తమ ప్రభుత్వ పాలనలో అందిస్తున్న మంచిని ప్రజలందరూ గుర్తించి దీవెనలు ఇవ్వాలన్నారు. నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు వస్తున్నాయని ఈ సందర్భంగా నంబూరు శంకరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వృద్ధులకు అన్నదానం

**సత్తెనపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** మండలంలోని ఇరుకుపాలెం గ్రామానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయుడు బొప్పూడి వెంకట్రాయుడు 17వ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె డాక్టర్ చిరుమామిళ్ళ శ్రీదేవి పట్టణంలోని మొల్లమాంబ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కార్యవర్గ సభ్యులు కంభాల ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు, కె.బీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందిస్తా : ఎమ్మెల్యే శంకరరావు

**క్రోసూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు అందిస్తామని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులో రూ.1.49 కోట్లతో జలజీవన్ మిషన్‌లో చేసే పనులకు శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జలజీవన్ మిషన్‌తో సురక్షిత త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేస్తామన్నారు. అధికారులు నాణ్యతలో రాజీ పడవద్దని కోరారు. ఇప్పటివరకు సుమారు రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కోసం సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు విజ్ఞప్తి చేశారు.



## బడుగు జీవులకు భరోసా అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** పిడికెడు మెతుకుల కోసం బ్రతుకుపోరు సాగించే బడుగు జీవులకు భరోసానే అన్న క్యాంటీన్ అని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో యలమంచిలి ఫౌండేషన్ నిర్వహణలో ఎన్టీఆర్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ శుక్రవారానికి వంద రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పేదలకు పట్టెడన్నం పెట్టాలని అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా అభాగ్యులకు మధ్యాహ్న సమయంలో ఆకలి బాధలు తీరుస్తున్నామన్నారు. ప్రతిరోజు అన్నం వడ్డిస్తున్న తెలుగు తమ్ముళ్ళకు ఆంజనేయులు శాలువా కప్పి చిరు జ్ఞాపికను అందజేసి సత్కరించారు. అంతకముందు కందుకూరులో జరిగిన ఘటనలో మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భీమినేని వందనాదేవి, చౌటా శ్రీనివాసరావు, కటకం రామకృష్ణ, ఆళ్ళ సాంబయ్య, ఆళ్ళ అమరేశ్వరరావు, కౌన్సిలర్లు మేరీగ్రేస్, జానీబాషా, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





తల్లి కన్నుమూసిన బాధను దిగమింగుతూ

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

**గాంధీనగర్, డిసెంబరు 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి హీరాబెన్ శుక్రవారం తెల్లవారు జామున కన్నుమూశారు. ఆమె వయస్సు 100 సంవత్సరాలు. శ్వాస సంబంధిత ఇబ్బందులతో ఆమె ఇటీవలే అహ్మదాబాద్‌లోని యుఎన్ మెహతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో అడ్మిట్ అయ్యారు. చికిత్స తీసుకుంటోన్న సమయంలో ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ, ఆ తర్వాత విషమించింది. డాక్టర్లు అత్యాధునిక వైద్య చికిత్సను అందించినప్పటికీ, ఫలిలం లేకపోయింది. తల్లి మరణవార్త తెలిసిన వెంటనే మోడీ గాంధీనగర్‌కు చేరుకున్నారు. ఆసుపత్రి నుంచి పార్థివ దేహాన్ని గాంధీనగర్‌లోని రైసాన్ నివాసానికి తరలించారు. నివాళి అర్పించిన అనంతరం అంత్యక్రియలను చేపట్టారు. స్వయంగా తల్లి పాడేను మోశారు మోడీ. గాంధీనగర్‌లోని శ్మశానవాటికలో చితికి నిప్పటించారు. మోడీ సోదరుడు, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ, కేబినెట్ మంత్రులు, అతి కొద్ది మంది సన్నిహితులు హీరాబెన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం అహ్మదాబాద్‌కు బయలుదేరి వెళ్లారు మోడీ. శుక్రవారం నిర్వహించాల్సిన అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో వందేభారత్ రైలును ప్రారంభించారు. వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, గవర్నర్ సివి ఆనంద, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. బెంగాల్‌లోని హౌరా నుంచి న్యూజల్‌పాయ్ గుడి మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవలు అందుబాటులోకి రానున్నాయి. మొత్తం 564 కిలోమీటర్ల దూరాన్ని ఇకపై 7 గంటల 45 నిమిషాల్లోనే చేరుకోవచ్చు. వందేభారత్ రైలు రాకతో ప్రయాణికులకు మూడు గంటల సమయం ఆదా కానుంది. ఈ మార్గంలో బర్సోయ్, మాల్డా, బోల్పూర్ స్టేషన్లలో రైలు ఆగుతుంది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దేశంలోనే అత్యంత వేగంగా ప్రయాణిస్తాయి. వీటిలో ప్రయాణికులకు అత్యాధునికి సదుపాయాలు కల్పిస్తున్నారు. సాధారణ ప్రయాణికులతో పాటు పరిశ్రమలకు చెందినవ్యక్తులు, ఉత్తర బెంగాల్, సిక్కింలోని హిమాలయాలకు చేరుకునే పర్యాటకులు వందేభారత్ రైలులో ప్రయాణించనున్నారు. ఇందులో మొత్తం 16 బోగీలుంటాయి. ఇద్దరు డ్రైవర్లు ఉంటారు.

మోడీ పర్యటనలో దీదీ అలక..

# వేదికపైకి వెళ్లని బెంగాల్ సీఎం



**కోల్‌కతా, డిసెంబరు 30:** పశ్చిమ బెంగాల్‌లో తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ పట్టాలెక్కింది. హౌడా-న్యూజల్‌పయ్‌గురి మధ్య నడిచే ఈ రైలును ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమానికి ముందు హౌడా రైల్వే స్టేషన్‌లో హైడ్రామా నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసహనానికి గురై వేదికపైకి వెళ్లేందుకు నిరాకరించారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవం నిమిత్తం రైల్వే స్టేషన్‌కు వచ్చిన ప్రజల్లో కొంతమంది ఓ వర్గానికి మద్దతుగా గట్టిగా నినాదాలు చేశారు. దీంతో దీదీ అసహనానికి గురయ్యారు. రాష్ట్ర గవర్నర్ సివి ఆనంద బోస్, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆమెకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా అది ఫలించలేదు. వేదికపైకి వెళ్లబోనంటూ అలకబూనిన మమత కింద ప్రేక్షకుల మధ్యలో కూర్చుని కనిపించారు. ప్రధాని మాతృమూర్తి హీరాబెన్ మరణించడంతో ఆయన ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరైన విషయం విదితమే. తల్లిని కోల్పోయిన బాధను దిగమింగుకుని మోడీ తిరిగి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన తర్వాత ఆయన మాట్లాడుతూ బెంగాల్ రాలేకపోయినందుకు ప్రజలకు క్షమాపణలు తెలిపారు. ఈ సందర్భంగా హీరాబెన్ మృతి పట్ల మమతా బెనర్జీ విచారం వ్యక్తం చేశారు. ప్రధానికి ధైర్యం చెప్పారు.

# ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా 120 మిస్సైళ్లతో భారీ విధ్వంసం

**కీవ్, డిసెంబరు 30:** ఉక్రెయిన్‌పై మరోసారి విరుచుకుపడింది రష్యా. గంట సమయంలో 120 మిస్సైళ్లను ప్రయోగించింది. అంటే నిమిషానికి రెండు మిస్సైళ్ల చొప్పున ఉక్రెయిన్‌పై పుతిన్ సేనలు ప్రయోగించాయి. ఈ దాడుల్లో భారీ నష్టం జరిగింది. ఉక్రెయిన్‌లోని కీవ్, ఒడెసాతో పాటు లీవ్ తదితర నగరాలపై రష్యా సైన్యం భీకర దాడులు చేసింది. రష్యా దాడుల కారణంగా ఉక్రెయిన్ రాజదాని కీవ్‌లో చాలా చోట్ల కరెంట్ సరఫరా నిలిచిపోయింది. కీవ్‌లో సగం జనం కరెంట్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖేర్సన్ నగరంపై కూడా 33 క్షిపణులను ప్రయోగించింది రష్యా. తాజా దాడులతో ఇరుదేశాల మధ్య చర్చలు జరుగుతాయన్న వార్తలకు ఫుల్‌స్టాప్ పడినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు. తాజా దాడులకు రష్యా అధునాతన డ్రోన్లను వినియోగించినట్లు తెలుస్తోంది. రష్యా తాజా దాడుల్లో కీవ్‌లో ముగ్గురికి గాయాలయ్యాయి. 13 యేళ్ల బాలికకు కూడా క్షిపణిదాడిలో గాయాలయ్యాయి. రష్యా దాడుల్లో పరిశ్రమలతో పాటు చాలా మౌలిక వసతులకు డ్యామేజ్ జరిగినట్లు ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. ఖర్కీవ్, ఒడెశా, ల్వీవ్, జైటోమిర్ నగరాలు క్షిపణి దాడులతో దద్దరిల్లిపోయాయి. అన్ని దిక్కుల నుంచి ఒకేసారి రష్యా క్షిపణి దాడులు చేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. గగనతలం నుంచి, సముద్రం నుంచి క్షిపణులను భారీ సంఖ్యలో ఆత్మాహుతి డ్రోన్లను ఈ దాడులకు వినియోగించారు. రష్యా తాజా దాడులతో ప్రజలు బంకర్లలో ఆశ్రయం తీసుకోవాలని ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేసింది ఉక్రెయిన్. మైకలోవ్‌లో ఐదు క్షిపణులను ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కూల్చివేశారు. రష్యా మరిన్ని దాడులు చేసే అవకాశముందని ఉక్రెయిన్ రక్షణశాఖ హెచ్చరికలు జారీచేసింది.



హిజాబ్ వ్యతిరేక ఆందోళనకారుల్లో

# 100 మందికి మరణశిక్ష

**నార్వే, డిసెంబర్ 30:** హిజాబ్ వ్యతిరేక నిరసనల్లో పాల్గొన్న 100మందికి మరణశిక్ష విధించినట్లు ఇరాన్ మానవ హక్కుల సంస్థ(ఐహెచ్ఆర్) తెలిపింది. వీరిలో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారని పేర్కొంది. మరణశిక్ష భయాన్ని ఎదుర్కొంటున్నవారి సంఖ్య మరింత ఎక్కువగా ఉండే అవకాశముందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అలాంటి హెచ్చరికలు ఎదుర్కొంటున్నవారి కుటుంబసభ్యులు నోరెత్తకుండా అధికారులు కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారని పేర్కొంది. నార్వే కేంద్రంగా పని చేస్తున్న ఐహెచ్ఆర్ విడుదల చేసిన నివేదిక ప్రకారం మరణశిక్ష బాధితులు తమ సొంత న్యాయవాదిని నియమించుకునేందుకు, న్యాయ విచారణకు అవకాశం కూడా లేకుండా చేశారు. నేరం చేశామని బాధితుల చేత ఒప్పించేందుకు చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ఇటీవల మొహ్‌సెన్ షేకరీ, మజిద్రెజా రహ్నావార్డ్ అనే ఇద్దరు పురుషులను ఉరితీశారు. వీరు దైవానికి వ్యతిరేకంగా శత్రుత్వంతో వ్యవహరించారని, జాతీయ భద్రతకు విఘాతం కలిగించారని ఆరోపిస్తూ మరణశిక్ష అమలు చేశారు.
వీరి ఉరిశిక్షను ఆందోళనకారులు తీవ్రంగా ఖండించారు. అలాంటి బాధితులను కలిసి మాట్లాడే అవకాశం కల్పించాలని మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఆంగ్‌శాన్ సూకీకి మరో ఏడేళ్లు జైలుశిక్ష

ఖరారు చేసిన సైనిక కోర్టు



**నేపీథా, డిసెంబర్ 30:** మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమ నాయకురాలు ఆంగ్‌సాన్ సూకీకి ఆ దేశ సైనిక కోర్టు మరో ఏడేళ్ల జైలుశిక్ష విధించింది. ఆమెపై శుక్రవారం ముగిసిన అవినీతి కేసులో ఐదు నేరారోపణలు ఉన్నాయి. ఆమెపై నమోదైన చివరి క్రిమినల్ కేసు ఇదేనని తెలుస్తోంది. గతంలో ఆమెపై ఏడు అవినీతి కేసుల్లో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఇప్పటికే 26 ఏళ్ల జైలుశిక్షను సైనిక కోర్టు ఖరారు చేసింది. తాజా తీర్పుతో ఆమె మొత్తం 33 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభవించాలి. ఆమె నేతృత్వంలోని రాజకీయ పార్టీ గత ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా..2021 ఫిబ్రవరిలో సైన్యం ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసి, సూకీని జైలుపాలు చేసింది. సైనిక ప్రభుత్వం అధికారం చేజిక్కించుకున్ననాటి నుంచి ఆమెపై పలు క్రిమినల్ కేసుల్లో విచారణలు జరిగాయి. తాజా విచారణలో ఆమెపై ఐదు నేరారోపణలు చేశారు. చట్టవిరుద్ధంగా వాకీటాకీలు దిగుమతి చేసుకున్నారని, కొవిడ్ ఆంక్షల్ని ఉల్లంఘించారని, అధికార రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించారని, దేశద్రోహానికి పాల్పడ్డారని, హెలికాప్టర్ కొనుగోలు చేశారని సైనిక కోర్టు నిర్ధారించింది.

# కొత్తయేడాది జనవరి మొత్తం జి20 సదస్సుల నిర్వహణ పదినగరాల్లో అంతర్జాతీయ సదస్సులకు ఏర్పాట్లు




**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** జి20 కూటమి సమావేశాలు ఏడాది పొడవునా నిర్వహించేందుకు భారత్ చేస్తున్న కృషిలోభాగంగానే జి20కి అధ్యక్షస్థానంలో కొత్త సంవత్సరం జనవరి మొత్తం వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంద్రం నిర్ణయించింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈకార్యక్రమాలు, కార్యగోష్ఠులు నిర్వహించేందుకు నిర్ణయించింది. మరికొన్ని వర్చువల్ సమావేశాలు కూడా ఉంటాయి. విభిన్న రంగాలకు సంబంధించి దేశంలోని విభిన్న ప్రాంతాల్లో ఈకార్యక్రమాలు జరుగుతాయి. కోల్‌కత్తానగరంలో మొట్టమొదటి అంతర్జాతీయ సమావేశం నిర్వహిస్తారు. ఆర్థిక సమిళిత భాగస్వామ్యంపై జనవరి 9, 11 తేదీల్లో కోల్‌కత్తాలో సదస్సు జరుగుతుంది. అలాగే ఆరోగ్యవిభాగానికి సంబంధించి తిరువనంతపురంలోను, చెన్నైలో విద్యారంగంపైనా సదస్సులు జరుగుతాయి. గువాహతిలో సుస్థిర ఆర్థికవ్యవస్థపై అభిప్రాయాలుకోరుతూ సదస్సుజరుగుతుంది. ఇక ఛండీఘర్‌లో అయితే ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమాలపై సమావేశం నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి ప్రతినిధిబృందాలకు భద్రతా పూర్వకమైన ఏర్పాట్లు, వసతి వేదిక వంటివి చకచకా ఎంపిక చేస్తున్నారు. ఇండోనేసియా తరహాలో కాకుండా భారత్‌లో నిర్వహించే జి20 కార్యక్రమాలు కేంద్రీకృత వ్యవస్థలో నిర్వహిస్తారు. సమావేశాలు, సదస్సుల సందర్భంగా విదేశీ ప్రతినిధులు దేశంలోని విభిన్న ప్రాంతాలు కూడా పర్యటిస్తారు. ఈ పర్యటనలు కూడా భారత పర్యాటక రంగం వృద్ధికి దోహదం చేస్తాయని అంచనా. జనవరి నెలలో 17,18 తేదీల్లో డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై వర్చువల్ సమావేశాలు నిర్వహిస్తారు. ఈ సదస్సులోనే అత్య ధికసంఖ్యలో ప్రతినిధులు పాల్గొం టారని అంచనా. ప్రత్యక్ష సదస్సులు దేశంలోని కోల్‌కత్తా, పూనె, తిరువ నంతపురం, భోపాల్, గాంధీనగర్, గువాహతి, హైదరాబాద్, పుదుచ్చేరి, చండీఘర్, చెన్నై నగరంల్లో జరుగుతాయి. ప్రత్యేకంగా నియమించిన చెఫ్‌లు వండే విభిన్న రుచులను కూడా విదేశీ అతిథులు ఆస్వాదించేవిధంగా వారికి అందుబాటులో ఉంచుతారని కేంద్రం ప్రకటన విడుదలచేసింది. ఈ వేదికలు, కేంద్రాలను భద్రతాపరమైన సమస్యల కారణంగా అత్యంత గోప్యంగా ఉంచుతున్నారు.

# గురువాయూర్ ఆలయ ఆస్తుల విలువలు అంచనా కష్టమే!

**తిరువనంతపురం, డిసెంబరు 30:** దేశంలో ఏ ఆలయానికి అత్యధిక ఆస్తులు ఉన్నాయన్న చర్చకు వస్తే వెంటనే గుర్తుకు వచ్చేది కేరళలోని అనంతపద్మనాభ స్వామి ఆలయం. అలాగే ఎన్నో ఆలయాలు అధిక ఆదాయాలను కలిగి ఉన్నాయి. తాజాగా కేరళలోని మరో ఆలయ ఆస్తుల విలువ అందరిని ఆకర్షిస్తోంది. వివిధ ఆలయాలకు భక్తులు ఇచ్చిన ఆస్తుల విలువ చాలా దేవాలయాలకు అధికంగా ఉంటుంది. సాధారణంగా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయం ఏమిటంటే చాలా మంది వెంటనే చెప్పేదిది తిరుమల వెంకన్న. ఇదే సమయంలో అధిక ఆస్తులు గల చిన్న ఆలయాలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం ఇదే జాబితాలో కేరళలోని త్రిసూర్ జిల్లాలోని ప్రముఖ గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయానికి సైతం వందల కోట్ల ఆస్తులు ఉన్నట్లు వెల్లడయింది. ఆర్టీఐ ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయానికి వివిధ బ్యాంకుల్లో రూ.1,737 కోట్ల నగదు డిపాజిట్లు, 271 ఎకరాల భూములు ఉన్నట్లు ఎంకె.హరిదాస్ అనే భక్తుడు దాఖలు చేసిన సమాచార హక్కు చట్టం దరఖాస్తుకు అధికారులు సమాధానం ఇచ్చారు. భద్రతా కారణాల రీత్యా స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలు, బంగారం, వెండి, తదితర ఆభరణాల వివరాలు, భూముల విలువలను అధికారులు వెల్లడించ లేదు.



శతాబ్దాల చరిత్ర కలిగిన గురు వాయూర్‌లో శ్రీమహా విష్ణువు శ్రీకృష్ణుడిగా పూజలు అందు కుంటున్నాడ. దేశం నలుమూలల నుంచి భక్తులు ఈ ఆలయానికి భారీగా తరలివస్తుంటారు. ఆర్టీఐ ద్వారా వెల్లడించిన వివరాల ప్రకారం ఆలయానికి 271.0506 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి విలువను మాత్రం వెల్లడించలేదు. వివిధ బ్యాంకుల్లో రూ.1,737,04,90, 961 నగదు ఉంది. అయితే పినరయి విజయన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత 2016 నుంచి కేరళ ప్రభుత్వం నుంచి ఆలయానికి ఆర్థిక సాయం అందడం లేదని పేర్కొంది. ఈ విషయంలో హైకోర్టు ఆదేశించినప్పటికీ 2018,19 వరదల తరువాత ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించిన 10 కోట్ల రూపాయలను దేవస్థానం ఇంకా స్వీకరించలేదని స్పష్టం చేసింది. మరోవైపు ఆలయ అభివృద్ధి, భక్తుల సంక్షేమం విషయంలో దేవస్థానం నిరంతరం నిర్లక్ష్యం వహించడం వల్ల ఈ వివరాలను ఆర్టీఐ ద్వారా కోరాల్సి వచ్చిందని హరిదాస్ తెలిపారు. దేవాలయంలో భారీ బ్యాంకు డిపాజిట్లు, ఇతర ఆస్తులు ఉన్నాయని, ఇప్పటికీ గురువాయూర్ ఆలయ అభివృద్ధికి, భక్తులకు ప్రభుత్వం ఏమి చేయడం లేదని హరిదాస్ పేర్కొన్నారు. ఆలయం సమీపంలో యాజమాన్యం ఆసుపత్రి నడుపుతోందని, కానీ దాని పరిస్థితి, నిర్వహణ దయనీయంగా ఉందని ఆరోపించారు. ప్రసాదం పంపిణీ విషయంలో దేవస్థానం పై హరిదాస్ విమర్శలు చేశారు. రోజువారీ కైంకర్యాలు, నివేదనలకు అవసరమైన పూల కోసం తోటను పెంచడానికి కూడా విముఖత వ్యక్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# డిఎంకె ఎంపి హత్య కుటుంబసభ్యుల పనే!

**చెన్నై,డిసెంబరు 30:** డిఎంకె ఎంపి మస్తాన్ మరణం హత్యవల్ల జరిగిందేనని తమిళనాడు పోలీసులు నిజాలు రాబట్టారు. పదిరోజుల తర్వాత డిఎంకె ఎంపి మృతికి సంబంధించిన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈనెల 22వ తేదీ మస్తాన్ త్రిచీకి వెళుతుండగా ఆయనకు ఛాతిలో నొప్పి వచ్చిందని, సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి హుటా హుటిన వెళ్లి చికిత్సకు చేరాడని పోలీసులు గుర్తించారు. కాంచీపురం ఆసుపత్రిలో చికిత్సకు చేరిన వెంటనే ఆతడు చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన మరణించిన వెనువెంటనే ఆతని కుమారుడు పలు అనుమానాలు వ్యక్తంచేస్తూ గుడువంచేరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసారు. అనుమానాస్పద మృతి కింద కేసును రిజిస్టరుచేసి పోస్టుమార్టం కూడా నిర్వహించినపోలీసులు ఈకేసుకు సంబంధించిన క్లూ రాబట్టారు. పోస్టుమార్టం నివేదికలో మృతదేహంపై గాయాలు ఉన్నట్లు గుర్తించారు. మస్తాన్‌కు ఆయన కుటుంబసభ్యులతో కొన్ని ఆర్థికపరమైన సమస్యలున్నాయి. దీనితో వారంతా కలిసి ఆతనితో ఘర్షణకు దిగి దాడిచేయడంవల్లనే చనిపోయినట్లు తేలింది. ఆతని కుటుంబసభ్యులు వరుసకు అల్లుడు అయ్యే వ్యక్తి మరికొందరు మస్తాన్‌ను సొమ్ములు డిమాండ్‌చేస్తూ హింసించారని కొన్నేళ్లక్రితం మస్తాన్‌కు ఇచ్చిన సొమ్ము ఇవ్వాల్సిందేనంటూ వారు ఘర్షణపడి దాడిచేసారు. దీనితో వారు కొట్టిన దెబ్బలకు మస్తాన్ స్పృహకోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. వెనువెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. అంతేకాకుండా మస్తాన్‌ను పీకపిసికి చంపి ఉంటారని కూడా పోలీసులు అనుమానించారు. ఈకేసులో స్థానిక పోలీసులు ఇమ్రాన్, సుల్తాన్, నసీర్, తౌఫీక్, డ్రైవర్ లోకేష్‌లను అరెస్టు చేసారు. దర్యాప్తులో మస్తాన్‌డ్రైవర్ కొంత నాటకం ఆడినట్లు తెలుస్తోంది. మస్తాన్‌కు ఛాతిలోనిఒప్పి వచ్చిందని డ్రైవర్‌లోకేష్ బుకాయించినట్లు తేలింది. తనకుమారుడి పెళ్లి ఆహ్వానాలు పంపిణీచేసిన తర్వాత చెన్నైనుంచి మస్తాన్ తిరుగు ప్రయాణం అయ్యాడు. పార్టీలో క్షేత్రస్థాయినుంచి అంచలంచెలుగా ఎదిగి ఎంపిస్థాయికి వచ్చిన వ్యక్తి మస్తాన్ అని ముఖ్యమంత్రి స్టాలిన్ సంతాపం ప్రకటించారు. డిఎంకె మైనార్టీ విభాగంలో మస్తాన్ మంచి పనితీరు చూపించారని ఇఫ్తార్ విందులు ఏర్పాటుచేసి అందరికీ మరింత చేరువయ్యారని అన్నారు.



# ఇజ్రాయెల్ ప్రధానిగా మళ్లీ నెతన్యాహు



**జెరూసలేం, డిసెంబరు 30:** ఇజ్రాయిల్ ప్రధానిగా మరోసారి బెంజమిన్ నెతన్యాహు ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం దేశ పార్లమెంటులో నిర్వహించిన ఓటింగ్‌లో ఆయన పార్టీకే మెజారిటీ రావడంతో మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు జరిగిన ఓటింగ్‌లో 20 సభ్యులలో 63 మంది మద్దతు ఆయనకు లభించింది. దీంతో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నెతన్యాహు కొద్ది సేపటికే ప్రమాణ స్వీకారం చేశారు. పలు మిత్ర పక్ష పార్టీలతో కూటమిగా ఏర్పడి ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఇప్పటికే నెతన్యాహు అత్యధిక కాలం ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తిగా ఉన్నారు. 'దేశం అంతం, ప్రజాస్వామ్యం గురించి ప్రతిపక్షాల నిరంతర కేకలు నేను వింటున్నాను' అని ప్రమాణ స్వీకానికి ముందు పార్లమెంటులో పోడియం వద్ద ఆయన అన్నారు. ఆయన ప్రసంగానికి విపక్షాలు పదేపదే అంతరాయం కలిగించాయి.

# రికవరీలు మెరుగవుతున్నా తప్పని కొత్తకేసులు

66.42కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు

66.94 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో వ్యాక్సిన్ సక్రమంగా అందకపోవడంతో మరింతగా ప్రజలు సమస్యలెదుర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 66.42 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.94 లక్షలమందిచనిపోయారు. మరో 40,252 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13 కోట్లమంది ఇప్పటికీ వ్యాక్సిన్ అందక సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.80 లక్షలమందిచనిపోయారు. మరో 7553 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.69 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 390 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.13 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.78 లక్షలమందిచనిపోయారు. మరో 9668 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.68 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.12 లక్షలమంది చనిపోయారు.
మరో 11,671 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.19 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.68 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.41 లక్షలమందిచనిపోయారు. మరో 10,341 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.43కోట్లవరకూ ఉన్నాయి. మరో 11.99 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తంకరోనా బాధితులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,781 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.36 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 23,363 మందిచనిపోయారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 243, మృతి ఒక్కరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,78,158

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 243 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,78,158కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,850 మంది కోలుకోగా 3552మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,699కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,615కి చేరగా,79,88,030మంది వరకు కోలుకున్నారు. 1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,28,304కి చేరింది. అందులో 67,55,360మంది కోలుకున్నారు. 71,552మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,949కి చేరింది.అందులో 40,30,335మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,401కి చేరింది.అందులో 35,56.284 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# గుజరాత్‌లో నెలకు 45 మంది మహిళలపై లైంగిక దాడి

లోక్‌సభలో హోంశాఖ నివేదిక

**అహ్మదాబాద్, డిసెంబరు 30:** మహిళల భద్రతకు గుజరాత్ స్వర్గధామం లాంటిదని భారతీయ జనతాపార్టీ నాయకులు పదేపదే చెప్పుకుంటున్న గొప్పలకు వాస్తవాలకు పొంతన లేకుండా ఉంది. ప్రనతినెలలోను కనీసం 45 మంది మహిళలు అత్యాచారాలకు గురవుతున్నట్లు కేంద్ర హోంశాఖ లోక్‌సభలోనే వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా భద్రతకు గుజరాత్‌లో అత్యధికప్రాధాన్యం ఉందని కూడా ప్రచారం నిర్వహించారు. ప్రతినెలలోను ఆరుగురు మహిళలు యాసిడ్‌దాడులకు గురవుతున్నారని, ప్రనతి ఏటా 260 మంది మహిళలు హత్యలకు గురవుతున్నారని, ప్రతినెలలోను 45 మంది మహిళలు అత్యాచారానికి గురవుతున్నట్లు హోంశాఖ వివరించింది. కేంద్ర హోంశాఖ లోక్‌సభలో చెప్పిన గణాంకాల ప్రకారం చూస్తే గుజరాత్‌లో 2018 నుంచి 2021 మధ్యకాలంలో మొత్తం 2156 మంది మహిళలు అత్యాచారాలకు గురయినట్లు తెలిపింది. సగటున 550 కేసులు మహిళలపై అత్యాచారాలకేసులు నమోదవుతున్నాయి. మహిళలపై దాడులు కూడా రాష్ట్రంలో పెరుగుతున్నట్లు హోంశాఖ వివరించింది. సుమారు 3762 మంది మహిళలపై గడచిన నాలుగేళ్లలో దాడులుపెరిగినట్లు తేలింది. ప్రతినెలలోను సగటున వంద మంది మహిళలు దాడులకు గురవుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మహిళలపై యాసిడ్ దాడులు అత్యంత తక్కువగానే ఉన్నాయని సమర్థించింది. అయితే హోంశాఖ నివేదికప్రకారంచూస్తే 2018నుంచి 2021 కాలంలో 22 కేసులు నమోదయ్యాయి. యాసిడ్ పోసిన కేసులు ప్రతి ఏటా గుజరాత్‌లో సగటున ఆరుకేసులు నమోదవుతున్నాయి.

# మంత్రులు, ఐఎఎస్‌లు గ్రామాల్లో బస క్షేత్రస్థాయి నివేదికలు కోరిన సిఎం పుష్కరసింగ్‌ధామి

**డెహ్రాడూన్, డిసెంబరు 30:** కొత్తసంవత్సరంలో ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి అత్యధికప్రాధాన్యత నిస్తూఎన్నికైన ప్రజాప్రతినిదులుసైతం గ్రామాల్లో బసచేసి వారి సమస్యలు తెలుసుకోవాలని ఉత్తరాఖండ్ సిఎం పుష్కరసింగ్ ధామి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసారు. మంత్రులు, ఐఎఎస్ అధికారులు ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయి వాస్తవాలు తనకు కావాలని నివేదికలివ్వాలనికోరారు. మంత్రులు, ప్రధాన కార్యదర్శి, వివిధశాఖల కార్యర్శులు, ఇన్‌ఛార్జిలు అందరికీ లేఖలురాసారు. క్షేత్రస్థాయి వాస్తవాలు కావాలని పుష్కరిసింగ్ వారికి సూచించారు. గ్రామాల్లో పర్యటించాలని, రాత్రివేళల్లో గ్రామీణ ప్రాంతాల పరిస్థితులు, ప్రజల సమస్యలు, ప్రజల నాడి తనకు అవసరమని వారు కోరారు. నాలుగు రోజులనుంచి అధికారులు తమపరిధిలోని గ్రామాల్లో పర్యటన చేస్తున్నారు. చంపావత్, పితోర్‌ఘర్‌లను సందర్శించిన వ్యవసాయశాఖ కార్యదర్శి పురుషోత్తమ్ ఎక్కువశాతం వన్యమృగాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# 73 లక్షల డాలర్ల అక్రమార్జన అమెరికాలో భారతీయ ఐటి నిపుణుడి పట్టివేత

**న్యూయార్క్, డిసెంబర్ 30:** భారతీయ ఐటి నిపుణుడైన బరమ శివన్నారాయణ(48) ఓ కంపెనీకి చెందిన విశ్వసనీయ సమాచారాన్ని లీక్ చేయడం ద్వారా 73 లక్షల డాలర్లు అక్రమంగా సంపాదించినట్లు నిర్ధారణ అయింది. దాంతో, ఆయనకు 25 సంవత్సరాల జైలుశిక్ష పడవచ్చునని న్యాయ నిపుణులు తెలిపారు. శివన్నారాయణ కాలిఫోర్నియా రాష్ట్రంలోని సిలికాన్ వ్యాలీలో పలు ఐటి కంపెనీల్లో పని చేశారు. ఆ తర్వాత పాలో ఆల్టో నెట్‌వర్క్స్ అనే కంపెనీకి కాంట్రాక్టర్‌గా వ్యవహరించారు. ఆ సమయంలో ఆ కంపెనీలో ఐటి విభాగంలో పనిచేసే ఓ ఉద్యోగితో శివ న్నారాయణకు స్నేహం ఏర్పడింది. అతడి ద్వారా కంపెనీ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను అందరికన్నా ముందే సంపాదించేవాడు. ముందే స్టాక్ మార్కెట్‌లో షేర్లు కొనుగోలు చేసేవాడు. 2016 అక్టోబర్ నుంచి 2017 సెప్టెంబర్ వరకు శివన్నారాయణకు తమ కంపెనీ ఆర్థిక సమాచారాన్ని అందించేవాడినని అంగీకరించాడు. సమాచారాన్ని వినియోగించుకొని స్టాక్ మార్కెట్‌లో అక్రమార్జనకు పాల్పడ్డట్లు ఆధారాలు లభించాయి.

# చేసిన మంచిని ప్రజలకు వివరించడమే సచివాలయ కన్వీనర్ల బాధ్యత

**బెల్లంకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ప్రజలకు ఎంతో మంచి చేస్తోందని ఆ మంచిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లపై ఉందని నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. బెల్లంకొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నియోజకవర్గ పరిశీలకులు పైలా సోమినాయుడుతో కలిసి పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న సదుద్దేశంతో వాలంటీర్ల నియామకం జరిగిందన్నారు. వారికి పనిభారం తగ్గించడానికి సచివాలయ కన్వీనర్లను ఏర్పాటు చేశామన్నారు.



అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. వాలంటీర్ల తరహాలోనే సచివాలయ కన్వీనర్లకు కూడా మంచి చేసే ఆలోచన సిఎం జగన్‌కు ఉందన్నారు. మాకేంటి అన్న ఆలోచనతో కాకుండా ప్రజలకు జరగాల్సిన మంచి ఏంటి అన్న విధానంలో ముందుకు వెళ్ళాలని సూచించారు. అప్పుడే పార్టీ బాగుంటుందని చెప్పారు. పార్టీ బాగుంటే అందరూ బాగుంటారన్నారు.

**సమన్వయంతో పని చేయండి ...అభివృద్ధికి పాటుపడండి : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి జరుగుతున్న మంచిని అందరికీ వివరించాలని సూచించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ, వాలంటర్ వ్యవస్థ ద్వారా కోట్లాది మంది సంతోషంగా జీవిస్తున్నారన్నారు. అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అందిస్తున్న ఘనత సిఎం జగన్‌దేనన్నారు. దానిని ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని అందరి సహకారం ఉంటే పెదకూరపాడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని చెప్పారు.

**ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్ళండి : పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకులు పైలా సోమినాయుడు**

సిఎం జగన్ పాలనలో మూడున్నరేళ్ళలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేస్తున్నామని పెదకూరపాడు నియోజకర్గ పరిశీలకులు పైలా సోమినాయుడు అన్నారు. వాటిని ప్రతి ఇంటికి చేర్చి వారి అభిమానాన్ని సంపాదించుకోవాల్సిన బాధ్యత వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లపై ఉందన్నారు. అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ వివరించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పని చేసి నియోజకవర్గంలో శంకరరావు, రాష్ట్రంలో జగన్ మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# మా పార్టీ కౌన్సిలర్‌పై హైకమాండ్‌కు ఫిర్యాదు చేస్తాం

**సత్తెనపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** జనసేన కార్యకర్తల మధ్య జరిగిన స్వల్ప వివాదాన్ని ఆ పార్టీ కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ పెద్దది చేశారని, దీనిపై హైకమాండ్‌కు ఫిర్యాదు చేస్తామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. మంత్రి అంబటి రాంబాబు సహకారంతోనే జరిగిన వివాదంపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారన్నారు. మంత్రి అంబటి రాంబాబు పోలీసులతో జనసేన కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, నిష్పక్షపాతంగా పోలీసులు విచారణ జరపాలన్నారు. అంబటి దుర్మార్గాలను బయటపెడతానని, కొత్త సంవత్సరంలో ఆయనకు గిఫ్ట్ ఇస్తామని వెంకటేశ్వరరావు అన్నారు.




# ఇదేమి కర్మ కార్యక్రమంలో ప్రజల సమస్యల ఏకరువు

**పెదకూరపాడు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గ్రామాల్లో ప్రజలు తమ సమస్యలను ఏకరువు పెట్టారని మాజీ ఎంపిపి బెల్లంకొండ రామగోపాలరావు అన్నారు. పెదకూరపాడులోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం మండలంలోని 20 గ్రామాలలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పూర్తి చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మండల టిడిపి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు అర్తిమళ్ల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను టిడిపి అనుకూలంగా మార్చుకునే విధంగా ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాటిబండ్ల శివమ్మ, టిడిపి జిల్లా నాయకులు షేక్.ముంతాజ్, మోదుగుల చంద్రశేఖర్, నెల్లూరి మల్లికార్జున్, గంగినేని లీలావతి, షేక్.మస్తాన్‌షరీఫ్, ఆరుమల్ల సుజాత, సరిపూడి కృష్ణకుమారి, చెరుకూరి పుల్లయ్య, షేక్.మిలటరీ మౌలాలి, కోరంపల్లి వెంకట్రావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# టిడిపిని అధికార పీఠంపై కూర్చోబెట్టడమే లక్ష్యం

**: రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు పిఎస్కే**

**బెల్లంకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు తహతహలాడుతున్నారని వాటికి నిదర్శనమే రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్న ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టటమే దీనికి నిదర్శనమని రాష్ట్ర మైనార్టీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పి.ఎస్.కె.మస్తాన్‌షరీఫ్ అన్నారు. ఎన్టీఆర్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 27 తేదీన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నో అవమానాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఈ రాష్ట్రం శ్రేయోభిలాషి కోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పోరాటం చేస్తున్న యువ నాయకుడు నారా లోకేష్ అన్నారు. లోకేష్‌పై అధికారపార్టీ నాయకులు విసిరిన మాటలు తూటాలుగా భావించి వాటిని మెట్లుగా ఏర్పాటు చేసుకొని ఎదిగాడని కొనియాడారు. అన్న నందమూరి తారక రామారావు మనవడిగా ఆయన ఆశయ సాధనకు పెద్దపీఠ వేసేందుకు అలుపెరుగని పోరాటం చేస్తున్నాడన్నారు. సమయం లేదని గ్రామస్థాయి నుండి అధికారపార్టీపై పోరాటానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు పడుతున్న కష్టంలో కనీసం కొంత సమయం అయినా గ్రామాలలో మనం కూడా కష్టపడితే ఖచ్చితంగా విజయం సాధిస్తామన్నారు. రాక్షస పాలన అంతమించాలంటే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రామకృష్ణ, వెన్నా సీతారామరెడ్డి, బెల్లంకొండ సర్పంచ్ సముద్రం శ్రీను, నాగమల్లి వెంకట్రావు, తీగ వెంకయ్య, సయ్యద్ జానీ, పిచ్చయ్య, రామకృష్ణ, బురిశోద తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 1న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 7సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం నవ్వుతూ నవ్విస్తూ ఆరోగ్యంగా,ఆనందంగా ఉండడం సాధ్యమే అనే అంశంపై సభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.జనవరి 1వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థకార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వి.వి.రామ్‌కుమార్,ప్రముఖ మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ కె.సురేష్‌కుమార్‌లు ప్రధానవక్తలుగా పాల్గొంటారన్నారు.అనేక సభలో హాస్యప్రసంగాలు,లాఫింగ్ థెరఫీలతో కామెడి క్లబ్‌లు నిర్వహిస్తూ విశేష ప్రచారం పొందిన డాక్టర్లు రామ్‌కుమార్,డాక్టర్ సురేష్‌కుమార్‌లు 2023లో మానసిక ఒత్తిడి,మధుమేహ వ్యాధి తదితరాలను నవ్వుతూ,నవ్విస్తూ ఎలా నియంత్రించవచ్చో అనేక ఉదహారణలతో తెలియజేస్తారన్నారు.ఆసక్తిగల వారందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# బియ్యం-పంచదార కార్డుదారులకు అందజేయాలి

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్**

**పొన్నూరు, డిసెంబర్ 30,ప్రభాతవార్త:** జనవరి మాసంలో కుటుంబ రేషన్ కార్డులు కలిగిన వారికి బియ్యంతోపాటు కిలో కందిపప్పు, అరకిలో పంచదార అందజేయాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్ నాథ్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచదార, కందిపప్పుకు డీలర్లు డీడీలు తీయాలని ఆదేశించారు. కార్డు దారులందరికీ కందిపప్పు, పంచదార అందజేస్తున్నట్లు దండోరా ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. డీలర్లు, ఎండియు ఆపరేటర్లు సమన్వయంతో పనిచేసి నిత్యావసరాలను సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు ఏ సమయంలోనైనా తనిఖీ చేసే అవకాశాలున్నందున డీలర్లు, ఎండియు ఆపరేటర్లు విధి నిర్వహణలో అలసత్వం ప్రవర్తించవద్దన్నారు. సమావేశంలో సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ కంటే భువనేశ్వరి తదితరులున్నారు.



# దేశ ఆర్థికాభివృద్ధిలో సహకార రంగాల పాత్ర గణనీయం

**--రాష్ట్ర మాజీ సహకార మంత్రి కన్నా లక్ష్మీనారాయణ**

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**

100సంవత్సరాలు పైబడిన జాతీయ సహకార సంఘాల ద్వారా అనేక రంగాల్లో దేశం ఆర్థికాభివృద్ధి చెందిందని రాష్ట్ర మాజీ సహకార శాఖమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక రాజాగారి తోటలో నందివెలుగు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ తృతీయ వార్షికోత్సవ డైరీ,క్యాలెండర్‌లు ఆవిష్కరించిన అనంతరం జరిగిన ఖాతాదారుల సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జరిగే అభివృద్ధికంటే సహకార రంగాల్లో లక్షలాది మంది ప్రజలు భాగస్వామ్యం నేరుగా బాధ్యతాయుతంగా ఉంటుందని తెలియజేశారు.నందివెలుగు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పెట్టిన మూడు సంవత్సరాల్లోనే విలువైన ఖాతాదారులతో అభివృద్ధి పథంలో నడవడం శుభసూచకమన్నారు.రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహకార బ్యాంక్ సీనియర్ సిటిజన్స్ కోసం ఆకర్షణీయమైన మరిన్ని పథకాలు అమలు పరచాలని కోరారు.కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ తోట లక్ష్మీకోటేశ్వరరావు మాట్లాడుతూ బంగారు ఆభరణాలతోపాటు ఇల్లు,ఇళ్ళ స్థలాలు,రైతులకు వ్యవసాయ రుణాలు,వ్యక్తిగత,వ్యాపారస్తులకు మిగతా బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకే అప్పులు ఇస్తున్నట్లు చెప్పారు.మహిళలకు సీనియర్ సిటిజన్లకు కనీసం సంవత్సరకాల డిపాజిట్లపై 12శాతం వడ్డీ అందిస్తున్నట్లు వివరించారు.కార్యక్రమంలో ఖాతాదారులు,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విఓఏ పై చర్యలు తీసుకొని లోన్ బాకీ రికవరీ చేయించండి

**--వింజనంపాడు మహిళా పొదుపు సంఘాల సభ్యుల ఆవేదన**

**వట్టిచెరుకూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** డ్వాక్రా మహిళా సంఘాల ఆపరేటర్,విఓఏగా పనిచేస్తున్న మహిళను నమ్మి బ్యాంకుల్లో ప్రతినెలా జమ చేయమని చేతికి ఇచ్చిన నగదుకు లెక్కాపత్రాల్లో సంతకాలు చేయకపోవడం,బ్యాంక్ లో నగదు జమ చేయకపోవడం వంటి కారణాలతో విఓఏ వల్ల మోసపోయామంటున్న మహిళా పొదుపు సంఘాలు.వివరాలు ఇలా ఉన్నాయి...వట్టిచెరుకూరు మండల పరిధిలోని వింజనంపాడు గ్రామంలో 35మహిళా పొదుపు సంఘాలకు బెజవాడ కృష్ణకుమారి విఓఏ గా చాలా సంతవ్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. శ్రీనిధి లోన్లు విఓఏగా తన పరిధిలో ఉంటాయని వాటి వ్యవహారాలు తానే చూసుకుంటానని మహిళా సంఘాలకు చెబుతూ,శ్రీనిధి లోన్లు బ్యాంకుల నుంచి ఇప్పించి ప్రతినెలా 3వ తారీకు లోపు నగదు కట్టాల్సిందిగా తమ వద్ద నుంచి వసూలు చేస్తూ సంతకం లేని బిల్లులు ఇస్తున్నారని డ్వాక్రా సంఘాల మహిళలు విచారణ కోసం వచ్చిన అధికారులకు తమ ఆవేదన వ్యక్తంచేశారు.డ్వాక్రా మహిళా పొదుపు సంఘాల నగదు బ్యాంకుల్లో డిపాజిట్ చేయకుండా స్వలాభానికి వాడుకున్నారన్న ఫిర్యాదుతో సంబంధిత అధికారులు విఓఏ బెజవాడ కృష్ణకుమారి నిర్వహణలో గల విఓఏలోని పలు మహిళా పొదుపు సంఘాల సభ్యులతో కొన్ని రోజులుగా స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద విచారణ చేపడుతున్నారు.శుక్రవారం జరిపిన విచారణలో ఉషోదయ,వెంకటేశ్వర,మరికొన్ని మహిళా పొదుపు సంఘాల లీడర్లు,సభ్యులు హాజరయ్యారు.అధికారుల విచారణలో భాగంగా శ్రీనిధి లోన్ తాలూకు పొదుపు సంఘాల లీడర్లు విఓఏకు కట్టిన నగదుకు విఓఏ ఇచ్చిన స్లిప్పులపై ఎటువంటి సంతకాలు,స్టాంపులు లేకపోవడం గమనించారు.అధికారుల విచారణలో మోసపోయామని తెలిసిన కొందరు లీడర్లు తాము కట్టిన నగదుకు సంజాయిషీ కొరకు విఓఏ బెజవాడ కృష్ణకుమారిని కలవడానికి వెళ్ళగా అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగారని సమాచారం.మోసపోయిన గ్రూపుల్లో ముఖ్యంగా వికలాంగుల గ్రూపు ఉండడం విచారకరం,మరికొన్ని గ్రూపులపై విచారణ జరపాల్సి ఉందని అధికారులు తెలిపారు.

**--పలు పొదుపు సంఘాల సభ్యులు మాట్లాడుతూ...** అధికారులు విచారణ చేసే వరకు తాము మోసపోయినట్లు తెలియలేదని విఓఏ పై చర్యలు తీసుకొని బ్యాంకులకు కట్టవలసిన నగదు రికవరీ చేసి బ్యాంకులో జమ చేయించాల్సిందిగా,తదుపరి న్యాయ విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.మహిళా పొదుపు సంఘాలకు బ్యాంకుల్లో జమ చేయాల్సిన నగదు లక్షల్లో ఉన్నట్లు సమాచారం.

# అలరించిన హరికథాగానాలు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**

స్థానిక బ్రాడీపేటలోని ఓంకారక్షేత్రం వేదికగా కోటా హరికథాగానం కళాపీఠం,గుంటూరు వారిచే గురువారం నుండి మూడు రోజులపాటు ప్రతిరోజూ సాయంత్రం 5నుండి 9గంటల వరకు హరికథా గాన కళాత్రిమూర్తులు హరికథా పితామహ బ్రహ్మశ్రీ అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు భాగవతులు,కథక వాచస్పతి బ్రహ్మశ్రీ పరిమి సుబ్రహ్మణ్య శర్మ భాగవతులు,కవికథకరత్న పెద్దింటి సూర్యనారాయణ దీక్షిత దాసు భాగవతులు ఆరాధనోత్సవాల్లో భాగంగా ఓం కార క్షేత్ర ఆలయ పాలకమండలి కార్యదర్శి సంస్థవారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.తొలుతగా సుసాంప్రదాయ కథక శిరోమణి కె.రాజకుమారి భాగవతారిణి నర్తనశాల్లోని కీచకవధ హరికథాగానం చక్కటి సంగీతంతో సశాస్త్రీయంగా అలరించారు.కథాగాన కోవిద,అంతర్జాతీయ కథకులు,కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత ఏఐఆర్ ఏగ్రేడ్ కళాకారులు బ్రహ్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి భాగవతులు హరికథాగానం రసరమ్యంగా సాగింది.అనేక అంశాలతో హరికథను రక్తికట్టించి అనేక ఉపమానాలతో భక్తులను ఆనంద పారవశ్యులను చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం బ్రహ్మశ్రీ బుర్రా పద్మనాభ శర్మ,విజయవాడ,బ్రహ్మశ్రీ ధూళిపాళ్ళ శివరామకృష్ణ శర్మ భాగవతులచే హరికథలు జరుగుతాయన్నారు.ఆలయ పాలకమండలి కార్యదర్శి ఎన్.నారాయణమూర్తి తదితరులు పాల్గొని కళాకారులను సత్కరించారు.కథకులకు మృదంగంపై నగధరరావు,వయోలిన్‌పై కుటుంబరావు వాయిద్య సహకారాన్ని అందించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేయాలి

**పెదకాకాని,డిసెంబర్30,ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పధాకాలను ప్రతిఇంట తెలియజేయాలని శాసనసభ్యులు కిలారి వెంకటరోశయ్య తెలిపారు,మండల పరిధిలోని వెనిగండ్ల మైత్రి కళ్యాణ మండపంలోఏర్పాటుచేసిన మండల గ్రామ సచివాలయ నూతన కన్వీనర్లు అవగాహన సదస్సును ఎర్పాటు చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లును నియమించినట్లు తెలిపారు.ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరువ చేయాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకొవాలని అన్నారు.ప్రతి 50 ఇళ్ళ వారికిసచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు,ఊరి ముఖ్యనాయకులతో కలిసి తర్వాత ప్రతి50ఇళ్ళ క్లస్టర్‌కు ఒక పురుషుడు ఒకమహిళ ఇద్దరుగృహ సారధల ఎంపిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెనిగండ్ల గ్రామ సర్పంచ్ శ్రావణి,ఎంపీపీ.తుల్లిమిల్లి శ్రీనివాసరావు,జడ్పీటీసీ సభ్యులు గోళ్ళ జ్యోతి.వైసిపినాయకుడు రాఘవ,కృష్ణరెడ్డి,ఉదయశంకర్,తదితరులు పాల్గోన్నారు.



# సిఎం జగన్ ట్యాబ్‌లు విద్యార్థుల్లో సాంకేతిక విప్లవానికి నాంది

**.. ఎమ్మెల్యే కె.రక్షణనిధి వెల్లడి**

**ఎ కొండూరు, డిసెంబరు 30, ప్రభాత"వార్త" :**

రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వ్యి కోసం బడ్జెట్‌లో కోట్లాది రూపాయలు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలకు నాడే-నేడు మన బడి ద్వారా కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలలకు దీటుగా రూపురేఖలు మార్చడం, 8,10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు స్టడీ మెటీరియల్ అందించి విద్యార్థుల్లో ట్యాబ్‌ల ద్వారా సాంకేతిక విప్లవాన్ని విద్యలో ప్రవేశపెట్టిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామంలో ఎపి స్టేట్ సాంఘీక సంక్షేమ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాల / కళాశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఇంకా కార్యక్రమంలో సర్పంచ్ పర్వతనేని నాగమల్లేశ్వరి, చంద్రమోహన్‌రావు, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, విద్యా కమిటీ చైర్మన్ జాలా ముత్తు, కేశా తండా సర్పంచ్ జరబల జమలమ్మ, పెద్దబాబు, ప్రిన్సిపాల్ కె.రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది, ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు (తిరువూరు) వైసిపి యూత్ మండల అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్) తదితరులు పాల్గొన్నారు.



# రీ సర్వే బూటకం

**చాట్రాయి,డిశంబరు30,ప్రభాతవార్త**

ప్రభుత్వం అట్టహసంగా ప్రారంభించిన రీ సర్వే బూటకమని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి ధ్వజమెత్తారు. గ్రామాలలో రీ సర్వే సరైన రీతిలో జరగటం లేదని దీనివల్ల రైతులకు ఎటువంటి మేలు జరిగే అవకాశం లేదని ఆయన ఆరోపించారు. రీ సర్వే వల్ల రైతులకు మేలు జరుతుందని ఎంతగానో ఆశించారని వారి ఆసలు అన్నీ అడియాసలు అయ్యాయని విమర్శించారు. ముప్పై ఏళ్లుగా సాగులో ఉన్న భూములకు రీ సర్వే ద్వారా పట్టాదారు పాస్‌పుస్తకం వస్తుందని రైతులు ఆశించారని ఇదేమి లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నవారికి భూమి సక్రమంగా ఉందోలేదో తెసుకోవటం వల్ల ప్రయోజనం ఏముందని ఆయన ప్రశ్నించారు. ఎంతోమంది పేదలు భూములు కొనుగోలు చేసుకొని ముప్పై నుండి నలభై ఏళ్లనుండి సాగు చేసుకుంటున్నారని రిజిస్ట్రేషన్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేకుండా ఉన్నారని వారికి న్యాయం జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. పేదలు న్యాయం జరగని రీ సర్వే వల్ల ప్రయోజనం ఏమిటని నిరుపేద రైతులు నిలదీస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై జిల్లా కలక్టరు, జాయింట కలక్టరు దృష్టిపెట్టి చిన్నపాటి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ

**మంగళగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** స్థానిక టిప్పర్ల బజార్లో టిడిపి పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ సమీర్ ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు దుప్పట్లు పంపిణీచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు టిడిపి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య హాజరై పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.సుమారు 200మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు ఆకుల జయసత్య,దేశం నాయకులు ఎండి ఇబ్రహీం,కందుల నాగార్జున,షేక్ ఫిరోజ్,వెలగపాటి విలియం,షేక్ సుభాని,షేక్ కరీముల్లా,తదితరులు పాల్గొన్నారు.



# తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ

**మంగళగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగర పరిధిలోని పెదవడ్లపూడి భగవాన్ సత్య షిర్డి సాయిబాబా మందిరం వద్ద తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు రగ్గుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటి చైర్మన్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరు నాగభూషణం ఆధ్వర్యంలో తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ నిరుపేదలైన 150మందికి రగ్గులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ పాతూరి శ్రీనివాసరావు ఆలయ కార్యనిర్వాహణాధికారి జవ్వాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను,దౌర్జన్యలను ప్రశ్నించడానికి పాదయాత్ర

**పెదకాకాని,డిసెంబర్30,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెదకాకానిలోని తెలుగుదేశం మండలకార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు మాట్లాడుతూవైసిపిప్రభుత్వం చేస్తున్న అక్రమాలను,దౌర్జన్యలను,అన్యాయాలను ప్రశ్నించడానికి యువగళం పేరుతో నారా లోకేష్‌బాబు పాదయాత్రను చేయబోతున్నాడాని తెలిపారు.జగన్ ప్రభుత్వం వచ్చి మూడున్నరాసంవత్సరాలు అవుతూన్న ఇంతవరకు రాష్ట్రానికి ఎలాంటి కంపెనిలుగాని తీసుకోరాలేదాని.రాష్ట్రానికి అర్ధిక వనురలను ఎర్పాడు చేయిలేదాని, గతప్రభుత్వంలో క్రియ, హేచ్.సి.యల్, యాపిల్, పలు కంపెనిలనుతీనస్తుకోచిన ఘనంత చంద్రబాబుదాని అన్నారు.యువతకు జగన్ ప్రతి సంవత్సరానికి ఉద్యోగం క్యాలెడరన్ విడుదలచేస్తానాని.యువతను మునగిచాడాని.ఒక్క సంవత్సరంలో కూడా జాబ్ క్యాలెడర్‌నువిడుదాల చేయిలేదాని తెలిపారు.యువగళం పేరుతో నారా లోకేష్‌బాబు జనవరి27వ తేదినా చేపటిన్న పాదయాత్రలో పెద్ద ఎత్తున్న యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.రాష్ట్రా ఎస్సిసెల్ నాయకుడు సుశీలరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో బడుగు,బలహిన వర్గం మీదా ఎమ్మెలసీలు,ఎమ్మెల్యేలు హత్యం చేసి వారి ఇంటికి వెలి మృతిదేహంని పడవేస్తున్నారాని అన్నారు.జనవరి27తేదిన 400రోజులు,4000వేలకి.మీ. యువగళం గోడపత్రికను విడుదలచేయాటంతో అధికారపార్టీ నాయకులకు నిద్రపటండాతేదాని.ఎలాగేనా పాదయాత్రంను జరగకుడా అపలానే ఉద్యేశంతోఉన్నారాని.ప్రభుత్వం ఎలాంటి అటంకాలు కలిగిచిన్న పాదయాత్ర అపటం కోదరదాని,విజయవంతగా 400రోజులు ప్దాయాత్రంను కోనసగుతుందాని తెలిపారు.ఈ కార్యక్రమాంలో తెలుగుగ్రామ అధ్యక్షుడు కె.మల్లిఖార్జునరావు,గ్రామంప్రధాన కార్యదర్శి బోయిపాటి రామ్‌హన్,మండల ప్రధానకార్యదర్శి శ్రీనువాసు,జిల్లానాయకుడు దర్శి భాస్కర్,ఎస్సిసెల్ అధికార ప్రతినిధి అత్మకూరి వెంకటేశ్వర్లు,విజయ్‌బాబు,ప్రజాప్రతినిధులు,అనుబంధ కమిటి నాయకులు తెలుగు యువత నాయకులు పాల్గోన్నారు.




# ప్రజాస్వామిక హక్కులను కాలరాసిన సంవత్సరం

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**

ప్రభుత్వానికి వ్యతిరేకంగా బహిరంగంగా అసమ్మతి వెలిబుచ్చిన వారి పౌరస్వేచ్ఛలను,ప్రజాస్వామిక హక్కులను కాలరాసిన సంవత్సరంగా 2022మిగిలిపోయిందని,అవగాహన సంస్థ నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు.శుక్రవారం సంస్థ కార్యాలయంలో2022 సంవత్సరం జాతీయ,అంతర్జాతీయ రాజకీయాల విశ్లేషణ కార్యక్రమం జరిగింది.సభకు విశ్రాంత రాజనీతి శాస్త్ర శాఖాధిపతి ఎన్.తిరుపతయ్య అధ్యక్షత వహించారు.విశ్లేషణలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2020,2021 సంవత్సరాలతో పోల్చుకుంటే 2022ఒ మంచి సంవత్సరంగానే భావిద్దామని కోవిడ్ ఉధృతం లేదు,మరణాలు లేవన్నారు.రష్యా,ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచం మొత్తంపై ప్రభావం చూపిందని,ఈ యుద్ధంలో ప్రధాన ముద్దాయి అమెరికాయేనన్నారు.రాష్ట్ర విషయానికొస్తే 2022లో సంతోషించదగినవేమి జరగలేదని నవరత్నాల అమలుకే ప్రాధాన్యత ఇచ్చారన్నారు.ప్రజాస్వామిక వాతావరణం లోపించి,ప్రతీకార దాడులు పెరిగాయన్నారు.సభలో గూడవల్లి నాగేశ్వరరావు,ఎస్.హనుమంతరెడ్డి తదితరులు ప్రసంగించారు.

# పారిశ్రామిక ప్రగతికి ఏపి చిరునామా

## - ఫిబ్రవరిలో కొత్త ఇండస్ట్రీయల్ పాలసీ
## - ఎగుమతులలో ఏడవ స్థానం నుంచి నాలుగో స్థానానికి ఎదిగాం
## - జనవరిలో భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన
## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

**విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వాలేవీ పట్టించుకోని పారిశ్రామిక రంగానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఊతమిచ్చిందని తద్వారా పారిశ్రామిక ప్రగతికి ఏపీ చిరునామాగా మారిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన మూడేళ్లలో రాష్ట్రంలో 73 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులతో 21 భారీ అతి భారీ పరిశ్రమలు తీసుకువచ్చామని తద్వారా 60 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామని మంత్రి తెలిపారు. 43 వేల కోట్ల రూపాయలు, పెట్టుబడులు రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్యానల్స్ పరిశ్రమకు వచ్చే నెలలో శంకుస్థాపన చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఇస్తున్న ప్రోత్సాహకాలను చూసి అనేకమంది పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని భారీ పరిశ్రమలు ఐటీ హ్యాండ్లూమ్స్, గ్రీన్ ఎనర్జీ రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. ఆదిత్య బిర్లా లక్ష్మీ మిట్టల్ వంటి పారిశ్రామిక దిగజాలు రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నాయని మంత్రి అన్నారు. యకహోమ టైర్ల కంపెనీ ఆపాజీ ఫుట్వేర్ రాష్ట్రంలో తమ పరిశ్రమలను వదిస్తరించి తమ తమ ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఇక్కడ నుంచే ఎగుమతులు చేయనున్నాయని ఆయన తెలియజేశారు. అలాగే సోలార్, విండ్, పంపు స్టోరేజ్ వంటి ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టులకు ఏపీ దిక్సూచిగా నిలిచిందని 5,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు మే నెలలోనే శంకుస్థాపన చేశామని మరో 30వేల మెగా వాట్ల సామర్థ్యం కలిగి ప్రాజెక్టులను రాష్ట్రంలో ఏఎలకొల్పేందుకు అవకాశాలు ఉన్నామని మంత్రి పేర్కొన్నారు దేశ జీఎస్‌డీపీ కన్నా, ఏపీ జిడిపి మూడు శాతం ఎక్కువగా ఉందని తెలియజేశారు. అలాగే పర్క్యాపిటా ఇన్కమ్ గత ఏడాది 1,65,000 రూపాయలు ఉంటే ఈ ఏడాది 1,70,000 చేరిందని అమర్నాథ్ తెలిపారు. ఇదిలా ఉండగా మార్చి 3, 4, తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నామని మంత్రి చెప్పారు. ఏపీలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందస్తుంది. అన్న విషయాన్ని వ్యక్తగతంగా ఆయా దేశాలలోని పారిశ్రామికవేత్తలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు అమర్నాథ్ తెలిపారు. దీనివలన రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తరలిరానున్నాయని చెప్పారు. ఈ పారిశ్రామిక సదస్సు ద్వారా ఏ మేరకు పెట్టుబడులు వస్తాయని విలేకరులు ప్రశ్నించగా పెట్టుబడుల విషయంలో గత ప్రభుత్వం మాదిరి తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను మోసగించే ఉద్దేశం తమకు లేదని సదస్సుకు కొద్ది రోజులు ముందు ఏమేరకు పెట్టుబడులు రాబోతున్నాయని విషయాన్ని తెలియజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. మార్చి 28, 29 తేదీలల్లో జి 20 దేశాల ప్రతినిధులతో విశాఖ వేదికగా సదస్సు జరుగుతుంది జరగబోతుందని ఏప్రిల్ 24వ తేదీన విశాఖలో జి 20 సదస్సు జరుగుతుందని వీటి ద్వారా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన పరిస్థితులు మౌలిక సదుపాయాల గురించి ఆయా దేశాల ప్రతినిధులకు తెలియజేస్తామని వివరించారు. దీనివలన రాష్ట్రంలో పరిశ్రమిక ప్రగతికి బాటలు వేయటానికి మరింత అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు. కాగా 11వేల ఎకరాలలో 8,500 కోట్ల రూపాయలు పెట్టుబడులతో కడప స్టీల్ ప్లాంట్ మొదటి దశ నిర్మాణం ప్రారంబమవుతుందని ఆయన తెలిపారు.



కొప్పర్తి, తిరుపతి, నెల్లూరులో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటు చేయనున్నామని తెలియచేశారు. ఇదిలా ఉండగా ఫిబ్రవరిలో విశాఖలో జరగనున్నగ్లోబల్ ఇన్వెస్టె మ్మెంట్ సదస్సుకు ముందే రాష్ట్ర ప్రభుత్వం కొత్త వపారిశ్రామిక విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తుందని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని పారిశ్రామిక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు మంచి పాలసీని తీసుకొస్తున్నామని ఆయన చెప్పారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలను జగనన్న బడుగు వికాస పథకం కింద వారిని మరింత ప్రోత్సహించేందుకు అనుగుణంగా పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి తెలియజేశారు. లాజిస్టిక్స్ ఎగుమతులకు సంబంధించిన మరొకపాలసీని కూడా తీసుకురానున్నామని వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ట్రైలర్ మేడ్ పాలసీ కింద 15వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను తీసుకవస్తున్నామని తద్వారా 12వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. పబ్లిక్ సెక్టర్ లో హెచ్పీసీఎల్, బెల్, ఓఎన్జిసి లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడులతో వివిధ ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయని ఆయన చెప్పారు. తద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో మరొక 58 ప్రాజెక్టులు 90వేల కోట్ల రూపాయలు పెట్టుబడుతలతో రానున్నా యని, ప్రభుత్వామే మధ్య వర్తిగా ఉండి భూమి తీసుకుని ఎకరానికి, సంవత్సరానికి 31వేల రూపాయలు రీజు సదరు పెట్టుబడిదారులు భూ యాజమానికి చెల్లించే విధంగా ఒక ప్రణాళికను రూపొం దిస్తున్నామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఎగుమతుల రంగంలో రాష్ట్రం గణ నీయమైన అభివృద్ధి సాధిం చిందని అమర్నాథ్ చెప్పా రు. 2019 ఎగుమతుల రంగంలో ఏడవ స్థానంలో ఉన్న మన రాష్ట్రానికి ప్రస్తుతం నాలుగవ స్థానానికి తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్రంలో వివిధ కారిడార్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ 33వేల ఎకరాలు చెన్నై బెంగళూరు కారిడార్‌లో 12వేల ఎకరాలు హైదరాబాద్ బెంగళూరు కారిడార్‌లో 9వేల ఎకరాలలో మౌతిక సదుపాయాలు కల్పించి పారిశ్రామికంగా అభివృద్ధి చేయనున్నామని వివరించారు. రాష్ట్రంలో ఏపీఐఐసీకి చెందిన లక్షా 47వేల ఎకరాల భూమి అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. అలాగే హ్యాండ్లూమ్ రంగంలో నేతన్న నేస్తం కింద కార్మికులకు వివిధ పథకాలు కింద 776కోట్ల రూపాయలను చెల్లించామని ఆయన చెప్పారు. ఎలక్ట్రానిక్ రంగంలో 6వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 25వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

# 5న 100 గణిత టేబుల్స్‌తో హ్యాట్రిక్ ప్రపంచ రికార్డుకు శ్రీచైతన్య శ్రీకారం



**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** భారత విద్యా రంగంలో శ్రీచైతన్య అంటేనే ఒక సంచలనం. ఏది చేసినా విభిన్నంగా వినూత్నంగా చేయటం, అనుకున్న లక్ష్యాన్ని అద్భుతంగా సాధించి చరిత్ర సృష్టించడం శ్రీచైతన్యకు అవాటైన విద్య, ఇప్పటికే రెండు వరల్డ్ రికార్డులను సృష్టించి తనకు తానే సాటి అని నిరూపించుకున్న శ్రీచైతన్య స్కూల్ ఇప్పుడు జనవరి 5న మరో ప్రపంచ రికార్డుకి శ్రీకారం చుట్టింది. 10 రాష్ట్రాల్లోని 1000 మంది రెండున్నర సంవత్సరాల నుంచి 7 సంవత్సరాల లోపు శ్రీచైతన్య స్కూల్ చిన్నారులు 100 రోజుల శిక్షణతో.. 100 గణితం టేబుల్స్‌ను.. 100 నిమిషాల్లో అప్పజెప్పేలా ఈ రికార్డు ఉంటుంది. దీనిని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారు పర్యవేక్షిస్తూ.. పరీక్షించి, రికార్డును నమోదు చేస్తారు. అనంతరం సర్టిఫికెట్ ప్రధానం చేస్తారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ శ్రీచైతన్య స్కూల్స్ అంటేనే గ్రేట్ ఫ్యూచర్‌కి స్ట్రాంగ్ ఫౌండేషన్ అనీ, ప్రీ- ప్రైమరీ, ప్రైమరీ స్థాయిల్లోనే చిన్నారుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీయడం, సక్రమమైన మార్గంలో వారి బ్రెయిన్స్‌ని ట్రయిన్ చేయడం ఎలాంటి ఒత్తిడి లేకుండా వారిపై వారికి నమ్మకం పెంచుతూ చిన్న వయస్సు నుండే విజేతలుగా మార్చటం శ్రీచైతన్య స్కూల్స్ లక్ష్యమని తెలియజేశారు. శ్రీచైతన్య సైంటిఫిక్ మెథడ్స్, రీసెర్చ్ బేస్ట్ కరిక్యులమ్, వెల్ ప్లాన్డ్ టీచింగ్ సిస్టమ్ మా విద్యార్థుల్ని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో టాపర్స్‌గా మారుస్తోందని.

అందుకే తమకే ఇంతటి వరల్డ్ రికార్డులు సాధ్యమవుతున్నాయని వివరించారు. ప్రపంచంలోని ఎన్నో దేశాలు పాల్గొనే నాసా- ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లోనూ వరుసగా 9వ సంవత్సరం శ్రీచైతన్య స్కూల్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలవటం శ్రీచైతన్య స్కూల్స్ ఆధిపత్యానికి నిదర్శనమని తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఈవెంట్‌లో పాల్గొనబోతున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు వరల్డ్ రికార్డు సృష్టించబోతున్న చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు నిరంతర కృషి చేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# ఆ నలుగురితోపాటు 12 మంది ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలి



● మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** నలుగురు ఎమ్మెల్యేల విచారణతో పాటు పార్టీ మారిన 12 మంది ఎమ్మెల్యేలపై కూడా విచారణ చేపట్టాలని మాజీ ఎంపి మల్లు రవి డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో మాట్లాడారు. హస్తం గుర్తు మీద గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు 2019లో వరుసబెట్టి అధికార టిఆర్‌ఎస్‌లో చేరారన్నారు. ఈ 12 మంది ఒకేసారి తమ పార్టీలో చేరుతున్నట్లు కెసిఆర్ ప్రకటించారన్నారు. పార్టీ ఇంకొక పార్టీతో విలీనమైన చరిత్ర ఉందని, కానీ ఎల్‌పి విలీనం అనేది చరిత్ర ఎక్కడా లేదన్నారు. నలుగురు టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను రూ.100కోట్లతో కొనుగోలు చేసేందుకు బిజెపి సిద్ధమైందని, ఈ మధ్యకాలంలో ఆ విషయం సంచలనంగా మారిందన్నారు. హైకోర్టు ఆదే శాల మేరకు సిట్‌తో కాకుండా సిబిఐతో విచారణ చేయాలని చెప్పిందన్నారు. ఆ నలుగురు ముగ్గురు హబి చ్యువల్ అఫెండర్స్ అన్నారు. అదేవిధంగా ఆ 12 మంది మీద విచారణ చేయాలని కోరుతూ ఢిల్లీలో సిబిఐకి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫిర్యాదు చేయనున్నారని తెలిపారు. కొందరికి డబ్బులు, మరికొందరికి పదవులు ఆశచూపి గులాబీ కండువా కప్పార న్నారు. ఆధారాలు అన్ని సేకరించామని, వాటిని సిబిఐకి అందిస్తా మన్నా రు. నలుగురు ఎమ్మెల్యేల విచారణతోపాటు పార్టీ మారిన 12 మందిపై మీద విచారణ చేయాలన్నారు. ఈ మీడియా సమావేశంలో సీనియర్ నేతలు రాజయ్య, బెల్లయ్య నాయక్, రాములు నాయక్, కైలాష్ నేత, రవళిరెడ్డి, దర్పల్లి రాజశేఖర్, రవళిరెడ్డి, సంధ్యారెడ్డిలు పాల్గొన్నారు.

### అధికార ప్రతినిధుల పాత్ర కీలకమైంది

అధికార ప్రతినిధుల పాత్ర కీలకమైందని, వచ్చే యేడాది క్రియాశీలంగా పని చేయాలని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో పిసిసి ఆధ్వర్యంలో అధికార ప్రతినిధుల సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ నేతలు రాజయ్యతో పాటు పలువురు అధికార ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అంచనా వేస్తూ అధికార ప్రతినిధులు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. అన్ని అంశాలలో లోతైన అవగాహనతో ఉండాలన్నారు. రాష్ట్రంలో బిజెపి, టిఆర్‌ఎస్ పార్టీలు, ప్రభుత్వాలు చేస్తున్న అరాచక నియంత పాలనపై స్పందించి స్పందించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసేందుకు అధికార ప్రతినిధులు నిరంతరం పనిచేయాలన్నారు. ఇప్పుడు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టిఆర్‌ఎస్‌లో చేరిన అంశంలో మనంచట్టపరంగా ఉద్యమిస్తున్నామని, నలుగురు ఎమ్మెల్యేల కేసును హైకోర్టు సిబిఐకి అప్పగించిన నేపథ్యంలో 12 మంది ఎమ్మెల్యేల అంశాలను ప్రజ ల్లోకి తీసుకునివెళ్లాలన్నారు. రాబోయేది ఎన్నికల సంవత్సరం అవుతున్నందున అధికార ప్రతినిధులు నిరంతరం అప్రమత్తంగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలన్నారు.

# దుబ్బాక అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాం:తెలంగాణ మంత్రి హరీశ్‌రావు

**దుబ్బాక, డిసెంబరు 30, ప్రభాతవార్త:** దుబ్బాకలో మన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే లేకున్నా ఆ నియోజవర్గంపై సిఎం కేసి ఆర్‌కు ఎనలేని ప్రేమని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం దుబ్బాకలో మార్కెట్ కమిటీ పాలకవర్గం అభినందన సభకు హజరై పాలక వర్గం లోని ఛైర్మన్ చింతల జ్యోతికృష్ణ, వైస్ ఛైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, డైరెక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్, ఆర్టీసి ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎంపి కొత్త ప్రభాకర్, ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, ఫారుఖ్ హుస్సేన్, యాదవరెడ్డి, గిడ్డంగుల ఛైర్మన్ సాయిచందు, జడ్పి ఛైర్పర్సన్ రోజశర్మ హాజరై మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ సిఎం కేసిఆర్‌కు మన దుబ్బాక మీద ఉన్న ప్రేమకు నిదర్శనం వంద పడకల ఆస్పత్రి, బస్టాండ్, డబుల్ బెడ్‌రూం ఇండ్లు అలాగే చాలా అభివృద్ధి పనులను చేశాడని చెప్పక తప్పదన్నారు. దుబ్బాకలో ఎమ్మెల్యే బిజెపి కావచ్చు, కానీ ప్రజలు మన వారనేది సీఎం కేసిఆర్‌కి ముఖ్య మన్నారు. దుబ్బాకకు అందం పెరిగే విధంగా ఇవాళ బస్టాండ్ నూతన హంగులతో నిర్మిం చిన బస్టాండ్‌ని ప్రారంభించుకోవాడం జరిగిందన్నారు. దు బ్బాకలో రెండు పడకల ఇండ్లు కట్టడంలో దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి కృషి మరువలేనిదన్నారు. దుబ్బాకలో బస్టాండ్ నుండి తిరుపతి బస్సు కోసం కష్టపడింది ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అయితే కొబ్బరి కాయలు కొట్టేందుకు వచ్చింది ఇంకోకరన్నారు. ఓట్ల కోసం బిజెపి గోవుని, గుడిని, మతాన్ని, సైనికులను వాడుకుంటూ, పార్టీల ఎమ్మెల్యేను కొనుగోలు చెయడం, పార్టీలను చీల్చడం వంటివి బిజెపి తోనే సాధ్యమన్నారు. బిజెపి చేసి ఒక మంచి పని చెప్పండి ధరలు పెంచడం తప్ప. జన్‌ధన్ యోజన ద్వారా డబ్బులు ఖాతలో జమచేస్తామని చెప్పి ఇంత వరకు ఒక్క రూపాయి కూడ పేదల ఖాతలో జమచేయాలేదన్నారు. కోట్ల కొలువులు ఎక్కదని అడి గారు. బిజెపి ప్రభుత్వం పాలనలో ఉన్న ఉద్యోగం ఊదగొట్టి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం తప్ప చేసింది ఏమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనైన బిజెపి అందిస్తుందా అని ప్రశ్నించారు. ఎప్పుడు ఎన్నికలు విచ్చనా దుబ్బాకలో ఎగిరే జెండా గులాబీ జెండా అన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తామన్నారు. దుబ్బాక, సిద్దిపేట రెండు నియోజకవర్గాల భారా న్ని మంత్రి హరీశ్‌రావు మోస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. త్రాగునీరు కోసం అష్టకష్టాలు పడిన సిద్దిపేట, దుబ్బాక ప్రాంతం నేడు రివర్స్ అయిందన్నారు. దుబ్బాక చేజారిన ఎమ్మెల్యే పదవి వచ్చే ఎన్నికల్లో నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుందని నమ్ముతున్నామన్నారు.

### టిడిపి అధికారంలో రాగానే బిసిల అభివృద్ధిపై తొలి సంతకం

మంది మండలాధ్యక్షులు, చైర్మన్లుగా గెలిపించి బిసిలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం జరిగిందన్నారు. తాను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన తర్వాత 50 శాతం కల్గిన బిసి జనాభాకు 34 శాతం రిజర్వేషన్ కల్పించి బిసిలకు అత్యున్నత గౌరవం కల్పించడం జరిగిందన్నారు. ఎస్సీ,ఎస్టీలతో సమానంగా బిసిలకు ఫెడరేషన్, కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు. మత్స్యకారులకు తెలుగుదేశం పార్టీ అండగా వుంటూ వారి సంక్షేమానికి పాటుపడ్డామన్నారు. మత్స్యకారులకు అధునాతనమైన బోట్లు, వలలు, పెట్రోలు ఇవ్వడంతో పాటు విపత్కర సమయాలలో సముద్రంలోకి వెళ్లలేని పరిస్థితులలో వారికి నగదు అందజేసి ఆదుకోవడం జరిగిందన్నారు. 118 కోట్ల రూపాయలు చేనేత కార్మికుల బకాయిల్ని రుణమాఫీ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆలోచించి తెలుగుదేశ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చేలా పాటుపడాలన్నారు.

రానున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలి...

రానున్న ఎన్నికలలో బిసిలందరూ సైకో జగన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా కసి తీరా ఓడించాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సైకో,ఉన్మాది పాలన సాగుతోందని చెరమగీతం పాడాలన్నారు. జనాభాలో 50 శాతం వున్న బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనుకుంటే జగన్ ప్రభుత్వానికి డిపాజిట్లు గల్లంతు అవుతాయని తెలిపారు. ఈ సైకో జగన్‌రెడ్డి పాలనలో బిసిలకు చెందిన ఒక్క కులానికి కూడా న్యాయం చేయలేదన్నారు. ఒక్క లోను కూడా ఇవ్వలేదన్నారు. భవన కార్మికులను మోసం చేసి లక్షలాది మందిని రోడ్డు పాలు చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అన్నారు. ఈ జగన్మోహన్‌రెడ్డి బిసిల ద్రోహి అన్నారు. గీత కార్మికులు అనాధిగా జీవనం సాగించే సారాయి వ్యాపారాన్ని కూడా జగన్‌రెడ్డి హస్తగతం చేసుకుంటున్నాడన్నారు. నకిలీ మద్యాన్ని ఏరుల్లా పారుస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నాడన్నారు. రానున్న తెలుగుదేశ ప్రభుత్వంలో మద్యం దుకాణాలు 20 శాతం బిసిలకు అప్పగిస్తానన్నారు. పెళ్లి కానుక ఇవ్వాలంటే సవాలక్ష ఆంక్షలు విధిస్తున్న ఈ జగన్‌రెడ్డి అవినీతికి మాత్రం ఎటువంటి ఆంక్షలు లేవని దుయ్యబట్టారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో కొంతమంది రెడ్లకే పెత్తనమని మిగిలిన రెడ్లు అందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెడ్డి కులస్తులను కూడా మోసం చేస్తున్న ఘన చరిత్ర ఈ సైకో సియంకే దక్కిందన్నారు. కుర్చీలు, బెంచీలు లేని ఫెడరేషన్లు ఇచ్చి జగన్‌రెడ్డి నాటకమాడుతున్నాడన్నారు.

బిసి నేతలపై దాడులు, జైళ్లకు పంపడం...రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

మాజీ మంత్రి కొల్లు రవీంద్ర నీతి నిజాయితీలకు మారుపేరుగా నిలిచారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కొల్లు రవీంద్రపై తప్పుడు కేసులు పెట్టి జైలు పాలు చేశారన్నారు. అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడులపై తప్పుడు కేసులు పెట్టి జైలు పాటు చేశారన్నారు. ఈ సైకో సియం పాలనలో 26 మంది బిసి నాయకుల్ని హత్య చేశారన్నారు. రోజులు వస్తాయని తిరిగి ఈ ముఖ్యమంత్రికి, అనుచరులకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని చంద్రబాబు హెచ్చరికలు చేశారు. రజక కులస్తులు బట్టలు ఉతికినట్లు జగన్‌రెడ్డిని ఉతికి పారేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశ పాలనలో చేసిన అభివృద్ధి పథకాలన్ని బిసి నేతలకు గుర్తు చేశారు. ఆక్వా రంగంలో జగన్ కాలు పెట్టడంతో ఆ రంగం మోటాష్ అయిందన్నారు. ఈ సియం పాలనలో రాష్ట్రం అంధకారంగా మారిందన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు చిద్రంగా మారాయన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు తమ అభివృద్ధి కోసం తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి తీసుకొచ్చేందుకు పాటుపడాలన్నారు. ఈ సదస్సులో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నేత డాక్టర్ జెడ్ శివప్రసాద్, తదితర నేతలు పాల్గొన్నారు. బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణ మండపం బిసి నేతలతో కిక్కిరిసిపోయింది.

# తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ




**మంగళగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగర పరిధిలోని పెదవడ్లపూడి భగవాన్ సత్య షిర్డి సాయిబాబా మందిరం వద్ద తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు రగ్గుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటి చైర్మన్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరు నాగభూషణం ఆధ్వర్యంలో తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ నిరుపేదలైన 150మందికి రగ్గులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ పాతూరి శ్రీనివాసరావు ఆలయ కార్యనిర్వాహణాధికారి జవ్వాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3 నుంచి టెన్త్ పరీక్షలు

పరీక్షలు 2023కు సంబంధించిన దరఖాస్తులు 24-12.2022 వరకు స్వీకరించబడ్డాయి. ప్రస్తుతం 3వ తేది జనవరి2023 వరకు రూ.200ల అపరాధ రుసుము ,09జనవరి2023 వరకు రూ.500ల అపరాధ రుసుముతో దరఖాస్తులు స్వీకరించబడతాయి.

# ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం

**బంగారుపాళ్యం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** అభం శుభం తెలియని ఎనిమిదేళ్ళ చిన్నారిపై వరుసకు బాబాయ్ అయిన మునెప్ప(37) అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. రెండు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన బాధితురాలి అవ్వ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. గుంతూరుకు చెందిన యానాది కులానికి చెందిన మునెమ్మ వరుసకు అన్న కుమార్తె అయిన బాలిక (8)కు మాయ మాటలు చెప్పి వాళ్ళ ఇంటికి తీసుకెళ్ళాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో బాలికపై అత్యాచార యత్నంకు పాల్పడ్డాడు. అనంతరం ఆ బాలికకు నలతగా వుండటంతో గుర్తించి బాలిక అవ్వ విచారించింది. జరిగిన విషయంను ఆ బాలిక అవ్వకు చెప్పగా సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈ సంఘటనపై ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మహాసహస్రావధాని గరికపాటి నరసింహారావును సత్కరిస్తున్న దృశ్యం

# పద్మశ్రీ గరికపాటి నరసింహారావుకు 'ధార్మిక వరేణ్య' ప్రదానం

## వైభవంగా గురుసత్కారం

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 30, ప్రభాతవార్త:** దర్శనమ్ అష్టాదశ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహాసహస్రావధాని, పద్మశ్రీ డా.గరికపాటి నరసింహారావుకు గురుసత్కారం వైభవంగా జరిగింది. అంతకుముందు ఆయనను రవీంద్రభారతి గేటు దగ్గర నుంచి పల్లకిలో హాల్‌వరకు ఊరేగించారు. పూలతో ముం చేత్తారు. అనంతరం రవీంద్రభారతిలో ముఖ్యఅతిధులు జీవనసాఫల్య పురస్కారాన్ని 'ధార్మిక వరేణ్య' బిరుదును ప్రదానం చేస్తూ స్వర్ణకంకణంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా.ఇ.వి.వేణుగోపాల్, ప్రభుత్వ సలహాదారు డా.కె.వి. రమణాచారి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఐవైఆర్ కృష్ణారావు, ఎల్‌వి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరికపాటి నరసింహారావు సమాజం, సనాతన ధర్మపరి రక్షణ కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని చెప్పారు. ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, ధర్మాన్ని కాపాడితే ఆది మనల్ని కాపాడుతుందన్నారు. ధర్మ రక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్.వి. గంగాధరశాస్త్రి, ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణుడు ఆకెళ్ల రాఘవేంద్ర, బిజెపి మహిళా మోర్చా అధ్య క్షురాలు గీతామూర్తి, దర్శనమ్ పత్రిక సంపాదకుడు మురుమాముల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సాంస్కృతిక, సాహిత్య, నృత్య ఖరగ్‌పూర్ ఐఐటి విద్యార్థి సాహిత్ అష్టావధని డా.చింతలపాటి శాలపాణి బృందంచే శ్రీకృష్ణరాయబారం పౌరాణిక నాటక ప్రదర్శన జరిగింది. డా.రమాప్రభ ఎర్రమిల్లి బృందంచే గురుస్మరణం, పెండ్యాల నృత్యభారతి బృందంచే ప్రదర్శించిన స్వాగత నృత్యాలు ప్రేక్షకులను అకట్టుకున్నాయి. పలువురు ధార్మిక, సాహితీవేత్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేన్సర్‌తో పోరాడి ఓడిన ఫుట్‌బాల్ దిగ్గజం

## చికిత్సపొందుతూ బ్రెజిల్ స్టార్ పీలే కన్నుమూత



**బ్రాసిలియా:** ఫుట్‌బాల్ దిగ్గజం బ్రెజిల్ స్టార్ ఫుట్‌బాలర్ 82 ఏళ్ల పీలే కేన్సర్‌తో పోరాడి కన్నుమూసారు. కొంతకాలంగా మహమ్మారితో పోరాడుతున్న పీలే సావోపోలోలోని అలర్బర్ట్ ఐన్‌స్టీన్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచాడు. తండ్రి మరణ వార్తను కుమార్తె ధృవీకరించింది. గత ఏడాది సెప్టెంబరులోనే వైద్యులు పెద్దపేగులో కేన్సర్ కణితిని తొలగించారు. అప్పటినుంచి కీమోథెరపీ చేస్తున్నారు. ఆరోగ్యం మరింత విషమించడంతో ఆసుపత్రిలోచేర్చారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ క్రమంలో పలు అవయవాలు పనిచేయకపోవడంతో పీలే కన్నుమూసాడు. 1958, 1962, 1970 ప్రపంచకప్‌లలో బ్రెజిల్ విజయంలో కీలక పాత్రపోషించాడు. రెండుదశాబ్దాలపాటు ఎన్నో రికార్డులు సొంతంచేసుకున్నాడు. మూడు ప్రపంచకప్‌లు సాధించిన ఏకైకవ్యక్తి పీలే. ఉత్తమ ఫుట్‌బాల్ ఫార్వర్డ్ క్రీడాకారుడిగా పేరు లిఖించుకున్న పీలే. 16యేళ్లకే బ్రెజిల్ తరపున అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అరంగేట్రంచేసాడు. 92 మ్యాచ్‌ల్లో 77 గోల్స్‌చేసి జట్టుతరపున ఎక్కువ గోల్స్‌చేసాడు. 1956నుంచి 1974 వరకూ బ్రెజిలియన్ క్లబ్ శాంటోస్ తరపున ఆడాడు. 659 మ్యాచ్‌ల్లో 643 గోల్స్‌చేసాడు. 1961నుంచి 1968 మధ్యలో ఆరుసార్లు తన క్లబ్‌కు బ్రెజిల్ లీగ్ టైటిల్‌ను అందించాడు. న్యూయార్క్ కాస్మోస్ తరపున రెండేళ్లు యుఎస్‌లో ఆడాడు. అర్జెంటీనా దిగ్గజం డిగో మారడోనాతో కలిసి ప్లేయర్ ఆఫ్‌ది సెంచరీ అవార్డు పీలే అందుకున్నాడు.

**చివరి సందేశం**

గతనెలలోనే తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రికిచేరిన పీలే చివరిసారి ఇన్‌స్టాలో సందేశం పోస్ట్‌చేసాడు. మిత్రులారా నెలవారీ చెకప్‌లోభాగంగా ఆసుపత్రికి వచ్చాను. ఇలా మీనుంచి నాకు పాజిటివ్ సందేశాలు వస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. నాకు సందేశాలు పంపుతున్న అందరికీ ధన్యవాదాలు అని అన్నాడు.

1940లో పుట్టిన పీలే అసలుపేరు ఎడిసన్ అరాంట్స్ డో నాసిమియాంటో అమెరికా శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్‌పై ప్రేమతో ఆపేరుపెట్టారు. పాఠశాలలో ఆతడికి పీలే అనే నిక్‌నేమ్ వచ్చి స్థిరపడిపోయింది. తనపేరుకు అర్థం తనకే తెలియదని పీలే తరచూ చెపుతుంటాడు. చిన్ననాటినుంచి కడుపేదరికంలో పెరిగిన పీలే సాక్సులో పేపర్లు నింపి బంతిలాచేసి ఆడుతుండేవాడు. రేడియం అనే ఫుట్‌బాల్‌జట్టు సభ్యుడిగా 14 ఏళ్లలోనే సీనియర్లతో ఆడాడు. ఒకదశలో పీలే జట్టు ఇండోర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ గెలిచింది. ఆటోర్నీలో పీలే సుమారు 15 గోల్స్‌చేసాడు. 1956లో చిన్ననాటి కోచ్ డిబ్రిటో పీలేను శాంటోస్ ఫుట్‌బాల్‌క్లబ్‌కు పరిచయంచేసాడు.

15ఏళ్ల వయసులోనే లీగ్‌మ్యాచ్ ఆడేందుకు పీలేకు ఛాన్స్ వచ్చింది. తర్వాత బ్రెజిల్ జాతీయ జట్టునుంచి పిలుపురావడంతో ఇక ఎదురే లేకుండా పోయింది. 1958 ప్రపంచకప్‌లో మోకాలి గాయంతోనే మ్యాచ్‌లో ఆడాడు. మూడో మ్యాచ్ సమయానికి పీలే కోలుకుని బరిలోకి దిగాడు. సోవియట్‌తో జరిగిన మాన యచ్‌లో విన్నింగ్ గోల్‌కు అసిస్ట్‌చేసాడు. క్వార్టర్‌ఫైనల్‌లో తొలిగోల్ చేయగా సెమీస్‌లో హ్యాట్రిక్‌నమోదుచేసాడు. ఫైనల్స్‌లో రెండు గోల్స్‌చేసి బ్రెజిల్‌ను విజేతగా నిలిపాడు. స్వీడిష్ డిఫెండర్‌తలపైనుంచి బంతిని తప్పించి కొట్టినగోల్ ఫిఫా చరిత్రలోనే రికార్డుగా నమోదయింది. 1959 ఒక్కఏడాదే పీలే 126 గోల్స్‌చేసాడు. మూడుప్రపంచకప్‌లు అందుకున్న ఏకైక ఆటగాడు కూడా పీలే. కెరీర్‌మొత్తం 1363 మ్యాచ్‌లు ఆడి 1281 గోల్స్‌చేసాడు. అధికారికంగా ఆడిన 831 మ్యాచ్‌ల్లో 767 గోల్స్‌చేసాడు. మెస్సీ, రొనాల్డోలకు ఈగోల్స్‌చేయడానికి వెయ్యిమ్యాచ్‌లు ఆడాల్సి వచ్చింది.



# ఐపిఎల్ సంపాదనలో వీరే టాప్!

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్‌ముంబై ఇండియన్స్ సారథి రోహిత్‌శర్మ అరుదైన ఘనత సాధించాడు. 15 ఏళ్ల ఐపిఎల్‌చరిత్రలో అత్యధికవేతనం అందుకున్న తొలిప్లేయర్‌గా నిలిచాడు. దిగ్గజ కెప్టెన్ దోనీ రికార్డునుకూడా బ్రేక్‌చేసాడు. మనీబాల్‌నివేదికలుచూస్తే ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మ 16 ఏళ్లలో ఐపిఎల్‌ద్వారా మొత్తం 178.6 కోట్లరూపాయలు సంపాదించాడు. దోనీ ఆ తర్వాతస్థానంలో ఉన్నాడు. ఇన్నేళ్లలో ధోనీ ఐపిఎల్‌ద్వారా రూ.176.84 కోట్లు ఆర్జించాడు. ఐపిఎల్‌లో సంపాదనలో రోహిత్‌దోనీ తర్వాత విరాట్‌కోహ్లీ మూడోస్థానంలో నిలిచాడు. 16 ఐపిఎల్‌సీజన్లలో కోహ్లీ ఇప్పటివరకూ 173.2కోట్ల సొమ్ములు ఆర్జించాడు. 2008 ఐపిఎల్ వేలంలో ధోనీ వేలంలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. ఆరుకోట్లకు సిఎస్కే ధోనీని కొనుగోలుచేసింది. తర్వాత ఆదాయం పెరిగింది. గత ఐపిఎల్‌సీజన్‌లో ధోనీ తన వేతనాన్ని రూ.12కోట్లకు తగ్గించుకున్నాడు. దానితో ఆతడు అగ్రస్థానం కోల్పోయాడు. ఇక రోహిత్‌ను 2008 ఐపిఎల్‌వేలంలో డెక్కన్ ఛార్జర్స్ రూ.3 కోట్లకు కొన్నది. తర్వాతరెండుసీజన్లలోనూ డెక్కన్‌ఛార్జర్స్‌కు అదే జీతంతో పనిచేసాడు. 2011లో రోహిత్‌రూ.9.2 కోట్లకు ముంబయి ఇండియన్స్‌లోచేరాడు. 2014లో ముంబయి ఆతడికి 12.5 కోట్లు, 2018లో 15 కోట్లు ఇచ్చింది. ఐపిఎల్ 2న022కోసం రోహిత్‌ను ముంబయి ఇండియన్స్ 16 కోట్లకు రిటైన్‌చేసుకుంది. ఇక విరాట్‌కోహ్లీ తొలినాళ్లలో 12 లక్షలకే బెంగళూరు జట్టుకొనుగోలుచేసింది. 2011లో ఆర్సీబి రూ.8.2 కోట్లు ఇచ్చింది. 2014లో 12.5కోట్లు, 2018లో 17 కోట్లు 2021వరకూ ఆదే వేతనంతో పనిచేసాడు. 2022 సీజన్‌లో జట్టుకోసం రెండు కోట్లు తగ్గించుకున్నాడు. ఇక వీరితోపాటు సురేష్ రైనా ఐపిఎల్‌లో సంపాదనపరంగా నాలుగోప్లేస్‌లో ఉన్నాడు. 14 ఏళ్లలో లీగ్‌ద్వారా రూ.110.7 కోట్లు ఆర్జించాడు. తర్వాత సునీల్ నరైన్ ఎక్కువ మొత్తం రాబట్టాడు. వెస్టిండీస్‌కు చెందిన ఈ డాషింగ్ ఆల్‌రౌండర్ 12 ఏళ్లలో ఐపిఎల్‌నుంచి మొత్తం 107.02 కోట్లు సంపాదించాడు. డివిలియన్స్ 102.5 కోట్లు, గంభీర్ 94.6 కోట్లు, ధావన్ 91.8 కోట్లు, దినేశ్‌కార్తీక్ 86.92 కోట్లు టాప్ పదిమంది జాబితాలో నిలిచారు.

# శ్రీలంక సిరీస్‌కు సంజూ బెటర్ ఆప్షన్!



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో వన్డేలకు సంజూశాంసన్‌ను ఎంపికచేయకపోవడంపై కొందరు విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేసారు. శాంసన్‌ని వన్డేలకు ఎందుకు ఎంపికచేయలేదన్న వాటిపై పలు కారణాలు చెపుతున్నారు. వచ్చేనెల 10న గువాహతిలో శ్రీలంక భారత్ మూడు వన్డేల సిరీస్ మొదలవుతుంది. ఈ సిరీస్‌కు 16 మంది ప్లేయర్లతో టీమిండియా జట్టుప్రకటించారు. వన్డే సిరీస్‌కుముందు శ్రీలంకతో మూడు టి20లను కూడా ఇండియా ఆడుతోంది. టి20లలో సీనియర్‌ప్లేయర్లను పక్కనపెట్టి హార్థిక్‌ను కెప్టెన్‌గా ప్రకటించారు. అయితే టి20 వన్డే సిరీస్‌కు సంజూశాంసన్‌ను ఎంపికచేసిన సెలక్టర్లు వన్డేలకు దూరంపెట్టారు. కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌లను వికెట్‌కీపర్లుగా వన్డేజట్టుకు ఎంపికయ్యారు. వన్డేలకు సంజును ఎంపికచేయకపోవడంపై కొందరు విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. శాంసన్‌ను వన్డేలకు ఎందుకు ఎంపికచేయాల్సింది అందుకు కారణాలేమిటన్న అంశంపై ఆసక్తికరమైన చర్చలు సాగుతున్నాయి. శాంసన్ పది మ్యాచ్‌లలో తొమ్మిదిసార్లు ఐదు లేదా ఆరోస్థానంలో బ్యాటింగ్‌చేసాడు. టాప్ ఆర్డర్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్క్‌చేసి 46 పరుగులుచేసాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు శాంసన్ బెటర్ అయితే భారత్ అతడిని లోయర్‌ఆర్డర్‌లో వినియోగించింది. కొన్నేళ్లుగా ఇండియన్ ప్లేయర్లకు ఫినిషర్‌రోల్ కష్టంగానేఉంది. వన్డేల్లో అవకాశాలున్నా సరైన పరుగులు చేయలేక పోయాడు. ఇవిషయం గ్రహించిన భారత్ శాంసన్‌కు ఎక్కువ ఛాన్స్‌లు ఇవ్వాల్సింది ఇవ్వలేదు. విజయం సాధించలేకపోయినా సవాళ్లు ధీటుగా ఎదుర్కొన్నాడు. తన పది ఇన్నింగ్స్‌లో ఐదింటిలో నాటౌట్‌గా నిలిచాడు. సగటు 66గా ఉంది. ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన సంజు 89.66 స్ట్రైక్‌రేట్‌తో సగటు 52తో పరుగులుచేసాడు. ఆరోస్థానంలో వచ్చిన నాలుగు ఇన్నింగ్స్‌లో 90 స్ట్రైక్‌రేట్‌తో 117.65 సగటుతో స్కోరుచేసాడు. వన్డేల్లో అత్యధికంగా 86 పరుగులుచేసాడు. మొత్తంమీద వన్డేల్లో శాంసన్ మెరుగ్గారాణించాడు. 28 ఏళ్ల ప్లేయర్‌ను శ్రీలంక సిరీస్‌కు ఎంపికచేసేందుకు అన్ని అర్హతలున్నాయి.

# మ్యూజియంగా మెస్సీ బసచేసిన రూమ్

**దోహా:** ప్రపంచకప్ విజేతగా నిలిచిన అర్జెంటీనా జట్టు కెప్టెన్ లియోనల్ మెస్సీకి తీపి గుర్తుగా ఆ స్టార్ ఆటగాడు బసచేసిన హోటల్ రూమ్‌ను మ్యూజియంగా మారుస్తున్నారు. ప్రపంచకప్‌లో మొత్తం ఏడు గోల్స్‌చేసిన ఆతడు గోల్డెన్ బాల్ అవార్డు అందుకున్నాడు. ఈక్రమంలోనే మెస్సీకి ప్రపంచకప్ చిరకాలం గుర్తుండిపోయేలా ఖతార్ ఏర్పాట్లుచేస్తోంది. మెస్సీ బసచేసిన హోటల్‌రూమ్‌నిమ్యూజియంగా మార్చాలని నిర్ణయించినట్లు ఖతార్ యూనివర్సిటీ ప్రకటించింది. ఇకనుంచి ఆరూమ్‌ని బసకోసం కేటాయించాలని పేర్కొంటూ చిన్న మ్యూజియంగా మార్చడానికి ప్రణాళికలు వేస్తోంది. ఆరూమ్‌లో ఎలాంటిమార్పులుచేయడంలేదు. ఇకనుంచి పర్యాటకుల బసకోసం ఆరూమ్ కేటాయించకుండా కేవలం సందర్శనకు మాత్రమే అందుబాటులో ఉంచుతామని ప్రకటించింది. మెస్సీ సాధించిన గొప్ప ఘనతలను విద్యార్థులు, భవిష్యత్ తరాలకు తెలియజేయడానికే ఇలాచేస్తున్నామని ఖతార్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. తమ దేశంలో ఆడి కప్ గెలిచిన లియోనల్ మెస్సీని ఖతార్ అరుదైన రీతిలో గౌరవించాలనినిర్ణయించి ఆతడు బసచేసిన హోటల్‌రూమ్‌నే ఇపుడు మ్యూజియంగా మారుస్తోంది.

# డ్రైవింగ్‌పై పంత్‌కు ధావన్ క్లాస్



**ముంబయి:** టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదానికి గురికా వడంతో అభిమానులు తీవ్ర ఆందోళనకు దురయ్యారు. ప్రస్తుతం పంత్ ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. డ్రైవింగ్‌పరంగా పంత్‌ను మూడేళ్లక్రితమే శిఖర్‌ధావన్ హెచ్చరించాడు. ఆ హెచ్చరిం చిన విడియో ఒకటి ఇపుడు నెట్‌లోవైరల్ అవుతోంది. ఐపిఎల్ 2019 సమయంలో పంత్, ధావన్‌లు ఢిల్లీకేపిటల్స్‌కు ఆడారు. ఈసందర్భంగా ఇద్దరూ సరదాగా ఒకరినొకరు ఇంటర్వ్యూచేసుకున్నారు. ఆ సమయంలో తనకంటే సీనియర్ అయిన ధావన్‌ను భయ్యా ఒక సీనియర్‌గా నువ్వునాకు ఏమి సలహా ఇస్తావ్ అని అడిగాడు. జవాబిస్తూ ధావన్‌డ్రైవింగ్‌పరంగా జాగ్రత్తగా ఉండు అని అన్నాడు. తాజాగా పంత్‌కారు ప్రమాదం బారినపడటంతో ధావన్‌పంత్‌ల పాత విడియోమరోసారి సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టింది.


# కరెంట్ ఖాతా లోటు పైపైకి!

**ముంబై, డిసెంబరు 30:** యేడాది ముగింపుకు వస్తున్న సమయంలో ప్రపంచ వ్యాప్తంగా అలుముకున్న ఆర్థిక సంక్షోభం ప్రభావం భారత్‌పై కూడా పడినట్లు కనిపిస్తోంది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు చేస్తున్న పనులు కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని తెలుస్తోంది. జులై-సెప్టెంబర్‌లో ఆల్ టైమ్ గరిష్టమైన 36.4 బిలియన్ డాలర్లకు కరెంట్ ఖాతా లోటు చేరుకుందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా డేటా విడుదల చేసింది. కరెంట్ ఖాతా లోటు ఏప్రిల్- జూన్‌లో 18.2 బిలియన్ డాలర్లుగా ఉంది. 2012-13 మూడవ త్రైమాసికం సమయంలో గరిష్టంగా కరెంట్ ఖాతా లోటు 31.77 బిలియన్ డాలర్లకు చేరుకుని రికార్డు సృష్టించింది. జులై-సెప్టెంబర్‌లో భారత దేశ కరెంట్ ఖాతా లోటు ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి పెరుగుతుందని అంచనా వేయబడినప్పటికీ, లోటు పరిమాణం తమ అంచనా శ్రేణి 31-34 బిలియన్ డాలర్లను మించి పోయిందని ఆర్థికవేత్త అతిది నాయర్ పేర్కొన్నారు. అలా 2022-23 మొదటి అర్ధభాగంలో కరెంట్ ఖాతా లోటు 54.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది 2021-22 మొదటి ఆరు నెలల్లో నమోదైన 3.1 బిలియన్ల డాలర్ల లోటు కంటే 15 రెట్లు ఎక్కువని చెప్పుకోవాలి. ఫిబ్రవరి చివరలో రష్యా-ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత ప్రపంచ వస్తువుల ధరల పెరుగుదల కారణంగా సిఎడిలో తీవ్రక్షీణత అంచనా వేయబడింది. దీనిఫలితంగా జులై- సెప్టెంబరులో భారత దిగుమతుల బిలుంల దాదాపు 200 బిలియన్ డాలర్లకు పెరిగింది. సాఫ్ట్‌వేర్, వ్యాపారం, ప్రయాణ సేవల ఎగుమతులు పెరుగుతున్న నేపథ్యంలో సేవల ఎగుతులు యేడాది ప్రాతిపదికన 30.2 శాతం వృద్ధిని నమోదు చేశాయని ఆర్‌బిఐ తన నివేదికలో పేర్కొంది. ఇటీవలి నెలల్లో సరుకుల వాణిజ్య లోటు తగ్గుముఖం పట్టినప్పటికీ నవంబరులో ఏడు నెలల కనిష్ట స్థాయి అయిన 23.89 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కరెంటు ఖాతా లోటు 115 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని ఇక్రా నిపుణులు నాయర్ అంచనా వేస్తున్నారు.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు 2022కు నష్టాలతో ముగింపు పలికాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు మధ్యాహ్నం తర్వాత క్రమంగా అమ్మకాల ఒత్తిడి తగిలింది. ఇంట్రాడే గరిష్టాల నుంచి సెన్సెక్స్ 550 పాయింట్లకుపైగా నష్టపోయింది. మొత్తంగా ఈ యేడాది సెన్సెక్స్ 4.4శాతం, నిఫ్టీ 4.3శాతం పెరిగాయి. చివరికి సెన్సెక్స్ 293.14 పాయింట్లు క్షీణించి 60,840.74 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.70 పాయింట్లు నష్టపోయి 18,105.30 వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, టాటా మోటార్స్, విప్రో, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫో సిస్ వంటి షేర్లు క్షీణించాయి. హరియాణాలో ఆరు వరుసల రోడ్డు నిర్మాణానికి సంబంధించి హెచ్‌జి ఇన్‌ఫ్రాకు ఎన్‌హెచ్‌ఎఐ నుంచి లెటర్ ఆఫ్ అవార్డు అందింది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 8.05శాతం పుంజుకొని రూ.621 వద్ద నిలిచింది. ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి శ్రీరామ్ ఫైనాన్స్ 100 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు కూడా 5.30శాతం పెరిగి 1381.85 రూపాయల వద్ద నిలిచింది.



# పప్పుదినుసుల దిగుమతికి గడువు పెంపు

**ముంబై, డిసెంబరు 30:** పప్పుల ధరలు మరింతగా పెరిగిపోతున్నాయి. ఇటీవలి కాలంలో కంది పప్పు ధర భారీగా పెరిగింది. ప్రభుత్వ లెక్కలే ఇందుకు నిదర్శనం. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత ఆరు నెలల్లో పప్పుల ధరలు 10 శాతం పెరిగాయి. కంది, మినుములో గరిష్ట పెరుగుదల కనిపించింది. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, డిసెంబర్ 29, పావురం బఠానీ లేదా పప్పు సగటు ధర కిలోకు రూ.111.9కి చేరుకుంది. ఇది జూన్ 1, 2022న కిలో రూ.102.87గా ఉంది. జూన్ 1న కిలో రూ.100 ఉన్న మోడల్ ధర ఇప్పుడు రూ.110. భారతదేశంలో చాలా మంది ప్రజలు కందిపప్పు తినడానికి ఇష్టపడతారు. ఈ కాలంలో మినుముల ధరలు కూడా పెరిగాయి. డిసెంబరు 29, 2022 నాటి ప్రభుత్వ డేటా ప్రకారం కంది పప్పు కిలోకు సగటు ధర రూ.110 ఉండగా, ఇది జూన్ 1, 2022న కిలో రూ.100కి అందుబాటులో ఉండేది. ఆరు నెలల్లో ధరలు 10 శాతం పెరిగాయి. నవంబర్‌లో పప్పుల ద్రవ్యోల్బణం 3.15 శాతంగా ఉంది. కందిపప్పు, మినపప్పు ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ఈ రెండు పప్పుల కోసం ఉచిత-దిగుమతి విధానాన్ని 31 ఆగస్టు 2024 వరకు పొడిగించింది. ఈ పాలసీ ప్రకారం ఎలాంటి పరిమితులు లేకుండా పప్పులను దిగుమతి చేసుకోవచ్చు. భారతదేశం తన పప్పులలో 15 శాతం దిగుమతి చేసుకుంటుంది. 2021-22లో 2 మిలియన్ టన్నుల పప్పుధాన్యాలు దిగుమతి అయ్యాయి. ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం, మయన్మార్ నుంచి 0.25 మిలియన్ టన్నుల మినుములు, 0.1 మిలియన్ టన్నుల కందులు దిగుమతి చేసుకోవడానికి భారత దేశం హామీ ఇచ్చింది. భారత్ కూడా మొజాంబిక్ నుంచి కందిపప్పును దిగుమతి చేసుకుంటోంది. ఇది కాకుండా, మాలావి నుంచి కూడా దిగుమతి చేసుకోవచ్చు.



# టెలికం టార్గెట్ రూ.1.5 కోట్లు!


**ముంబై, డిసెంబరు 30:** ఒకప్పుడు భారత వృద్ధిలో కీలక పాత్ర పోషించిన టెలికం రంగం తర్వాత కొన్నేళ్లకు అప్పుల ఊబిలో కూరుకుపోయింది. అనేక సంస్థలు కకావికలమై వ్యాపారం నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. తదనంతరం వచ్చిన అనేక సంస్కరణలతో పునరుజ్జీవం పోసుకొని స్థిరత్వం సాధించింది. 2022లో 5జి రాకతో కొత్త శకాన్ని ఆహ్వానించి ఇప్పుడు కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతోంది. 5జి సేవలతో ప్రజలను అనుసంధానించడం దగ్గరి నుంచి నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవడం వరకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా నెట్‌వర్క్‌లను విస్తరించడానికి రూ.1.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులను ఆకర్షించాలని ఆకాంక్షిస్తోంది. వీటితో పాటే పెరుగుతున్న వ్యయాలకు అనుగుణంగా టారిఫ్ ఛార్జీలను పెంచే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాల అంచనా. ఇప్పటికే దేశీయ పారిశ్రామిక దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ తమ టెలికం వ్యాపారం జియో ద్వాఅర 5జి నెట్‌వర్క్ విస్తరణ కోసం 2023 చివరి నాటికి రూ.2 లక్షల కోట్ల పెటుట్బడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. దీంట్లో రూ.87,946 కోట్లు స్పెక్ట్రమ్ కేటాయింపుల కోసం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. మిగిలిన రూ.1.12 లక్షల కోట్లను పూర్తిగా 5జి నెట్‌వర్క్ విస్తరణ, అనుసంధానం కోసం 2023లో వినియోగించనున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. మరోవైపు భారతీ ఎయిర్‌టెల్ 27,000-28,000 కోట్లు



వెచ్చించనున్నట్లు ప్రకటించిది. అలాగే బిఎస్ఎన్ఎల్ 2023లో దేశవ్యాప్తంగా 4జి నెట్‌వర్క్ విస్తరణకు రూ.16,000 కోట్లు కేటాయించనుంది. దీన్నే తదనంతరం 5జికి అప్‌గ్రేడ్ చేయనుంది. మరో వ్యాపార దిగ్గజం అదానీ గ్రూప్ ఇంకా తమ పూర్తిస్థాయి టెలికం ప్రణాళి కల్ని ప్రకటించాల్సి ఉంది. మొత్తంగా 2023లో టెలికం రంగం రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే యోచనలో ఉంది. 2022లో టెలికం రంగంలో అనేక నిర్మాణాత్మక సంస్కరణలు వెలుగుచూశాయని సిఒఎఐ డైరెక్టర్ జనరల్ ఎస్‌పి కొచ్చర్ తెలిపారు. ఇ-కెవైసి, స్పెక్ట్రమ్ వినియోగ రుసుముల తొలగింపు, ప్రత్యక్ష మార్గంలో 100శాతం ఎఫ్‌డిఐ, బ్యాంకు గ్యారంటీలు, సర్దుబాటు చేసిన స్థూల ఆదాయాలు, వడ్డీరేట్లు, జరిమానాలు, రైట్ ఆఫ్ వే వంటి అంశాల హేతుబద్ధీకరణ 2022లో టెలికం రంగంలో గుణాత్మక మార్పు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. అలాగే చాలా వరకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా టెలికం మౌలికవసతుల కల్పనకు అనువైన విధానాలను తీసుకొచ్చాయని డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ టిఆర్ దువా తెలిపారు.

## వాణిజ్యం

# కేపిటాల్యాండ్ చేతికి ఐటి పార్క్



**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** సొంత అనుబంధ సంస్థ ద్వారా పుణెలోని ఐటి పార్క్‌ను కొనుగోలు చేయనున్నట్లు కేపిటాల్యాండ్ ఇండియా ట్రస్ట్ తాజాగా పేర్కొంది. ఎకో స్పేస్ ఐటి పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఇందుకు అసెండస్ ఐటి పార్క్‌తో తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలియచేసింది. ఈ ఐటి సెజ్‌లో 100శాతం వాటా కొనుగోలుకి రూ.1,350 కోట్లు వెచ్చించనున్నట్లు వెల్లడించింది. ఈ సెజ్ నాలుగు భవంతులతో మొత్తం 2.3 మిలియన్ చదరపు అడుగుల విక్రయ అవకాశమున్న ప్రాంతాన్ని కలిగి ఉంది. ఈ ఆస్తిలో దాదాపు 100 శాతం ఐటి, ఐటి ఆధారిత సాఫ్ట్‌వేర్ కంపెనీలకు లీజ్‌కిచ్చారు. వీటిలో ఇన్ఫోసిస్, సినెక్రాన్ టెక్నాలజీస్ తదితర కంపెనీలున్నాయి. కాగా అసెండస్ ఐటి పార్క్‌లో కేపిటాల్యాండ్ ఇండియా ట్రస్ట్ 78.5 శాతం వాటా, భాగస్వామి మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 21.5 శాతం చొప్పున వాటాలు సొంతం చేసుకోనున్నాయి.

వార్త జర్నలిజం కళాశాల

ట్రైనీ జర్నలిస్టులకు ఆహ్వానం

జాతీయ తెలుగు దినపత్రిక 'వార్త' నిర్వహిస్తున్న జర్నలిజం కళాశాలలో ప్రవేశానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం.

అర్హతలు : తెలుగు, ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం కలిగి ఉండాలి. వర్తమాన సామాజిక అంశాలపై అవగాహన, విశ్లేషణ సామర్థ్యం అవసరం. కనీస విద్యార్హత ఏదైనా డిగ్రీ.

దరఖాస్తు విధానం : వయసు, విద్యార్హతలు, తదితర విషయాలను వివరంగా తెలియజేయాలి. అభ్యర్థుల ఫోటో జతచేస్తూ, సర్టిఫికేట్లు జిరాక్స్ ప్రతులు అందజేయాలి.

అభ్యర్థుల ఆసక్తికి తగినట్లుగా ఎడిటింగ్, రిపోర్టింగ్‌లో శిక్షణ ఉంటుంది. శిక్షణ కాలంలో నెలకు రూ.10 వేలు స్కాలర్‌షిప్ లభిస్తుంది. 6 నెలల శిక్షణ అనంతరం అర్హులైన వారికి తగిన వేతనంతో 'వార్త' ఎడిషన్లలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుంది. అభ్యర్థులు కనీసం రెండేళ్లు వార్తలో పనిచేయవలసి ఉంటుంది.

అభ్యర్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు ఉంటాయి. సమకాలీన రాజకీయ, సామాజిక అంశాలపై సొంతంగా రాసిన వ్యాసం జతచేసి దరఖాస్తులు పంపాలి.

అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ ప్రకటన నుంచి పదిరోజులలోగా అందేట్లు పంపాలి రాత పరీక్ష, ఇంటర్వ్యూ తేదీలు వారికి తెలియజేయడం జరుగుతుంది.

వార్త

దరఖాస్తులు పంపవలసిన చిరునామా
ఎడిటర్,
'వార్త' జాతీయ తెలుగు దినపత్రిక
# 396, లోయర్ ట్యాంక్ బండ్, హైదరాబాద్.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14